ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY







గురువారం 02 జూలై 2026 | Thursday 02 July 2026 | హైదరాబాద్ | ➩ పేజీలు: 12+12 | ➩ వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA

సంపుటి: 28 సంచిక: 89 | Vol.No 28 Issue No .89 | Hyderabad | www.visionandhra.in


## నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

హైదరాబాద్,జూలై1 : తెలంగాణ రాష్ట్ర మంత్రిమండలి సమావేశం జూలై 2వ తేదీన గురువారం మధ్యాహ్నం 3:00 గంటలకు జరగనుంది. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని 6వ అంతస్తులో ఉన్న కేబినెట్ సమావేశ మందిరంలో ఈ 34వ మంత్రిమండలి సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ కేబినెట్ సమావేశం జరిగే సమయంలో అధికారులందరూ తప్పనిసరిగా హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలని సిఎస్ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇకపోతే వివిధ అంశాలపై ఈ కేబినేట్‌లో చర్చించనున్నారు. ఇటీవలే కేంద్రం మూసీ ప్రక్షాళనకు ఆమోదం తెలిపింది. అలాగే మెట్రోకు కూడా పచ్చ జెండా ఊపింది. ఈ క్రమంలో ఎ లా ముందుకు వెళ్లాలన్నదానిపై చర్చించే అవకాశం ఉంది.

# ఆదాయ సమీకరణపై దృష్టి సారించండి

- ఆదాయం పెంపు, నిధుల సమీకరణలో నిర్లక్ష్యం వీడాలి
- శాఖల వారీగా సామర్థ్యాన్ని పెంచుకోవాలి
- అధికారులకు సిఎం రేవంత్ దిశానిర్దేశం



హైదరాబాద్,జూలై1 : ఆదాయ సమీకరణపై అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌కు అనుగుణంగా లక్ష్యాలు సాధించాలంటే ఆదాయ సమీకరణపై సీరియస్‌గా దృష్టి సారించాలన్నారు. ఆదాయం పెంపు, నిధుల సమీకరణలో నిర్లక్ష్యం వీడాలని అన్నారు. హెచ్‌ఎండిఎ,టిజిఐఐసి, కమర్షియల్ ట్యాక్సెస్, ఎక్సైజ్‌తో పాటు వివిధ శాఖలకు సంబంధించి లీకేజీలు లేకుండా జాగ్రత వహించాలని సూచించారు. బుధవారం ఎమ్‌సీఆర్‌హెచ్‌ఆర్‌డీలో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ సమీకరణపై సమీక్ష నిర్వహించిన సీఎం.. అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఆదాయ సమీకరణకు సంబంధించి ఛేజింగ్ సెల్ నేర్పాటు చేసుకుని మిగతా 2లో..

### ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు మరింత ఆలస్యం

- పెద్దగా ప్రభావం ఉండేలా కనిపించని పరిస్థితి
- వరి బదులు ఆరుతడి పంటలపై సిఎం రేవంత్ సూచనలు

## ప్రగతి ప్రణాళిక అమలుపై ఆరా

- అధికారులతో సమీక్షించిన సిఎస్ సంజయ్ జాజు



హైదరాబాద్,జూలై1 : రాష్ట్రంలో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూ బుధవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్షాసమావేశాన్ని మిగతా 2లో..

## ఎపిలో విద్యా సంస్కరణలు భేష్

### లోకేశ్‌ను అభినందించిన రాష్ట్రపతి




అనంతపురం,జూలై1 : ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు. విద్యాశాఖ మంత్రిగా దేశానికే ఆదర్శంగా ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం కృషి మిగతా 2లో..

## అయోధ్య చోరీ కేసులో దర్యాప్తు ముమ్మరం

నిందితుల నుంచి రూ.70,25,000 నగదు సీజ్



మిగతా 2లో..

## అనలాగ్, మెగా సంస్థల సంయుక్త భాగస్వామ్యం

- ట్రాఫిక్ తదితర సమస్యలపై చెక్ పెట్టే సాంకేతికత
- సిఎం రేవంత్‌తో భేటీ అయినా మేఘా కృష్ణారెడ్డి
- అన్‌లాగ్ సిఇవో అలెక్స్ కిప్‌మాన్



హైదరాబాద్,జూలై1 : ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో అనలాగ్ వ్యవస్థాపకుడు, సీఈఓ అలెక్స్ కిప్‌మాన్, మెగా ఇంజనీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ఎండీ పి. కృష్ణారెడ్డి ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో సమావేశమయ్యారు. సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారు కె. రామకృష్ణారావు, ఇన్వెస్ట్ సీఈఓ, హైదరాబాద్ మెట్రోరైల్ అదనపు ఎండీ బి. అజిత్ రెడ్డి పాల్గొన్నారు. అనలాగ్, మెగా సంస్థల సంయుక్త భాగస్వామ్యంలో చేపడుతున్న ప్రాజెక్టుల పురోగతిపై ఈ సందర్భంగా చర్చించారు. అనలాగ్, మెగా సంస్థల సంయుక్త భాగస్వామ్యంలో భవిష్యత్తరాలకు అవసరమైన మేధోపరమైన మౌలిక సదుపాయాలు, ఫిజికల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిష్కారాలపై తమ ఆలోచనలను సమావేశంలో వివరించారు. హైదరాబాద్ ట్రాఫిక్ పైలట్ ప్రాజెక్టు వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు. నగరంలో ఎదురయ్యే సమస్యలకు సత్వర పరిష్కారానికి దోహదపడే సాంకేతిక పరిజ్ఞాన మిగతా 2లో..

## ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వ వైద్యుల కీలక పాత్ర

- నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం కృషి
- డాక్టర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దామోదర



హైదరాబాద్,జూలై1 : డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులందరికీ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శుభాకాంక్షలు తెలిపారు. తమ నైపుణ్యం ద్వారా ప్రతి రోజూ వేల ప్రాణాలను డాక్టర్లు కాపాడుతున్నారని మంత్రి పేర్కొన్నారు. సమాజ ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వ వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని, వారి సేవలు ఆరోగ్య వ్యవస్థకు ఎంతో కీలకమని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో వైద్యులకు మిగతా 2లో..

## వైఫల్యాలపై దృష్టి మరల్చే ఎత్తులు

- రైతుల పేరుతో కొత్త డ్రామాలకు తెరతీసారు
- అన్నదాతల అసలు సమస్యలపై పట్టింపేది
- వైఫల్యాలపై చర్చకు సిద్దంగా ఉన్నాం
- సిఎం రేవంత్‌కు హరీష్ రావు సవాల్



హైదరాబాద్,జూలై1 :శిల్పకళావేదిక సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అగ్రనేత, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో పూర్తిగా విఫలమైందని, ఆ వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మరల్చేందుకే రేవంత్ రెడ్డి రైతుల పేరుతో కొత్త డ్రామాలకు తెరతీశారని మండిపడ్డారు. రైతు భరోసా మిగతా 2లో..

## ఇజ్జత్ పోయేదానికి ఢిల్లీకి ఎందుకు వెళ్లాలి

- తెలంగాణను పదేపదే కించ పరుస్తున్న రేవంత్
- కాళేశ్వరంపై ప్రపంచమంతా అభినందిస్తే...విమర్శలా
- కోటి ఎకరాల మాగాణంగా కెసిఆర్ తీర్చిదిద్దారు
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనపై మేం చర్చకు సిద్ధమే
- తేదీ సమయం చెబితే రావడానికి రెడీగా ఉన్నాం
- మీడియా సమావేశంలో రేవంత్‌కు కెటిఆర్ సవాల్



హైదరాబాద్,జూలై1 :కాంగ్రెస్‌కు ఇచ్చిన అవకాశంలో 50 శాతం పూర్తయిందని.. ఇప్పటివరకు ఏం చేశారో ఆ పార్టీ చెప్పుకోలేకపోతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కేసీఆర్ అధికారం నుంచి దిగిపోయేనాటికి రూ.3.50లక్షల కోట్ల అప్పు మాత్రమే ఉందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అప్పుల కారణంగా ఢిల్లీకి వెళితే ఇజ్జత్ పోతోందంటున్న సీఎం.. 72 సార్లు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మిగతా 2లో..

## రాష్ట్ర అజెండా మారాల్సిన అవసరం ఉంది

### తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



హైదరాబాద్,జూలై1 : రాష్ట్ర అజెండా మారాల్సిన అవసరం ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండానే మళ్లీ అధికారంలోకి వస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలలు కంటున్నారని ఆమె విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నిధులు లేవని చెబుతూ, మరోవైపు మూసీ ప్రాజెక్టుకు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు గడిచినా పేద ప్రజల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదని కవిత మిగతా 2లో..

## ఎపిలో చట్టాలకు చెల్లుచీటీ

- గతంలో అభివృద్ధిపై చర్చ జరిగేది
- బాబు పాలనలో రెడ్‌బుక్ లాకప్ మరణలపై చర్చ
- ప్రశ్నించే వారి గొంతులు నొక్కుతున్న ప్రభుత్వం
- సాయికృష్ణను హింసించి హత్య చేసి, మాయం చేసినా దిక్కేది
- మీడియా సమావేశంలో ప్రభుత్వంపై మండిపడ్డ వైఎస్ జగన్



అమరావతి,జూలై1 : ఆంధ్రప్రదేశ్‌లో చట్టవ్యవస్థ పూర్తిగా దిగజారిపోయిందని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆరోపించారు. గతంలో రాష్ట్ర అభివృద్ధిపై చర్చ జరిగేదని, ఇప్పుడు మాత్రం రెడ్‌బుక్ మిగతా 2లో..

## ప్రకృతితో కూడిన అభివృద్ధే శాశ్వతం

- కాంక్రీట్ జంగిల్ మధ్య 'గ్రీన్ లంగ్స్'గా నగర వనాలు,
- రూ. 36 కోట్ల వ్యయంతో 18 నగర వనాల అభివృద్ధి,
- అటవీ సంపద, సాంప్రదాయాల కలబోతగా నిర్మాణం
- వినోదం, ఆరోగ్యం ఒకే చోట ఉండేలా ప్రత్యేక సౌకర్యాలు ,
- రాష్ట్ర వ్యాప్తంగా 18 నగర వనాలను వర్చువల్ గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్




అమరావతి, జూలై 1 : 'ఏ దేశమైతే ప్రకృతితో కలిసి ఎదుగుతుందో, ఆ దేశం ఎప్పటికీ నిలిచి ఉంటుంది. ప్రకృతితో పాటు సాధించే అభివృద్ధే శాశ్వతంగా ఉంటుంది' అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మన వారసత్వం అనేది కేవలం మనం నిర్మించిన కట్టడాలు కాకూడదని, మనం కాపాడిన ప్రకృతి అయి ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కొత్తగా అభివృద్ధి చేసిన 18 నగర వనాలు, ఎకో పార్కులు, మిగతా 2లో..

## రాష్ట్రాభివృద్ధితో తెలుగువారిని అందలం ఎక్కించటమే కూటమి లక్ష్యం

- రాష్ట్రంలో ప్రజాభీష్టం ప్రకారమే కూటమి ప్రజా ప్రభుత్వ పాలన
- పొదుపులో మన డ్వాక్రా మహిళలు దేశానికే ఆదర్శం
- నేరస్థులకు వంతపాడే రాజకీయ పార్టీలు మనకెందుకు
- సైకో సహకారంతోనే గొడ్డలి పార్టీ నేతల మాటలు, చేతలు
- మావిగన్ అన్న వ్యక్తులు రాజధానికి రౌడీల్లా దండయాత్రలు
- పున్నపువారిపల్లెలో పేదలసేవలో కార్యక్రమంలో చంద్రబాబు



నెల్లూరు,జూలై1 : రాష్ట్రాభివృద్ధితో పాటు తెలుగువారిని అందలం ఎక్కించటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజాభీష్టం మేరకే సుపరిపాలన అందిస్తున్నామని వివరించారు. ప్రజల జీవితాల్లో శాశ్వతంగా వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గం పున్నపువారి పాలెంలో బుధవారం పేదల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ప్రజా మిగతా 2లో..

## అనలాగ్, మెగా సంస్థల సంయుక్త భాగస్వామ్యం

వినియోగంపై వారు సమావేశంలో వివరించారు. గతంలో అత్యాధునిక ఫిజికల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్స్ వినియోగం వల్ల ప్రయోజనాలను తెలిపారు. సెన్సర్లు, రోబోటిక్స్ వంటి ఫిజికల్ ఇంటెలిజెన్స్ వినియోగం ద్వారా సురక్షితమైన, సమర్థవంతమైన, వేగంగా స్పందించే పట్టణ రవాణా వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి ఎలా తోడ్పడుతుందన్న అంశాలను వివరించారు. ట్రాఫిక్ రద్దీని గుర్తించి తదనుగుణంగా సిగ్నల్స్ వ్యవస్థ, నీటి లీకేజీలను ముందుగానే గుర్తించి మరమ్మతులు చేపట్టడం, అవసరానికి అనుగుణంగా విద్యుత్ వినియోగాన్ని నిర్వహించడం, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలకు మార్గం సుగమం చేయడం వంటి కాగ్నిటివ్ సిటీస్ రూపకల్పనకు ఉన్న విస్తృత అవకాశాలను సమావేశంలో సమావేశంలో వివరించారు. వేగంగా పెరుగుతున్న పట్టణాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, ప్రభుత్వాల కార్యనిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించడం, పౌరులకు అందించే సేవలను మరింత మెరుగుపరచడం, అలాగే డేటా ఆధారిత మౌలిక సదుపాయాల ప్రణాళికలు ఎలా దోహదపడతాయో ఇరు సంస్థలు వివరించాయి. సందర్భంగా ముఖ్యమంత్రి ఇటు సంస్థలకు పలు సూచనలు చేశారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఇంటిగ్రేట్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా సిగ్నల్స్ పనిచేసే విధానాన్ని తీసుకురావాలన్నారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేలా ఎఐ కి అనుసంధానించాలని సీఎం సూచించారు. మావేశం అనంతరం ముఖ్యమంత్రి గారి సమక్షంలో అనలాగ్, ఎంఈఐఎల్ సంయుక్త భాగస్వామ్యంతో అవగాహన ఒప్పందం కుదిరింది. పరస్పరం సాంకేతిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడం, ఆవిష్కరణల ఆధారిత మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ ఒప్పందం కీలకంగా మారుతుంది.

## ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వ వైద్యుల కీలక పాత్ర

అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆధునిక వైద్య సౌకర్యాలు, తగిన మానవ వనరులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోందని తెలిపారు. ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో 440 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు, 1,616 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టులు, సుమారు 800 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేసినట్లు మంత్రి గుర్తు చేశారు. డాక్టర్లతో పాటు ఇతర పోస్టులను కూడా పెద్ద సంఖ్యలో భర్తీ చేశామని చెప్పారు. సుమారు 15 వేల పోస్టులు భర్తీ చేశామని తెలిపారు. ఉద్యోగాల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న డెంటిస్టుల ఆకాంక్షను నెరవేర్చుతూ 48 డెంటల్ సర్జన్ పోస్టులను భర్తీ చేశామని మంత్రి గుర్తు చేశారు. ఈ రెండున్నర సంవత్సరాల్లో సుమారు 1,300 మంది డాక్టర్లకు పదోన్నతులు కల్పించినట్లు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. డాక్టర్ల దశాబ్దకాల ఆకాంక్ష అయిన ఉస్మానియా నయా హాస్పిటల్ నిర్మాణాన్ని ప్రారంభించామని, అలాగే గాంధీ, ఉస్మానియా మెడికల్ కాలేజీల్లో నూతన హాస్టళ్ల నిర్మాణం పూర్తికావొచ్చిందని మంత్రి తెలిపారు. వైద్యులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న సెకండరీ హెల్త్ కేర్ డైరెక్టరేట్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్లు, ఇతర సిబ్బందికి మెరుగైన వర్క్ ఎన్విరాన్‌మెంట్ కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. జూనియర్ డాక్టర్ల స్టైఫండ్, సీనియర్ రెసిడెంట్ల గౌరవ వేతనాలను 15 శాతం మేర పెంచామని మంత్రి గుర్తు చేశారు. అ÷-దదె భవనాలు, పాత భవనాల్లో కొనసాగుతున్న మెడికల్ కాలేజీలు, హాస్పిటల్లకు అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఆధునిక భవనాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని స్పష్టం చేశారు. భవిష్యత్తులోనూ వైద్యుల సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా వైద్యులు తమ సేవలను కొనసాగించాలని కోరుతూ, డాక్టర్స్ డే సందర్భంగా మరోసారి రాష్ట్రంలోని వైద్యులందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## వైఫల్యాలపై దృష్టి మరల్చే ఎత్తులు

పేరుతో కేవలం పబ్లిసిటీ స్టంట్లు చేస్తూ, అన్నదాతల అసలు సమస్యలను పక్కన పెట్టేసి గొప్పలు చెప్పుకోవడం తప్ప ఈ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి మాట్లాడేవన్నీ చేతగాని మాటలు, చెత్త వాగుడు తప్ప వాటి వల్ల రైతులకు కొత్తగా ఒరిగిందేమీ లేదన్నారు. ప్రభుత్వం చెబుతున్న లెక్కల్లోని డొల్లతనాన్ని హరీష్ రావు ఆధారాలతో సహా ఎండగట్టారు. ఒకే సభలో ఉంటూ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క రైతుల కోసం రూ.1.56 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెబితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం రూ.1.75 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెబుతున్నారని, అసలు వీరిద్దరిలో ఎవరి లెక్కలు నిజమని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో చేసింది ఏమీ లేదు కాబట్టే ఇద్దరూ ఇష్టం వచ్చినట్లు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. 2027 మార్చి 31 వరకు వ్యవసాయ రంగానికి చేసిన మొత్తం బ్జడెట్ కేటాయింపులే సుమారు రూ.82 వేల కోట్లు అయితే, జూన్ 2026 నాటికే లక్షా 56 వేల కోట్లు, లక్షా 75 వేల కోట్లు ఎలా ఖర్చు చేశారో సమాధానం చెప్పాలని నిలదీశారు. బ్జడెట్‌లో లేని డబ్బును ఖర్చు చేశారా? లేక రైతులను మభ్యపెట్టడానికి కల్పిత లెక్కలు చెబుతున్నారా? అని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్దాలను పదిసార్లు చెప్పినా అవి నిజాలు కావని, లేనివి ఉన్నట్లు చెప్తే రైతులు నమ్మరని హితవు పలికారు. ఎన్నికల సమయంలో ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఓట్లు అడిగారని, తీరా అధికారంలోకి వచ్చాక ఇప్పుడు కేవలం స్వల్పకాలిక రుణాలకే మాఫీ వర్తిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పడం రైతులను దారుణంగా మోసం చేయడం కాదా అని హరీష్ రావు ప్రశ్నించారు. ఇదే ముందే చెప్పి ఉంటే రైతులు కాంగ్రెస్‌ను నమ్మేవారా అని అడిగారు. మేనిఫెస్టోలో ఒక మాట, అధికారంలోకి వచ్చాక మరో మాట చెప్పడం కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఫేక్ ప్రచారాలు చేసుకోవడం ఆపి, రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో రైతులే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలను ఎలా గాలికి వదిలేశారో, అన్నదాతను ఎలా మోసం చేశారో నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామని.. దీనిపై చర్చించేందుకు కేవలం అసెంబ్లీ మాత్రమే కాదు, ఏ వేదికపైనైనా తాము సిద్ధమని హరీష్ రావు సవాల్ విసిరారు.


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
వనపర్తి జిల్లా గెజిట్

No: G/479/2026 తేదీ: 23-06-2026

**L.A., R&R చట్టం, 2013లో న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు సెక్షన్ -11 (1) ప్రకారం భూసేకరణ పునరావాసం మరియు పునరావాస చట్టం, 2013లో (కేంద్ర చట్టం నం.30/2013) మరియు రూల్ -25లోని సబ్ రూల్ (1).**

**ప్రిలిమినరీ నోటిఫికేషన్**

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్ గారికి,ప్రజా ప్రయోజనం దృష్ట్యా, "ఎం.జి.కె.ఎల్.ఐ. (MGKLI) - మైనర్ 15ఆర్, కమలుద్దీన్‌పూర్ వద్ద జీబీసీ (GBC) ప్రధాన కాలువపై కి.మీ. 0.171 వరకు కాలువ నిర్మాణం మరియు ఏర్పాటు" కొరకు భూమి, వనపర్తి జిల్లా, ఘన్‌పూర్ గ్రామం మొత్తం అవసరం. తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్ గారికి కనిపించినందున,అందువల్ల, పై ప్రాజెక్టు కొరకు, వనపర్తి జిల్లా, ఘన్‌పూర్ మండలం, ఆల్మాయిపల్లి గ్రామ పరిధిలో, క్రింద వివరించిన విధంగా ఉన్న ప్రామాణిక కొలత ప్రకారం మొత్తం ఎకరాలు 00.37 గుంటల భూమిని భూసేకరణ చేయడానికి ప్రతిపాదించబడినదని ఈ ద్వారా తెలియజేయబడుతుంది.

షెడ్యూల్

గ్రామం: అల్లమైపల్లి మండలం: ఘన్‌పూర్ జిల్లా: వనపర్తి

| క్రమ సంఖ్య | సర్వే నంబర్ | వర్గీకరణ పట్టా / మెట్టా | భూమి స్వభావం | భూమి ప్రతిపాదిత విస్తీర్ణం ఎకరాలు/ గుంట | పట్టాదార్ పేరు / నివాసి & తండ్రి/భర్త పేరు | సరిహద్దులు: ఉత్తరం | దక్షిణ | తూర్పు | పడమర |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 01 | 42 | మెట్ట | పట్టా | 0.12 | లంబాడి పూర్య S/o మేష్యా | 43 | 03 | 41 | ఏబి |
| 02 | 43 | మెట్ట | పట్టా | 0.25 | కాశిరెడ్డి సత్యశీల రెడ్డి S/o వెంకట్ రెడ్డి | 44 | 41 | 40 | 42 |
| మొత్తం విస్తీర్ణం (ఎకరాలు-గుంటలు) | | | | 0.37 | | | | | |

భూ సేకరణ, పునరావాసం మరియు పునర్వ్యవస్థీకరణలో న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు చట్టం, తెలంగాణ సవరణ చట్టం, 2016 (చట్టం నెం. 21/2017) ప్రకారం ప్రజలకు తెలియజేయు ప్రకటన. భూ సేకరణ, పునరావాసం మరియు పునర్వ్యవస్థీకరణలో న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు చట్టం, 2013 (కేంద్ర చట్టం నెం. 30/2013), తెలంగాణ సవరణ చట్టం, 2016 (చట్టం నెం. 21/2017) ప్రకారం, సెక్షన్-11(1) క్రింద జారీ చేయబడిన ప్రాథమిక నోటిఫికేషన్ ద్వారా సంబంధిత ప్రజలకు ఈ ప్రకటన తెలియజేయబడుచున్నది. పై షెడ్యూల్‌లో పేర్కొన్న భూములకు సంబంధించిన ప్రణాళిక (ప్లాన్) మరియు ఇతర వివరాలను వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ సేకరణ), ఆర్.ఎల్.ఐ.ఎస్.పి-II, పెబ్బేరు కార్యాలయాలలో పరిశీలించవచ్చు. తెలంగాణ ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ మరియు వారి అధీకృత సిబ్బందికి పై షెడ్యూల్‌లో పేర్కొన్న భూములలో ప్రవేశించి, సర్వే నిర్వహించడం, కొలతలు తీసుకోవడం, భూగర్భ పరిస్థితులను పరిశీలించేందుకు గుంతలు త్రవ్వడం, బోరు వేయడం, భూమి నాణ్యతను పరీక్షించడం మరియు చట్టంలోని సెక్షన్-12 ప్రకారం అవసరమైన ఇతర చర్యలను చేపట్టే అధికారం కలదు.
సెక్షన్-11(4) ప్రకారం, ఈ ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయబడిన తేదీ నుండి, పై షెడ్యూల్‌లో పేర్కొన్న భూములకు సంబంధించి జిల్లా కలెక్టర్‌కు ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఎటువంటి క్రయ-విక్రయాలు, తనఖా, బదిలీ లేదా ఇతర లావాదేవీలు నిర్వహించరాదు.
సెక్షన్-15 ప్రకారం, పై షెడ్యూల్‌లో పేర్కొన్న భూముల యజమానులు తమ భూమి సేకరణకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే, వాటిని సంబంధిత ఆధారాలతో సహా ఈ ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుండి 60 (అరవై) రోజుల లోపు వ్రాతపూర్వకంగా భూ సేకరణ అధికారికి లేదా జిల్లా కలెక్టర్, వనపర్తికి లేదా సంబంధిత అధికారికి సమర్పించవలెను.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (LA),RLISP - II, పెబ్బేర్ | సం/- అదనపు కలెక్టర్, వనపర్తి | సం/- జిల్లా కలెక్టర్, వనపర్తి

DIPR RO NO.389-LA/PP/ADVT/PUB/2026-27 తేదీ 01-07-2026


## ఆదాయ సమీకరణపై దృష్టి సారించండి

నిరంతరం ఫాలోఅప్ చేయాలన్నారు. అనుకున్న స్థాయిలో పనిచేయాలంటే శాఖలవారీగా డిపార్ట్‌మెంట్స్ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని సీఎం సూచించారు. ఏఐ టెక్నాలజీని ఉపయోగించుకుని లబ్ధిదారుల జాబితాను డీటీటీకి అనుసంధానం చేసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ ప్రాజెక్టులను, ఇతర పనులను పూర్తి చేసేందుకు అనుగుణంగా బడ్జెట్‌ను తయారు చేసుకోవాలన్నారు. భూసేకరణను మొదటి ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచనలు చేశారు. ఊహాజనిత బడ్జెట్ కాదని.. వాస్తవిక ఆధారంగానే బడ్జెట్‌ను రూపొందించుకోవాలని అధికారులకు తెలిపారు. వివిధ శాఖలకు అవసరమైన అన్ని రకాల సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఆదాయం పెంపు, నిధుల సమీకరణ విషయంలో నిర్లక్ష్యం వీడాల్సిందే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారులు రామకృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు మరింత ఆలస్యం

నీటి లభ్యతపై అనిశ్చితి కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటి అవసరం ఉండే పొద్దుతిరుగుడు, పత్తి, మొక్కజొన్న, ఉల్లి వంటి ప్రత్యామ్నాయ పంటలను పరిశీలించాలని ప్రభుత్వం సూచిస్తోంది. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి కూడా ఇదే విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు కురవడం లేదని, అందువల్ల రైతులు ప్రత్యామ్నాయాలు ఆలోచన చేయాలని కోరారు. వరికి అవసరమైన నీరు లభించనప్పుడు, ఆరుతడి పంటలవైపు మళ్లాలని అన్నారు. దీంతో రైతులు కూడా ఈదిశగా ఆలోచన చేయాల్సి ఉంది. అదేవిధంగా వరి పండించడం వల్ల కూడా రైతులకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. ఈ అవకాశాన్ని ఆసరాగా తీసుకుని ప్రత్యామ్నాయం కోసం ప్రయత్నిస్తే మంచిదే. ఎందుకంటే వర్షాలు పడతాయో లేదో తెలియడం లేదు. ఇప్పటి వరకు కురిసిన వర్షాలతో నారు వేసే పరిస్థితి లేదు. పరిమిత నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో సీఎం ఈ సూచనలు చేస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. వర్షాలు ఆలస్యమవడం, సాధారణ స్థాయిలో లేకపోవడం వంటి పరిస్థితులు కొత్తవి కావు. అయితే వాతావరణ మార్పుల ప్రభావం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ముందస్తు ప్రణాళిక, శాస్త్రీయ వ్యవసాయం, సమర్థవంతమైన జల నిర్వహణ మరింత కీలకంగా మారాయి. ప్రభుత్వం, వాతావరణ నిపుణులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతు సంఘాలు, స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేస్తే ప్రస్తుత సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయి. రైతులకు సమయానుకూల సమాచారం, పంటలపై శాస్త్రీయ మార్గదర్శకాలు, నీటి వనరుల సమర్థ వినియోగం వంటి అంశాలు రాబోయే రోజుల్లో కీలకపాత్ర పోషించనున్నాయి. ప్రకృతి సవాళ్లను పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాకపోయినా, వాటి ప్రభావాన్ని తగ్గించే ముందస్తు చర్యలు మాత్రం మన చేతుల్లోనే ఉన్నాయి. అందుకే ఆందోళన కంటే అప్రమత్తతకు, విమర్శల కంటే కార్యాచరణకు, నిరాశ కంటే ముందుచూపుకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన సమయంగా కనిపిస్తోంది. అయితే రైతుల కోణంలో చూస్తే పరిస్థితి అంత సులభంగా కనిపించడం లేదు. గతంలో కొన్ని ప్రత్యామ్నాయ పంటలకు మార్కెట్ అనిశ్చితి, ధరల హెచ్చుతగ్గులు, కనీస మద్దతు ధర అమలులో ఎదురైన సమస్యలు రైతుల్లో సందేహాలను పెంచుతున్నాయి. వరికి ఉన్న మార్కెట్ భరోసా ఇతర పంటలకు లేదనే భావన రైతుల్లో కనిపిస్తోంది. ప్రకృతి ప్రభావంతో పాటు జల నిర్వహణ సామర్థ్యం, నీటి నిల్వల వినియోగం, సాగునీటి ప్రణాళికలు కూడా ప్రస్తుత పరిస్థితుల్లో చర్చకు వస్తున్నాయి. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించడం, చెరువుల పునరుద్ధరణ, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పరిరక్షణ వంటి అంశాలపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని మౌలిక వసతుల సమర్థ వినియోగం, రిజర్వాయర్ల నిర్వహణ, నీటి పంపిణీ వ్యవస్థల మెరుగుదల వంటి అంశాలు కూడా చర్చలో ఉన్నాయి. అయితే ఈ అంశాలపై సాంకేతిక, ఆర్థిక, పరిపాలనా కోణాలను సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత పరిస్థితి ఒకవైపు వాతావరణ ప్రభావాన్ని గుర్తు చేస్తే, మరోవైపు నీటి వనరుల దీర్ఘకాలిక నిర్వహణ ఎంత కీలకమో కూడా స్పష్టం చేస్తోంది.

# రాష్ట్రాభివృద్ధితో తెలుగువారిని అందలం ఎక్కించటమే కూటమి లక్ష్యం

వేదిక సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ....'ప్రజలు చూపిస్తున్న అభిమానంతో పడుతున్న కష్టాన్ని మర్చిపోతున్నాం. గత పాలకులు నెల్లూరు జిల్లాను అశాస్త్రీయంగా విభజించారు. గూడూరును తిరిగి నెల్లూరు జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చి నెరవేర్చాం. సైదాపురం, కలవాయి మండలాలను కూడా నెల్లూరు జిల్లాలో కలిపాం. ప్రజల అభీష్టం ప్రకారమే పరిపాలన జరగాలి. పెత్తందారీ వ్యవస్థకు చోటు లేదు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా ఆశాస్త్రీయంగా జరిగినల్లాల విభజనను సవరించాం. ప్రజల జీవితాల్లో శాశ్వతంగా వెలుగు నింపాలనే లక్ష్యంతోనే పనిచేస్తున్నాం. సామాజిక బాధ్యతగానే ప్రతీ నెలా 1వ తేదీన కనీస అవసరాలు తీర్చుకోలేని ఆపన్నులకు పెన్షన్ అందిస్తున్నాం. వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులు సహా 28 కేటగిరీల లబ్ధిదారులకు పెన్షన్లు అందిస్తూ వారిని ఆదుకుంటున్నాం. పేదల జీవన ప్రమాణాలను పెంచాలనే లక్ష్యంతో పీ4 కార్యక్రమాన్ని కూడా అమలు చేస్తున్నాం. ఇప్పటి వరకూ రూ.68,598 కోట్ల మేర పెన్షన్ల కింద కూటమి ప్రభుత్వం పంపిణీ చేసింది. ప్రతీ నెలా 62.20 లక్షల మందికి రూ.2,712 కోట్లు పెన్షన్లకు చెల్లిస్తున్నాం.' అని సీఎం అన్నారు. గడిచిన రెండేళ్ల ప్రయాణంలో రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయటంతో పాటు వ్యవస్థలను గాడిలో పెట్టామని, సంక్షోభాలు, సమస్యలను దాటుకుని ప్రజలకు మేలు చేసేలా అనునిత్యం పనిచేస్తున్నామని అన్నారు. 'గత పాలకులు ఐదేళ్ల పాటు విధ్వంసం చేశారు... రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. రెండేళ్ల లోనే అన్ని పనులూ చేసేశామని మేం చెప్పటం లేదు. కానీ శుభారంభం చేశాం. గత అవినీతి పాలనను మార్చి రాష్ట్రంలో మళ్లీ సుపరిపాలన తీసుకువచ్చాం. మనమిత్ర వాట్సప్ గవర్నెన్సు ద్వారా ఆన్‌లైన్‌లో సేవలను అందిస్తూ ప్రజల చేతిలోకి పౌర సేవలను తీసుకువచ్చాం. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు అందించగలుగుతున్నాం. తల్లికి వందనం, స్త్రీశక్తి, దివ్యాంగ శక్తి, మత్స్యకారుల సేవలో, ఆటో డ్రైవర్ల సేవలో లాంటి వివిధ పథకాలను అమలు చేశాం. పేదల జీవన ప్రమాణాలు పెంచి వారికి అండగా నిలవాలనేది కూటమి ప్రజా ప్రభుత్వ లక్ష్యం. సంపన్నులైన 10 శాతం మంది అట్టడుగు స్థాయిలో ఉన్న 20 శాతం మంది పేదలను ఆదుకునేలా పీ4 కార్యక్రమం చేపట్టాం. ఆర్థిక అసమానతలు తొలగించి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు నా జీవితాన్ని అంకితం చేశాను. లక్ష మందికి పైగా మార్గదర్శులు, 10 లక్షలకు మందికి పైగా బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని అన్ని విధాలా సహకారం అందిస్తున్నారు. మహిళలను పారిశ్రామిక, వ్యాపార వేత్తలుగా తయారు చేసేందుకు వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యక్రమం చేపట్టాం. పొదుపు ఉద్యమంలో మన డ్వాక్రా మహిళలు దేశానికే ఆదర్శంగా నిలిచారు. అందుకే బ్యాంకులు కూడా డ్వాక్రా మహిళలకు పెద్ద ఎత్తున రుణాలు అందించేందుకు ముందుకు వస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. 'రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలూ సమానంగా అభివృద్ధి చెందాలన్నదే మా ఆకాంక్ష. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రంగా మూడు రీజియన్లుగా చేసి అభివృద్ధి ప్రణాళికలు అమలు చేస్తున్నాం. అభివృద్దిలో సంపద సృష్టిలో నెల్లూరు జిల్లా దేశంలోనే అగ్రగామి జిల్లాగా మారుతుంది. రామాయపట్నం పోర్టు, కృష్ణపట్నం పోర్టు, దుగరాజపట్నంలో షిప్ బిల్డింగ్ సెంటర్ వస్తున్నాయి. రామాయపట్నం వద్ద బీపీసీఎల్ లక్ష కోట్లతో రిఫైనరీ పెడుతోంది. ఇఫ్కో కిసాన్ సెజ్ లో కూడా పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయి. ఇప్పటికే గూడూరు ప్రాంతంలో 27 మెగా పరిశ్రమలు వచ్చాయి. మెగా ఫర్నిచర్ పార్కు కూడా ఏర్పాటు కాబోతోంది. మన రాష్ట్రంలోనే ఉన్న శ్రీసిటీ దేశ పారిశ్రామిక ప్రాంతాలకు ఆదర్శం. గత పాలకుల వల్ల రాష్ట్రం నుంచి పెట్టుబడులు పారిపోయాయి. ఇప్పుడు కూటమిపై నమ్మకంతో పెట్టుబడి దారులు తిరిగి వస్తున్నారు. జాతీయ రహదారి కారిడార్లు, 4 లేన్ రైల్వే ట్రాక్ కూడా మన ప్రాంతం నుంచి వెళ్లేలా ప్రాజెక్టులు వస్తున్నాయి. అన్ని పోర్టులకూ రైల్వే లైన్లను అనుసంధానించి ఈ ప్రాంతాన్ని లాజిస్టిక్స్ కేంద్రంగా తయారు చేస్తాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## ఎపిలో విద్యా సంస్కరణలు భేష్

చేస్తూ, ఎన్నో సంస్కరణలు విజయవంతంగా అమలు చేస్తున్న లోకేశ్‌ను రాష్ట్రపతి అభినందించారు. ఈ సంస్కరణలు కొనసాగాలని సూచించారు. బుధవారం అనంతపురంలోని ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవానికి హాజరై తిరిగి వెళుతున్నప్పుడు రాష్ట్రపతికి వీడ్కోలు పలికేందుకు హెలికాప్టర్ వరకు మంత్రి లోకేశ్ వెళ్లారు. తన దగ్గరకు మంత్రిని పిలిచిన రాష్ట్రపతి.. ఏపీలో విద్యాసంస్కరణలు, విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన మార్పులు చాలా బాగున్నాయని అభినందించారు. వీటిని కొనసాగించాలని సూచించారు. విద్యార్థులు కేంద్రంగా సాగుతున్న విద్యా వ్యవస్థలో మార్పులు వారి బంగారు భవిష్యత్తుకు మార్గం వేస్తాయని రాష్ట్రపతి అన్నారు. స్నాతకోత్సవంలో మంత్రి లోకేశ్ ప్రసంగం స్ఫూర్తివంతంగా సాగిందని అభినందించారు. సభకు హాజరైన గ్రాడ్యుయేట్స్‌కు మంచి సందేశం ఇచ్చారని లోకేశ్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు.

## ఎపిలో చట్టాలకు చెల్లుచీటీ

రాజ్యాంగం, పోలీస్ స్టేషన్లలో జరుగుతున్న లాకప్ మరణాలపై చర్చ జరుగుతోందని విమర్శించారు. రాష్ట్రంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలంటే ప్రజలు భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారి గొంతులు నొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని విభేదించే స్వరాలను అణచివేస్తున్నారని జగన్ ఆరోపించారు. విజయవాడ సాయికృష్ణ కేసు, క్రాంతికుమార్ ఆత్మహత్య, కర్నూలు గంగమ్మ ఘటన వంటి సంఘటనలు రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులకు అద్దం పడుతున్నాయని పేర్కొన్నారు. సాయికృష్ణ కేసును ప్రస్తావిస్తూ, కస్టడీలో ఒక వ్యక్తిని హింసించి హత్య చేసి, ఆధారాలను మాయం చేశారని ఆరోపించారు. కుటుంబ సభ్యులకు కనీసం అస్థికలు కూడా ఇవ్వలేదని అన్నారు. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమైన తర్వాత ప్రభుత్వం వైఖరి మార్చుకుందని, తొలుత బాధితుడిని రౌడీషీటర్‌గా చిత్రీకరించి, తర్వాత కుటుంబాన్ని పిలిచి న్యాయం చేస్తామని చెప్పడం విరుద్ధ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. రాష్ట్రంలో చట్టం, న్యాయం అమలు కావడం లేదని, బాధితులకు మద్దతు తెలిపిన వారిపైనా విమర్శలు చేస్తున్నారని జగన్ ఆరోపించారు. ప్రభుత్వ చర్యలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. విజయవాడ సాయికృష్ణ కేసులో పోలీసు ఉన్నతాధికారులు కిందిస్థాయి అధికారులను మాత్రమే బాధ్యులుగా చూపిస్తూ అసలు విషయాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆరోపించారు. సాయికృష్ణ రిమాండ్ రిపోర్ట్‌ను పరిశీలిస్తే పై అధికారులను ఎలా కాపాడుతున్నారో స్పష్టంగా అర్థమవుతుందని ఆయన అన్నారు. సాయికృష్ణను మార్కాపురం నుంచి టాస్క్‌ఫోర్స్ పోలీసులు తీసుకువచ్చి కృష్ణలంక పోలీసులకు అప్పగించారని, దీనికి సంబంధించిన అక్‌నాలెడ్జ్‌మెంట్ కూడా ఉందని జగన్ పేర్కొన్నారు. సాయికృష్ణ తల్లి, బంధువులు సీపీ, డీజీపీకి ఫిర్యాదులు చేసినా స్పందించలేదని, రాష్ట్రంలో వ్యవస్థలు పూర్తిగా కుప్పకూలిపోయాయని ఆరోపించారు. కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ విషయంలోనూ అనేక సందేహాలు ఉన్నాయని జగన్ అన్నారు. ఒక రిమాండ్ రిపోర్ట్‌లో నెల రోజుల ఫుటేజ్ లేదని, మరో రిపోర్ట్‌లో 18 నెలల ఫుటేజ్ అందుబాటులో లేదని పేర్కొనడం అనుమానాలకు తావిస్తోందన్నారు. క్లౌడ్ సర్వర్లలో డేటా అందుబాటులో ఉన్నప్పటికీ దానిని ఎందుకు సేకరించలేదని, కాల్ రికార్డులు ఎందుకు పరిశీలించలేదని ప్రశ్నించారు. పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించిన జగన్, సాయికృష్ణ కేసుతో పాటు ఇతర ఘటనల్లోనూ పూర్తి స్థాయిలో విచారణ జరగాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో న్యాయవ్యవస్థ, చట్ట అమలుపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

## ప్రగతి ప్రణాళిక అమలుపై ఆరా

నిర్వహించారు. వివిధ జిల్లాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు తీరును పర్యవేక్షించిన నోడల్ అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలో గుర్తించిన సమస్యలు, సవాళ్లను సిఎస్ కు వివరించారు. అలాగే జిల్లాలలో అమలు చేసిన వినూత్న విధానాలతో సానుకూల ఫలితాలు వచ్చాయని, వాటిని ఇతర జిల్లాల్లో కూడా అమలు చేయవచ్చని సూచించారు. జిల్లా కలెక్టర్లతో చర్చించి సమస్యల పరిష్కారానికి అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నోడల్ అధికారులను ఆదేశించారు. ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ 99 రోజుల కార్యక్రమంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర వివరాలను అందించారు. కార్యక్రమంలోని వివిధ అంశాల కింద ఇప్పటివరకు సాధించిన పురోగతిని ఆయన వివరించారు. సమీక్షాసమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, నోడల్ అధికారులు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రకృతితో కూడిన అభివృద్ధే శాశ్వతం

కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజం ప్రాజెక్టులను బుధవారం మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ గా ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. వర్చువల్ గా ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఆనం రాంనారాయణరెడ్డి అనగాని సత్యప్రసాద్, సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "నగరాలు, పట్టణాలు శరవేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో ఈ నగర వనాలు పట్టణాలకు గ్రీన్ లంగ్స్ లాగా పని చేస్తూ.. పర్యావరణ సమతుల్యతను కాపాడతాయి. కేంద్ర ప్రభుత్వ 'నగర వన యోజన' నిధులతో పాటు స్థానిక నిధులను సమకూర్చుకుంటూ రూ. 36 కోట్ల భారీ వ్యయంతో ఈ ప్రాజెక్టును సిద్ధం చేశాం. ఒక్కో నగర వనాన్ని సుమారు 50 హెక్టార్ల విస్తీర్ణంలో, రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించాం. కొడూరు, కైలాసగిరి, మదనపల్లెలలో ప్రత్యేకంగా ఎర్రచందనం పరిరక్షణ పార్కులను ఏర్పాటు చేశాం. మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయ జ్ఞానాన్ని చాటి చెప్పేలా, జీవవైవిధ్య పరిరక్షణే ధ్యేయంగా నక్షత్ర వనాలు, రాశి వనాలను అభివృద్ధి చేశాం. ఈ పార్కులు కేవలం పచ్చదనాన్ని ఇవ్వడమే కాకుండా, ప్రజల శారీరక, మానసిక ఉల్లాసానికి కేంద్రాలుగా నిలవనున్నాయి. ఇందులో పక్షుల ఆవాసాలు, బోటింగ్, కయాకింగ్ (చిన్న పడవలు నడపడం), ట్రెకింగ్ పాయింట్లు, యోగా కేంద్రాలు, ఓపెన్ జిమ్‌లు వంటి ఎన్నో ప్రత్యేక ఆకర్షణలను అందుబాటులోకి తీసుకొచ్చాం. కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న ఆధునిక నగరాలలో, అలసిన మనుషులకు ఈ నగర వనాలు ప్రకృతిలోని ప్రశాంతతను పరిచయం చేస్తాయి. ఇవి కేవలం నేటి అవసరాల కోసమే కాదు, రాబోయే తరాల కోసం మనం అందిస్తున్న పచ్చని వారసత్వం. ప్రతి ఒక్కరూ వీటిని కాపాడుకుంటూ, మరింత పచ్చని, పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగస్వాములు కావాలి' అని పిలుపు నిచ్చారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ "నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఉన్న నగర వనాన్ని స్వయంగా వెళ్లి పరిశీలించాను. పచ్చదనం, ప్రశాంతతో పాటు ఏర్పాటు చేసిన అత్యాధునిక వసతులు కుటుంబంతో కలిసి సమయం గడపడానికి ఎంతో అద్భుతంగా ఉన్నాయి. నగర వనానికి సమీపంలోనే ఉన్న గుట్టను, దానిపై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాన్ని ఈ పార్కుతో అనుసంధానం చేస్తే బాగుంటుంది. పార్కును, గుట్టను కలిపి ట్రెకింగ్ పాయింట్ గా అభివృద్ధి చేస్తే, అది నగరవాసులకు ఒక సరికొత్త ఆధ్యాత్మిక, సాహస పర్యాటక అనుభూతిని అందిస్తుంద"న్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి, గౌతు శిరీష, డా. బి.వి.జయనాగేశ్వర రెడ్డి, డా.పార్థసారధి, మహమ్మద్ షాజహాన్ బాషా, అటవీ పర్యావరణశాఖల ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, డి.సి.ఎఫ్. ఎ.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య చోరీ కేసులో దర్యాప్తు ముమ్మరం

లక్నో,జూలై1 : అయోధ్య రామమందిర విరాళాల చోరీ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ క్రమంలో పోలీసులు నిందితుల ఇళ్ల నుంచి రూ.70,25,000 నగదును సీజ్ చేశారు. అత్యధిక శాతం నగదు నిందితుడు అవినాశ్ శుక్లా ఇంట్లో లభించింది. అతడి ఇంట్లో రూ.20 లక్షలను సీజ్ చేశారు. కరుణెళిశ్ పాండే ఇంటి నుంచి మరో రూ.18 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. అనుకల్ప్ మిశ్రా ఇంట్లో రూ.16 లక్షలు లభించాయి. అవినాశ్ శుక్లా ఇంట్లో 1,121 యూఎస్ డాలర్స్ కూడా లభించాయి. ఆయోధ్య రామ మందిర విరాళాల అవకతవకల కేసుపై దర్యాప్తు చేసేందుకు యూపీ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. సిట్ నివేదిక మేరకు జూన్ 25న పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి లోతైన దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. అవినాశ్ శుక్లా, అనుకల్ప్ శుక్లా, లవ్‌కుష్ మిశ్రా, మనీష్ కుమార్ యాదవ్, కరుణెళిశ్ పాండే, రామశంకర్ మిశ్రా, శుభాష్ శ్రీవాత్సవ, రామశంకర్ యాదవ్‌లను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. జులై 13 వరకూ వారికి కోర్టు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దర్యాప్తులో భాగంగా పలు చోట్ల రెయిడ్స్ నిర్వహిస్తున్న పోలీసులు నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల బంధువులను కూడా ప్రశ్నిస్తున్నారు.

## రాష్ట్ర అజెండా మారాల్సిన అవసరం ఉంది

అన్నారు. వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలనే సంకల్పంతోనే తెలంగాణ రక్షణ సేనను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే పేదలపై ఆర్థిక భారం లేకుండా ఉచిత విద్య, ఉచిత వైద్యాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర అజెండా మారుస్తానన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేయాలని హార్డ్ వర్క్‌నే నమ్ముకోవాలని కవిత సూచించారు.

## ఇజ్జత్ పోయేదానికి ఢిల్లీకి ఎందుకు వెళ్లాలి

మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. రైతుభరోసా నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ చేసిన విమర్శలపై ఆయన స్పందించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమా?అని సీఎం విసిరిన సవాల్‌ను తాను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. తేదీ, సమయం ఫిక్స్ చేయాలన్నారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా కేసీఆర్ తీర్చిదిద్దారు. 2014-15లో రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి 26లక్షల హెకార్లు మాత్రమే. కేసీఆర్ అధికారం నుంచి దిగేపోయే నాటికి ఆ సంఖ్య 59 లక్షల హెక్టార్లకు చేరింది. కాళేశ్వరం ప్రాజెక్టును చూసి ప్రపంచమంతా ఆశ్చర్యపోయింది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా ముందుకెళ్లి అద్భుతాలు చేశాం. హైదరాబాద్‌ను చూసి న్యూయార్క్‌లా ఉందని రజనీకాంత్ అన్నారు. ఇటీవల రాష్ట్ర పర్యటనకు వచ్చిన మేఘాలయ సీఎం కాన్రాడ్ సంగ్మా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను చూసి ఫోన్ చేసి అభినందించారు. ఫాక్స్‌కాన్ ఛైర్మన్ కూడా గతంలో హైదరాబాద్‌పై ప్రశంసలు కురింపించారు. సీఎం రేవంత్ పదేపదే రాష్ట్రాన్ని అవమానిస్తున్నారు. మమ్మల్ని దూషించండి, కేసులు పెట్టుకోండి.. కానీ తెలంగాణను దూషించవద్దు, ప్రజల మనోస్థైర్యాన్ని దెబ్బతీయవద్దు. ఇంతటి భావదారిద్య్రం ఉన్న సీఎంను ఎప్పుడూ చూడలేదు. తెలంగాణ గొప్పతనం, ఎదుగుదల రేవంత్‌కు జీర్ణం కాకపోవచ్చు. పరిపాలన చేతగాక గత ప్రభుత్వంపై ఇంకా ఎన్ని రోజులు ఏడుపులు? సీఎం, డిప్యూటీ సీఎంకు అబద్దాలు చెప్పడంలో కూడా పొంతన లేదు. కాగ్ లెక్కలు నమ్మాలా? కాకి లెక్కలు నమ్మాలా? సీఎం, కుటుంబ సభ్యుల దోపిడీతో రాష్ట్రం ఆస్తులు కోల్పోతోంది. దండుపాళ్యం ముఠాలా కాంగ్రెస్ నేతలు దోచుకుంటున్నారు. రాహుల్ బంధు, పొంగులేటి బంధు, సోదరుల బంధు బంద్ చేయాలి. అబద్దాలు ఆడటం రేవంత్‌కు జన్మహక్కు. ఈసారి ఆయనకు ప్రతిపక్ష పాత్ర కూడా మిగలదు. అద్భుతమైన ప్రగతిభవన్ ఉంటే దాన్ని వదిలేసి రూ.200 కోట్లతో మరో క్యాంపు కార్యాలయం నిర్మించారు. కాంపౌండ్ వాల్ నిర్మాణానికే రూ.19 కోట్లు ఖర్చు చేశారు. కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధం. తేదీ, సమయం ఫిక్స్ చేయాలి. అసెంబ్లీనా?ప్రెస్‌క్లబ్‌లోనా?జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లోనా? ఎక్కడైనా నేను రెడీ. కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ ప్రకటించిన వరంగల్ చౌరస్తానా? 2లక్షల ఉద్యోగాలు అని రాహుల్‌గాంధీ డైలాగులు కొట్టిన అశోక్‌నగర్ చౌరస్తానా? మీరొస్తారో, రాహుల్‌గాంధీ వస్తారో రండి. మీ తప్పులను గణాంకాలతో సహా బయటపెడతాం. పాలనా వైఫల్యాలను ఎండగట్టకపోతే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకొంటా' అని రేవంత్‌కు కేటీఆర్ సవాల్ విసిరారు. మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేతలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఉపాధి లక్ష్యం మారితేనే గ్రామాలకు మహర్దశ !

ఉపాధి హామీ పథకం పేరు మారింది. నింబంధనలు మార్చిన కేంద్రం ప్రభుత్వం వీబీజీరామ్‌జీ అంటే వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవిక మిషన్ పేరుతో కొత్త పథకాన్ని అమల్లోకి తీసుకుని వచ్చింది. పథకం పేరు మారినా పెద్దగా మారిందేమీ ఉండకపోవచ్చు. ఇందులో గతంలో కేంద్రం 90శాతం నిధులు, రాష్ట్రాలు పదిశాతం నిధులు భరించేవి. కానీ ఇప్పుడు కేంద్రం 60శాతం, రాష్ట్రాలు 40శాతం నిధులు భరించేలా మార్పులు చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించి ఉపాధి కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2006లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకానికి శ్రీకారం చుట్టుంది. కూలీలకు ఉపాధి కల్పించే పథకంగా పేరు సంతరించుకున్న ఉపాధి హామీ పథకం ఇక వీబీజీరామ్‌జీ పేరుతో జులై1 నుంచి అమలు చేయనున్నారు. ఉపాధి హామీ పథకానికి కేంద్రం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధులను సమకూర్చేవి. వీబీజీరామ్‌జీకి కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం భరించనున్నాయి. ఈలెక్కన రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం అదనంగా నిధులు భరించాల్సి ఉంటుంది. ఉపాధి హామీ పథకం అమలుతో వలసలు తగ్గడంతో పాటు,గ్రామీణప్రాంత ప్రజలకు ఎంతోకొంత ప్రయోజనకరంగా మారింది. వీబీజీరామ్‌జీతో ఉపాధి కూలీలకు మేలు చేకూరనుంది. పనిదినాలను 100 నుంచి 125 రోజులకు పెంచారు. అయితే ఇదంతా ఒక ఎత్తయితే, వేలకోట్లు ఖర్చు చేసినా గ్రామాల్లో పెద్దగా మార్పులు కానరాలేదు. ఈ పథకం పేరు మార్చిన పెద్దలు విధానలను పట్టించుకున్నట్లుగా లేదు. గ్రామాల్లో ఇప్పుడు వ్యవసాయ కూలీల కొరవ ఉంది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు వెనక్కి పోయాయి. భూగర్భ జలాలు అడుగంటాయి. చెరువులు కుంటలు మాయం అవుతున్నాయి. పచ్చదనం పగటికలగా మారింది. పర్యావరణ విధ్వంసం యధావిధిగా సాగుతోంది. చెరువుల పునరుద్దరణ సాగాలి. నాలాల పూడికతీతలు చేయాలి. వాననీటి సంరక్షణ పథకాలు చేపట్టాలి. ఈ క్రమంలో వీటన్నింటిని ఇందులో చేర్చి పక్కాగా కొత్త పథకం ద్వారా దేశ నిర్మాణం చేయగల గాలి. అప్పుడే వెచ్చించిన డబ్బులకు ప్రతిఫలం దక్కుతుంది. కేవలం ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ఏదో ఒక పనిచేయించామన్న రీతిలో పథకం సాగరాదు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు వేతనాలు ఆలస్యమయ్యేవి. ఒక్కోసారి నెలలు గడిచినా డబ్బులు జమయ్యేవి కావు. నూతన పథకంలో వేతనాలు ఆలస్యమైతే కూలీలకు పరిహారం చెల్లించనున్నారు. పనిచేసిన తరువాత 15 రోజుల్లో కూలీల బ్యాంకు ఖాతాల్లో వేతనం జమ చేయనున్నారు. అలస్యమైతే పరిహారం ఇవ్వనున్నారు. గతంలో కాకుండా ప్రతి కుటుంబానికి 125 రోజులు పని దినాలు కల్పించనున్నారు. వీబీజీరామ్‌జీ పథకాన్ని మూడుగా విభజించారు. పనుల్లో పారదర్శకత పెంచడడంతోపాటు అరు నెలలకోసారి సామాజిక తనిఖీలు చేయనున్నారు. వేతనాల చెల్లింపు వివరాలను బహిరంగంగా వెల్లడించనున్నారు. ఫిర్యాదుల స్వీకరణకు సరికొత్త వ్యవస్థలను వినియోగంలోకి తీసుకురానున్నారు. కొత్త పథకంపై తెలంగాణ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఇటీవల కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నేతృత్వంలో జరిగిన భేటీలో మంత్రి సీతక్క తమ అభ్యంతరాలను తెలియచేసింది. కేంద్రం కూడా రాష్ట్రాల అభ్యంతరాలతో పాటు, పనుల నిర్వహణపై సూచనలు సలహాలు తీసుకుని ఉంటే బాగుంటుంది. ఎందుకంటే చేపట్టే పనులు గ్రామాల ఆర్థిక పరిస్థితిని మార్చగలిగేలా ఉండాలి. గ్రామాల్లో చెరువుల పూడికతీత, భవనాల నిర్మాణం, కాలువల నిర్మాణం, మొక్కల పెంపకం, కొతుల నిర్మూలన వంటి పనులన్నీ ఇందులోకి తీసుకుని రాగలిగితే మంచిది. ఇకపోతే వ్యవసాయంలో కూలీల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఈ కొత్త ఉపాధి పథకంలో అయినా ఈ సమస్యకు పరిష్కారం చూపగలగాలి. ఎల్‌నినో ప్రభావంతో ఈ యేడు వర్షాలు అంతంతమాత్రంగానే ఉండనున్నాయి. ఈసారి అనేక ప్రాంతాల్లో నైరుతి వర్షించకపోవడంతో వ్యవసాయ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వాతావరణ నిపుణులు, అంతర్జాతీయ పరిశోధనా సంస్థలు, భారత వాతావరణ శాఖ విడుదల చేస్తున్న విశ్లేషణల ప్రకారం, పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్‌నినో ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై ప్రభావం చూపుతున్నది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాగే ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశలోనే ఈ పరిస్థితులు కనిపించడం వల్ల వ్యవసాయ రంగం, నీటి వనరుల నిర్వహణ, గ్రామీణ జీవనోపాధులపై తీవ్ర ప్రభావం ఉండబోతోంది. దీంతో దేశవ్యాప్తంగా సుమారు 64 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లు విశ్లేషణలు సూచిస్తున్నాయి. వర్షాల పురోగతిపై రైతులు, వ్యవసాయ నిపుణులు, నీటివనరుల ప్రణాళికాధికారులు దృష్టి సారిస్తున్నారు. జిల్లాల వారీగా, మండలాల వారీగా పరిస్థితులు భిన్నంగా ఉండే అవకాశం ఉన్నందున స్థానిక గణాంకాలను నిరంతరం సమీక్షించాల్సిన అవసరం ఉంది. వర్షపాతం ఆలస్యమవడం వల్ల సాగు పనుల షెడ్యూల్, విత్తనాల వినియోగం, నీటి అవసరాలు, వ్యవసాయ పెట్టుబడులపై ప్రభావం పడే అవకాశం ఉంది. ఇలాంటి సందర్భాల్లో ఉపాధి పనులతో సమస్యలను ఎదుర్కొనేందుకు ఎదురీదాలి. గ్రామాల్లో నీటి వనరులను పెంచే పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి. మొక్కలను పెంచాలి. వ్యవసాయం కేవలం రైతు కుటుంబానికే పరిమితం కాకుండా వ్యవసాయ కూలీలు, యంత్రాల యజమానులు, రవాణా రంగం, గ్రామీణ ఉపాధితో ముడిపడి ఉండటంతో విస్తృత ప్రభావం చూపే అవకాశం ఉంది. దీనికి విరుగుడుగా ప్రధానంగా భూగర్భ జాలాలను పెంచుకోవాలి. వాననీటిని ఒడిసిపట్టాలి. ఈ పనులకు అవసరమయ్యే కూలీలను ఉపాధి పథకం ద్వారా భర్తీ చేయగలగాలి. అప్పుడే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి మార్గం చూపినవారం అవుతాం. ఉండాలని కెసిఆర్ భావిస్తున్నారు.

# యాదగిరిగుట్ట దేవస్థానానికి కొత్త బోర్డు నియామకం


## - అధికారిక ఉత్తర్వులు



యాదాద్రి, జులై 01 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన శ్రీ లక్ష్మీనరసింహ దేవస్థానానికి నూతన బోర్డ్ ఏర్పాటు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఎం ఎస్ ఆర్ ఫార్మా గ్రూప్ యాజమాన్యం అధినేత ఎం. సత్యనారాయణ రెడ్డి నూతన బోర్డు కు చైర్మన్ గా ఎంపికయ్యారు. ఫార్మా కంపెనీలతో సేవలు సిఎస్ఆర్ ఫండ్స్ తో విద్య, వైద్యం, కమ్యూనిటీ హాల్స్ ఇతర భవనాలు ప్రజలకు ఉపయోగపడే సౌకర్యాలు కల్పిస్తే బాగుంటుంది అని ఆలోచించి సేవలు అందిస్తూన్న వ్యక్తి, అందరూ బాగుండాలి అందులో మేముండాలి అని మంచి ఆలోచన చేసే గుణం కలిగిన వ్యక్తి గా ఎం. సత్యనారాయణ రెడ్డి ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఈ పదవి ఇస్తున్న శుభ సందర్భంగా విజన్ ఆంధ్ర పత్రిక యాజమాన్యం తరుపున ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేస్తూ.. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి సేవలు చేసుకుంటూ ప్రజలకు కూడా తన వంతుగా మరిన్ని సేవలను అందించాలని ఆశిస్తూన్నాం...

# నకిలీ అక్రెడిటేషన్ కార్డు విషయమై పోలీసులకు ఫిర్యాదు






నిజామాబాద్, జూలై 01 :( విజన్ ఆంధ్ర ) వాట్సాప్, ఇతర సామాజిక మాధ్యమాల్లో పి శ్రీనివాస్ అనే వ్యక్తి పేరుతో నకిలీ మీడియా అక్రెడిటేషన్ కార్డు చెలామణి అవుతున్న నేపథ్యంలో, ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని నిజామాబాద్ జిల్లా పౌర సంబంధాల అధికారిణి ఎన్.పద్మశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. సదరు కార్డు సమాచార పౌర సంబంధాల శాఖ, నిజామాబాద్ జిల్లా కార్యాలయం నుండి జారీ చేయబడలేదని స్పష్టం చేశారు. సదరు వ్యక్తి జిల్లా కలెక్టర్ గారి ఫోర్జరీ సంతకంతో నకిలీ కార్డును తయారు చేసినట్లు తమ దృష్టికి వచ్చిన వెంటనే, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశామని అన్నారు. ఎవరైనా ఈ తరహాలో నకిలీ, బోగస్ అక్రెడిటేషన్ కార్డులు తయారుచేయడం, వినియోగించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యం

## పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా రెడ్డి ఐ. పి. ఎస్



హన్మకొండ జిల్లా బ్యూరోఛీఫ్ జులై 1( విజన్ ఆంధ్ర) వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని, ఇందుకు ప్రజలందరి సహకారం ఎంతో అవసరమని వరంగల్ నూతన పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా రెడ్డి తెలిపారు. బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆమె, ఉదయం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సాయుధ పోలీసులు నూతన కమిషనర్ కు వందనం సమర్పించారు. అనంతరం కమిషనర్బా కార్యాలయంలో వెళ్తున్న మాజీ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ నుంచి నూతన పోలీస్ కమిషనర్ గాఎన్. శ్వేతా రెడ్డి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది నూతన పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, నోట్‌బుక్‌లను సీపీకి అందజేసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా రెడ్డి మాట్లాడుతూ, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు కమిషనరేట్ పరిధిలోని ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది సమన్వయంతో కృషి చేస్తారని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించే విధంగా పోలీసింగ్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తామని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# ఒక్క బ్యాంకు, 12 పంచాయతీలు సిబ్బంది లేక రైతులకు నరకయాతన




ఆళ్లపల్లి. 1 (విజన్ ఆంధ్ర) మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకులో సిబ్బంది కొరతతో రైతులు, బ్యాంకు వినియోగదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మండల వ్యాప్తంగా 12 పంచాయతీలకు ఒకే ఒక్క బ్యాంకు ఉండటంతో ప్రత్యామ్నాయం లేక రైతులు ఈ బ్యాంకుపైనే ఆధారపడాల్సి వస్తోంది. వేరే బ్యాంకుకు వెళ్లాలంటే సుమారు 40 కిలోమీటర్లు వెళ్లాల్సి రావడంతో, వెళ్లలేని పరిస్థితిలో ఈ బ్యాంకులో ఖాతాలు ఉన్నవారికి తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికే వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు విత్తనాలు, ఎరువుల కొనుగోలు కోసం, అలాగే వ్యవసాయ రుణాలు మరియు బంగారు తాకట్టు రుణాల కోసం ఈ బ్యాంకునే ఆశ్రయించాల్సి వస్తోంది. బ్యాంకులో సిబ్బంది లేక రుణాలు అందక రైతులు నెలల తరబడి నిరీక్షించే పరిస్థితి నెలకొంది. వృద్ధ రైతులు సైతం గంటల తరబడి పడిగాపులు కాస్తున్నారు. బ్యాంకు జిల్లా స్థాయి అధికారులు స్పందించి ఈ బ్యాంకుకు పూర్తిస్థాయిలో సిబ్బందిని కేటాయించి రైతులను ఆదుకోవాలని మండల ప్రజలు, రైతులు కోరుతున్నారు. ఈ విషయమై బ్యాంకు మేనేజర్ ఎం. మురళీకృష్ణను వివరణ కోరగా, బ్యాంకులో సిబ్బంది కొరత ఉన్న మాట వాస్తవమేనని, దీనివల్ల రైతు రుణాలు, బంగారు తాకట్టు రుణాలు ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే పూర్తిస్థాయి సిబ్బంది ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపడతారని ఆయన పేర్కొన్నారు.

# ఎన్యుమరేషన్ దరఖాస్తులు పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలి

## -జిల్లా కలెక్టర్ దీపత్తి వారి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 01 (విజన్ ఆంధ్ర) : ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి బి ఎల్ ఓ లు, ఎం పి డి ఓ లు, ఎం ఆర్ ఓ లతో జూమ్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్యూమరేషన్ ప్రక్రియకు సంబంధించిన ఫారాలను నిర్ణీత గడువులోగా ప్రతి ఇంటికి పంపిణీ చేయాలని, పంపిణీ సమయంలో ప్రజలకు ఫారాల ఉద్దేశ్యం, వాటిని ఎలా పూరించాలో స్పష్టంగా వివరించాలని సూచించారు. ఫారాల పంపిణీలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా పర్యవేక్షించాలని, ప్రతి ఇంటికి ఫారాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. రెండు రోజుల్లో వంద శాతం ఎన్యుమరేషన్ ఫార్మ్స్ పంపిణి తప్పని సరిగా జరగాలని , బి ఎల్ ఓ లకు తప్పని సరిగా గుర్తింపు కార్డ్స్, టోపీ ఉండాలని, ఆ ప్రాంతాన్ని బట్టి ఉర్దూ, ఇంగ్లీష్ ఫారాలు అందుబాటులో ఉంచాలని, అధికారులకు ఆదేశించారు. ఎన్యూమరేషన్ ప్రక్రియ విజయవంతం కావడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, ట్రిని కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూర్, జాడ్ పి సి ఇ ఓ సుదీర్, డి ఆర్ ఓ స్వర్ణ లత , డి పి ఓ జయసుధ ,సంబంధిత శాఖల అధికారులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ చాంబర్ నందు స్తానిక తహసిల్దార్ లక్ష్మీనారాయణ నుండి ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.

# ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం

## డీఎస్పీ నల్లపు లింగయ్య

## 180 ఇళ్లలో తనిఖీలు పత్రాలు లేని 55 వాహనాలు సీజ్



నారాయణపేట, జూలై 1 (విజన్ ఆంధ్ర) జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల్లో భద్రతా భావన పెంపొందించడం, నేరాల నియంత్రణ, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచడం లక్ష్యంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని భీమండి కాలనీలో బుధవారం ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం (కార్డెన్ అండ్ సెర్చ్) నిర్వహించినట్లు డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు.

ఈ సందర్భంగా మొత్తం 75 మంది పోలీసు అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని కాలనీలోని 180 ఇళ్లలో సోదాలు నిర్వహించారు. తనిఖీల్లో సరైన పత్రాలు లేని 51 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు, 2 కార్లు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. అదేవిధంగా కాలనీవాసులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని వివరించారు. కొత్త వ్యక్తులు కాలనీలో నివాసం ఉంటే వారి వివరాలను స్థానిక పోలీసులకు తెలియజేయాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల భద్రత కోసం ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, వాటి నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. అలాగే రోడ్డు భద్రతా నియమాలు, సైబర్ నేరాల నివారణ, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండే విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ జిల్లాలో నేరాల నియంత్రణ, ప్రజల్లో భద్రతా భావన పెంపొందించడం కోసం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాములను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు పోలీసులతో సమన్వయంతో పనిచేస్తే నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చున్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. కాలనీల్లో అద్దెకు వచ్చే వ్యక్తుల పూర్తి వివరాలను గృహ యజమానులు తప్పనిసరిగా స్థానిక పోలీసులకు అందించాలని సూచించారు. అనుమానాస్పద కదలికలు, నేరాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్ల మోసపూరిత ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ తెలియజేయవద్దని ప్రజలకు సూచించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించి వాహనాల సంబంధిత పత్రాలను ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ శివ శంకర్, ఎస్ఐ లు ఏ వెంకటేశ్వర్లు, సతీష్ రెడ్డి, నరేష్, కృష్ణ చైతన్య, గాయత్రి, పోలీసు సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# డీఎంహెచ్ఓ వ్యవహారంపై ఎమ్మెల్యే నాయిని కలిసిన ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది

## ఉద్యోగుల వినతిపై ఆరోగ్య మంత్రితో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే..

హనుమకొండ జిల్లా ప్రతినిధి జూలై 1 ( విజన్ ఆంధ్ర ): హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో నెలకొన్న పరిస్థితులపై వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తక్షణమే స్పందించారు. వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్న వెంటనే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తో ఫోన్‌లో మాట్లాడి, హనుమకొండ జిల్లా డీఎంహెచ్ఓ వ్యవహారంపై తగిన విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. బుధవారం బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీఎన్‌జీఓస్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ నాయకత్వంలో జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. డీఎంహెచ్ఓ వ్యవహార శైలి కారణంగా వైద్య ఆరోగ్యశాఖలోని ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని వారు ఎమ్మెల్యేకు వివరించారు. ఉద్యోగుల విన్నపాన్ని శ్రద్ధగా ఆలకించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమస్య తీవ్రతను వెంటనే గుర్తించి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తో మాట్లాడారు. ఉద్యోగులు వ్యక్తం చేసిన ఆందోళనలను మంత్రికి వివరించి, అంశాన్ని ప్రాధాన్యతతో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులు పరస్పర గౌరవం, సానుకూల వాతావరణంలో విధులు నిర్వహించే పరిస్థితులు ఉండాలని అన్నారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధిగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని, అవసరమైన ప్రతి అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ శాసన మండలి సభ్యులు బస్వారాజు సారయ్య కూడా ఉన్నారు... ఈ సమావేశంలో టీఎన్‌జీఓస్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, టీజీఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్ మోహన్ రావు, ప్రభుత్వ వైద్యుల సంఘం (జీడీఏ) రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కృష్ణా కృష్ణారావు, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ రాజిరెడ్డి, ఏఓ కోలా రాజేష్, యాదా నాయక్, సుధాకర్‌తో పాటు టీఎన్‌జీఓ, టీజీఓ, ప్రభుత్వ వైద్యుల సంఘం (జీడీఏ), ఐ ఎన్ టి యు సి , సీఐటీయూ , ఏఐటీయూసీ , ఆరోగ్యశాఖ ఎస్సీ, ఎస్టీ సంఘాలు మరియు వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ కు వచ్చే ప్రజల సౌకర్యార్థం ఆర్.ఓ. ప్లాంట్ ప్రారంభం

## జిల్లా కలెక్టర్ కె.హరిత



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 1, విజన్ ఆంధ్రజిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల కొరకు శుద్ధ జలం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం కలెక్టరేట్ భవన సముదాయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనకాపూర్ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్. ఓ. ప్లాంట్ ను జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం. డేవిడ్ లతో కలిసి పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం, ప్రజావాణి కొరకు కలెక్టరేట్ కు వచ్చే వందలాది మంది ప్రజల దాహార్తిని తీర్చేందుకు శుద్ధమైన త్రాగునీటిని అందించేలా ఆర్. ఓ. ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యతలో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనకాపూర్ శాఖ వారు 2 లక్షల రూపాయల వ్యయంతో ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో లీడ్ డిస్టిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, బ్రాంచ్ మేనేజర్ జీవన్ కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## జూలై 3 న వై ఎస్ ఆర్ కడప జిల్లాకు గౌ.రాష్ట్ర ముఖ్యమంత్రి రాక!



కడప జూలై 01: (విజన్ ఆంధ్ర)జూలై 3 వతేదీ శుక్రవారం ఒకరోజు పర్యటనలో భాగంగా గౌ.రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు వై ఎస్ ఆర్ కడప జిల్లా కు విచ్చేయన్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 03 జిల్లా పర్యటనలో భాగంగా జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లి,జె ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ఎల్ ప్లాంట్ సైట్ లో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ కు ఉ.10.30 గం.లకు చేరుకుంటారు. అనంతరం. 10.40గం.లకు రోడ్డు మార్గాన బయలుదేరి ఉ.10.45 గం.లకు కన్య తీర్థం బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ సుందరేశ్వర స్వామి దేవస్థానం ను దర్శించుకొని తిరిగి ఉ.10:55 కు స్టీల్ ప్లాంట్ కు చేరుకుంటారు. ఉ.11:05 గంటలకు జె ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ఎల్ హెవీ సెక్షన్ మిల్ కాంక్రీటు ఫ్లోరింగ్ కార్యక్రమం లో పాల్గొంటారు. ఉ.11:10 నుండి మ.01:35 గంటల వరకు జె ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ఎల్ ప్లాంట్ సైట్ ను సందర్శించి ఎక్స్పీరియన్స్ జోన్ సందర్శన ,తదుపరి జె ఎస్ డబ్ల్యూ రాయలసీమ లిమిటెడ్ ప్రాజెక్టు నిర్మాణ పనులకు శిలాఫలకం ఆవిష్కరణ తో పాటు 400 మెగావాట్ల సోలార్ ప్లాంట్, ఇండస్ట్రియల్ పార్క్ నకు సంబంధించిన శిలాఫలకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఆవిష్కరిస్తారు అనంతరం మ.2.10 గం.లకు జె ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ఎల్ ప్లాంట్ సైట్ లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుండి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా బయలుదేరి కుప్పంకు వెళ్లనున్నారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

మహబూబ్‌నగర్, జూలై 1 (విజన్ ఆంధ్ర)జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, విద్యార్థుల నమోదును పెంచడం మరియు పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ఎంఈఓలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులు పాఠశాలల్లో సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. నిర్దేశిత టైమ్‌టేబుల్ ప్రకారం ప్రతి ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉండి నాణ్యమైన బోధన అందించాలని, పాఠశాల పనివేళల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గురుకుల పాఠశాలల్లో నైట్ డ్యూటీ పూర్తయిన ఉపాధ్యాయుల స్థానంలో వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి బోధనకు ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు. రాష్ట్ర విద్యాశాఖ నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా 'బడిబాట' కార్యక్రమంలో విద్యార్థుల నమోదును పూర్తి చేయాలని



అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ఐదో తరగతి పూర్తి చేసి ఆరో తరగతిలో ప్రవేశం కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులందరికీ వెంటనే అడ్మిషన్లు కల్పించాలని ఆదేశించారు. అలాగే, విద్యార్థుల అపార్ (ఘూాూ=) ఐడీ నమోదు, ఆధార్ సీడింగ్, బయోమెట్రిక్ అప్‌డేషన్ ప్రక్రియలను వేగవంతం చేయాలని, ఎఫ్.ఆర్.ఎస్ (ఖీ=ా) హాజరు శాతం తక్కువగా ఉన్న సీసీ కుంట, కౌకుంట్ల, దేవరకద్ర మండలాల్లో అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయుల సెలవుల విషయంలో స్పష్టమైన నిబంధనలను పాటించాలని, ఎర్న్డ్ లీవ్ (జుూ), మెడికల్ లీవ్‌ల కోసం ముందస్తు లిఖితపూర్వక అనుమతి తీసుకోవడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ప్రతిరోజూ ఉదయం 10.30 గంటలకల్లా ఉపాధ్యాయుల హాజరు నివేదికను సిద్ధం చేయాలని డీఈఓను ఆదేశించారు. ఇక, పాఠశాలల పర్యవేక్షణపై దృష్టి సారిస్తూ.. ప్రతి ఎంఈఓ నెలకు కనీసం 16 పాఠశాలలను, ప్రతి కాంప్లెక్స్ హెచ్ఎం కనీసం 12 పాఠశాలలను తనిఖీ చేయాలని నిర్దేశించారు. పాఠశాలల మౌలిక సదుపాయాల పురోగతిని సమీక్షిస్తూ.. గండీడ్, మహబూబ్‌నగర్ అర్బన్, భూత్పూర్, సీసీ కుంట కేజీబీవీలు, పీఎం శ్రీ పాఠశాలల పెండింగ్ పనులను రాబోయే రెండు నుండి మూడు వారాల్లోగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులపై ప్రతిరోజూ నివేదికలు పంపాలని సూచించారు. అలాగే, పాఠశాలలకు చేరిన యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలను వెంటనే విద్యార్థులకు అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, ఏఎంఓ శ్రీనివాస్, సీఎంఓ సుధాకర్ రెడ్డి, జీఈసీఓ అప్రాఖాద్రీ, ప్లానింగ్ కోఆర్డినేటర్ ప్రశాంత్, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ ఎస్.ఓలు తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలల్లో ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియ పూర్తి కావాలి

### ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు

గద్వాల జూలై 01 (విజన్ ఆంధ్ర బ్యూరో)ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంను పూర్తిచేసి రైతులకు పూర్తిస్థాయిలో ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, ఆ దిశగా అధికారులు రెండు నెలల్లో ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జిల్లాలోని నెట్టెంపాడు, గట్టు ఎత్తిపోతల పథకాలతో పాటు మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించి ప్రైమరీ డిక్లరేషన్ పూర్తయి అవార్డు స్థాయిలో ఉన్న భూముల వివరాలను అడిగారు. అనంతరం వివిధ మండలాల వారీగా ఆయా గ్రామాల పరిధిలో చేయాల్సిన భూ సేకరణపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రెండు నెలల్లో ప్రాజెక్టుకు అవసరమైన పెండింగ్ భూసేకరణను పూర్తి చేయాలని ఆదేశించినందున అందుకు అనుగుణంగా అధికారులు ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. భూ సేకరణ పై ప్రతి వారం సమీక్ష సమావేశాలు తప్పకుండా నిర్వహిస్తామని, అధికారులు ఎప్పటికప్పుడు



పురోగతి సాధిస్తూ కావాల్సిన భూసేకరణ లక్ష్యాలను సాధ్యమైనంత తొందరగా చేరుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ రెవిన్యూ, ఇరిగేషన్, సర్వే అధికారులు సమన్వయ సమావేశం నిర్వహించుకుని భూసేకరణ విషయంలో పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. ఆయా శాఖల అధికారులు ప్రత్యేక టీములుగా ఏర్పడి రోజువారి లక్ష్యాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పనిచేయాలన్నారు. భూ సేకరణ వేగవంతం కావడానికి అవసరమైతే అదనపు సర్వేయర్లను నియమిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, సర్వే ఏడి నూకరాజు, ఇరిగేషన్ ఈఈలు సంజీవ్ ప్రసాద్, శ్రీనివాసులు, ఆయా మండలాల తహసిల్దార్లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సాదా బైనామా దరఖాస్తుల పై నిర్లక్ష్యం వద్దు ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ జిల్లా (విజన్ ఆంధ్ర) బుధవారం 1:మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ , నర్సాపూర్ తూప్రాన్ ఆర్డీవోలు అన్ని మండలాల తహసీల్దార్లతో భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి దరఖాస్తులు, రెవిన్యూ పాలనపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. డివిజన్లు, మండలాల వారీగా భూ భారతి, సాదా బైనామా దరఖాస్తుల వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని . పట్టాదారు పాస్ పుస్తకాలు, నమోదైన వివరాలు, వారసత్వ హక్కుల నమోదు, సర్వే నంబర్ల వారిగా భూ వివరాల ధృవీకరణ తదితర నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. భూ భారతి కార్యక్రమం అమలు పురోగతి, భూ రికార్డుల పరిశీలన, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రభుత్వ అవసరాలకు, అభివృద్ధి పనులకు సంబంధించిన భూ సేకరణలో నిబంధనలు పాటిస్తూ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. సాదా బైనామా దరఖాస్తులను జాప్యం చేయకుండా క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత పత్రాలు, ఆధారాలు, గ్రామ పత్రాలు ఆధారంగా పరిష్కరించాలన్నారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు

ఈ కార్యక్రమంలో సంబంధిత తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ మోడల్ స్కూల్లో స్పాట్ అడ్మిషన్స్

### ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పడిగెల దశరథ్ వెల్లడి



నిజామాబాద్ జూలై01:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ జిల్లాలోని డిచ్ పల్లి లో గల తెలంగాణ మోడల్ స్కూల్ లో స్పాట్ అడ్మిషన్లను నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ దశరథ్ వెల్లడించారు. తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల డిచ్ పల్లి 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ పడిగెల దశరథ్ తెలిపారు. ఈనెల 6,7 వ తేదీలలో జరిగే స్పాట్ అడ్మిషన్స్ కు అర్హులైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి అవసరమైన ధ్రువపత్రాలతో హాజరై స్పాట్ అడ్మిషన్ పొందవచ్చని దశరథ్ సూచించారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు.

# పేదలు ప్రభుత్వాసుపత్రి సేవలను వినియోగించుకోవాలి

### ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి అప్పుల పాలు కావద్దు

### సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ జులై01:( విజన్ ఆంధ్ర)పేదలు ప్రభుత్వాసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని, అనవసరంగా ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి అప్పులపాలు కావద్దని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా సూచించారు. నగరంలోని సుభాష్ నగర్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎంఆర్ఎఫ్ నిధులను కేవలం 20 శాతం మాత్రమే చెల్లిస్తున్నారని, వీటిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర ఏళ్లు గడిచినా.. ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు. కొత్త పెన్షన్లు లేవని, ఆరోగ్య శ్రీ బిల్లులు సరిగా రావడం లేదని మండిపడ్డారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదన్నారు. రూ.500 గ్యాస్ సబ్సిడీ, ఉద్యోగులకు పదవీ విరమణ బెనిఫిట్స్ ఏదీ అమలు కావడం లేదని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలన్నీ సక్రమంగా



అమలవుతున్నాయని చెప్పారు. ఆరోగ్య సమస్యలు ఉన్న పేదలు తమ కార్యాలయంలో సంప్రదిస్తే ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేస్తామన్నారు. ఉత్తమ చికిత్స అందేలా చూస్తామన్నారు. అలాగే హైదరాబాద్ లోని బీబీనగర్ లో గల ఏయిమ్స్ లో అత్యాధునిక వైద్య సేవలు ఉన్నాయని గుర్తు చేశారు. అలాగే నిమ్స్ లో చికిత్స పొందే వారికి తన ద్వారా ఎల్ఓసి అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ ఫ్లోర్ లీడర్ ప్రమోద్, కార్పొరేటర్ లు నాగోల్ల లక్ష్మీనారాయణ, మఠం పవన్, బంటు ప్రీతి ప్రవీణ్, విజయ మల్లేష్ యాదవ్, జ్యోతి మురళి, కల్పే అర్చనా చిరంజీవి, సీనియర్ నాయకులు మాస్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 71 వ బ్యాంక్ డే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన సిబ్బంది

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 01,(విజన్ ఆంధ్ర)స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బి ఐ ) 71వ బ్యాంక్ డే సందర్భంగా మంగళవారం మంచిర్యాల ఆర్ బి వో పరిధిలో అధికారులు, సిబ్బంది మంచిర్యాల పట్టణంలోని ఎస్ బి ఐ బ్రాంచ్ లో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రీజినల్ మేనేజర్ రితీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 71 వ "బ్యాంక్ డే సందర్భంగ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్ బి వో మంచిర్యాల హెచ్ ఆర్ రామకృష్ణసీఎం. సంజయ్ కుమార్, యూనియన్ రీజినల్ సెక్రటరీ కె. శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిడ్జిల్ రుణం తీర్చుకునేందుకే జూలై 4న సీఎం పర్యటన, ఎమ్మెల్యే అనిరుధ్

- 20 ఏళ్ల తర్వాత మిడ్జిల్ గడ్డపై సీఎం రేవంత్
- ఉమ్మడి మిడ్జిల్-ఉర్కొండకు భారీ ప్రాజెక్టుల వరం
- సభ వేదికగా కీలక అభివృద్ధి ప్రకటనలు
- జనం పోటెత్తి సభ జయప్రదం చేయాలి: ఎమ్మెల్యే
- మిడ్జిల్ చరిత్రలో జూలై 4 నిలిచిపోతుంది



జడ్చర్ల / మిడ్జిల్ / జూలై 01, (విజన్ ఆంధ్ర):జడ్పీటీసీగా రేవంత్ రెడ్డి రాజకీయ జీవితం మొదలైన మిడ్జిల్ మండలంలోనే ఈ నెల 4న ముఖ్యమంత్రిగా తిరిగి అడుగుపెట్టనున్నారు. రెండు దశాబ్దాల క్రితం ఇదే జూలైలో సాధారణ కార్యకర్తగా మొదలైన ఆయన ప్రయాణానికి మిడ్జిల్ ప్రజలే పునాది అని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి గుర్తుచేశారు. తన ఎదుగుదల వెనుక మిడ్జిల్ మండల ఆదరణ ఉందని సీఎం పలుమార్లు చెప్పుకున్నారని ఎమ్మెల్యే తెలిపారు. అందుకే కృతజ్ఞతగా మిడ్జిల్‌కు వస్తున్నారని, ఈ పర్యటనను మండల ప్రజలకు రుణం తీర్చుకునే వేదికగా మార్చుకుంటారని అనిరుధ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి మిడ్జిల్ - ఉర్కొండ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భారీ నిధులు విడుదల చేసే అవకాశం ఉందన్నారు. పెండింగ్ పనులకు శాశ్వత పరిష్కారం చూపే కీలక ప్రకటనలు ఉండొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. జూలై 4తో సీఎంగా రేవంత్ రెడ్డి రాజకీయ ప్రయాణానికి 20 ఏళ్లు పూర్తవుతున్నందున మిడ్జిల్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే వివరించారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించే కొత్త పరిశ్రమలపై సీఎం దృష్టి పెట్టే అవకాశం ఉందన్నారు. మిడ్జిల్ మట్టి నుంచి ఎదిగిన నాయకుడు తిరిగి ఇక్కడికే రావడం ఈ ప్రాంతానికి గర్వకారణమని, అందుకే ప్రతి గ్రామం నుంచి ప్రజలు తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని అనిరుధ్ పిలుపునిచ్చారు. సభ ఏర్పాట్లను కాంగ్రెస్ శ్రేణులు పక్కాగా పూర్తి చేయాలని సూచించారు.

# సామూహిక రోగనిరోధక శక్తి (టీకాలువల్లే సాధ్యం

### టీకా నివారణ వ్యాధుల (VPD) ముందస్తు నివారణపై సమావేశం

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్

మెదక్ జిల్లా (విజన్ ఆంధ్ర) బుధవారం1: జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఛాంబర్ లో టీకా నివారణ వ్యాధుల (ఖూణ) ముందస్తు నివారణపై ప్రభుత్వ , ప్రైవేట్ విన్న పిల్లల వైద్యులు, ఫిజీషియన్స్ , చర్మవ్యాధి నిపుణులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్, జిల్లా వ్యాధుల నిఘా అధికారి డా. నవ్య, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. జయశ్రీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ టీకాల ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చు. అని వ్యక్తిగత రోగ నిరోధకశక్తితో పాటు జనాభాలో అధిక శాతం మందికి టీకాలు వేసినప్పుడుసామూహిక రోగనిరోధక శక్తి (హర్డ్ ఇమ్యూనిటీ ) పెరగడం వల్ల వ్యాధులు నియంత్రణలో వుంటాయని, తెలిపారు. టీకాలు వేసుకోని వారికి వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశం వున్నందున వారికి కూడా తక్షణమే టీకాలు వేయాలని తద్వారా వ్యాధులు ఒకరి నుండి ఒకరికి సోకకుండా నివారించవచ్చని, టీకాలు ప్రభావవంతంగా , సురక్షితంగా ఆరోగ్యాన్ని కాపాడుతాయని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చిన్న పిల్లలకు వెంటనే టీకాలు వేసి వారిని కాపాడాలని, వర్షాకాలంలో ముఖ్యంగా పిల్లలకు అంటు వ్యాధులు, వైరల్ జ్వరాలు, చర్మవ్యాధులు వచ్చే అవకాశం వున్నందున క్రమం తప్పకుండా టీకాలు సిఫారస్ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.గణేశ్వర్ తెలిపారు .ప్రోగ్రాం ఆఫీసర్ డా.నవ్య



మాట్లాడుతూ ఎవరికైనా ఏ.ఎఫ్.పి (తీవ్రమైన ఫ్లాసిడ్ పక్షవాతం), ఎం.ఆర్ (మీజిల్స్, రుబెల్లా), డి.పి.టి (డిఫ్తీరియా, పెర్టుసిస్, నియోనాటల్ టెటానస్) మొదలైన వ్యాధులకు సంభందించిన లక్షణాలు కనిపించినచో టీకాల ద్వారా నివారించే కేసులను సకాలంలో చిన్న పిల్లల వైద్యులు, చర్మ వ్యాధి నిపుణులు, ఫిజీషియన్స్ గుర్తించి జిల్లా అధికారికి వెంటనే రిపోర్టులను పంపించాలని, తెలిపారు. జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాజయశ్రీ మాట్లాడుతూ జిల్లాలో ఏదైనా ఏ.ఈ.ఎఫ్.ఐ ( అడ్వర్స్ ఈవెంట్ ఫాలోయింగ్ ఇమ్యునైజేషన్)సంభవించినట్లయితే వెంటనే జిల్లా అధికారులకు తెలియజేయాలని,అనుమానిత ఏ.ఎఫ్.పి( అక్యూట్ ఫ్లాసిడ్ ప్యారాలసిస్) కేసులు, డి.పి.టి కేసులను గుర్తించినప్పుడు వెంటనే రిపోర్ట్ చేయాలని , ప్రతి సోమవారం ౧002 ఫారంను క్రమం తప్పకుండా పంపించాలని, ప్రైవేట్ ఆసుపత్రులను జిల్లా అధికారులు పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎపిడేమాలజిస్ట్ నవ్యప్రియ , ఐ.డి.ఎస్.పి. సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హత ఉన్న జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డు ఇవ్వాలి

### డిపిఆర్ఓ ను కోరిన డబ్ల్యూ జే ఐ సంఘం నాయకులు



మహబూబ్నగర్ అర్బన్ జులై 01 (విజన్ ఆంధ్ర ): మహబూబ్నగర్ జిల్లాలో పనిచేస్తున్న అర్హత గల జర్నలిస్టులందరికీ ప్రెస్ అక్రిడేషన్ కార్డులు విధిగా ఇవ్వాలని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జిల్లా నాయకులు డిపిఆర్ఓ శ్రీనివాస్ నుకోరారు. వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జిల్లా అడక్ కమిటీ కన్వీనర్ కే రవీందర్ నాయకత్వంలో పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఈ మేరకు విన్నవించారు.. ఈ సందర్భంగా ఆయన కు బొకే అందజేశారు. నిబంధనలకు అనుగుణంగా నిజంగా మీడియాలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులను ప్రత్యేకంగా గుర్తించి వారికి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఎలాంటి వివాదం లేకుండా అర్హులందరికీ అక్రిడిటేషన్ కార్డులువచ్చేలా చూస్తానని డిపిఆర్ఓ శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఇప్పటివరకు దాదాపు 90 శాతం కార్డులుజారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంకా ఏవైనా అక్రిడిటేషన్ కార్డులు పెండింగ్లో ఉన్న వాటిని కమిటీ సభ్యుల సహకారంతో పరిష్కారం కోసం సంఘాలు, పత్రిక రిపోర్టర్లు, యాజమాన్యాలతో చర్చించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర నాయకుడు మహమ్మద్ రఫీ, జిల్లా నాయకులు కృష్ణ మనోహర్ గౌడ్, అనిల్ కుమార్ ఆరోగిద్ద, రాఘవేందర్, మిట్టమీద బాలరాజు, మేకల గోపాల్, అశోక్, సీనియర్ జర్నలిస్టులు ఎస్ఎస్ జంగి, ఖాజా మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి పారుదల ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

### ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు

వనపర్తి జిల్లా బ్యూరో జులై 01 (విజన్ ఆంధ్ర ):సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ పనుల్ని వేగవంతంగా కొనసాగించాలని, సర్వే పూర్తయిన వాటికి నోటిఫికేషన్ జారీ చేసే ప్రక్రియ ప్రారంభించాలని ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్




కాన్ఫరెన్స్ హాలులో ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి నీటిపారుదల శాఖ, సర్వే శాఖ, ఎస్డీసీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి భూసేకరణ పనుల పురోగతిపై చర్చించారు. ఆర్ అండ్ ఆర్ కమీషనర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ పనుల్ని వేగవంతంగా కొనసాగించాలని, సర్వే పూర్తయిన వాటికి నోటిఫికేషన్ జారీ చేసే ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. ఘనపూర్ బ్రాంచ్ కెనాల్, బుద్ధారం లెఫ్ట్ కెనాల్, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ (కేఎల్ఐ) డి-1, డి-5, డి-8 కాలువలు తదితర ప్రాంతాల్లో ఇప్పటికే పెగ్ మార్కింగ్, సర్వే పూర్తయిన 269 ఎకరాల భూములకు వెంటనే సబ్ డివిజన్ రిపోర్ట్ (ఎస్ డి ఆర్ ) పూర్తి చేసి రెండు రోజుల్లో సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా, ఎస్ డి ఆర్ పూర్తి అయిన వెంటనే ఆయా భూములకు జులై 10 లోపు ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేయాలని ఆదేశించారు. పెగ్ మార్కింగ్ పూర్తి కానీ భూములకు సైతం వెంటనే పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ ప్రక్రియలు నిర్దేశిత సమయం ప్రకారం అమలు చేస్తే భూసేకరణ పనులు వేగవంతమై ప్రాజెక్టుల పురోగతి మరింత మెరుగుపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, నీటిపారుదల శాఖ సూపరిండెంట్ ఇంజనీర్, సర్వే శాఖ ఏ డి శ్రీనివాసులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎన్యుమరేషన్ పత్రాలను పూరించి ఇస్తేనే ఎలక్ట్రోరోల్లో ఓటరుగా నమోదువిద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

### –జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





గద్వాల జూలై 01 (విజన్ ఆంధ్ర బ్యూరో)అర్హులైన ప్రతి ఒక్కరూ ఎన్యుమరేషన్ పత్రాలను పూరించి ఇస్తేనే ఎలక్ట్రోరోల్లో ఓటరుగా నమోదు కాబడతారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం గద్వాల మండలంలోని తుర్కోనిపల్లి గ్రామం, పోలింగ్ స్టేషన్ 272 పరిధిలో బూత్ లెవెల్ అధికారులు ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) లో భాగంగా మొదట నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పలు ఇండ్లకు వెళ్లి ఓటర్లతో మాట్లాడారు. ఓటర్లు ఎన్యుమరేషన్ పత్రాలను పూరించేందుకు బిఎల్ఎలు, వాలంటీర్లు సహకరించాలని కోరారు. పలువురికి కలెక్టర్ ఎన్నిమరేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజనము, రాత, పాఠ్య పుస్తకాల పంపిణీ, తదితర అంశాలపై మాట్లాడారు. పలువురు విద్యార్థులతో బోర్డుపై పాఠ్యాంశాలను రాయించి వారి అభ్యసన సామర్థ్యంను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిరోజు పాఠశాలకు వచ్చి బాగా చదువుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.
ఈ పర్యటనలో గద్వాల తహసిల్దార్ హరికృష్ణ, సూపర్వైజర్ శ్రీనివాసులు, బిఎల్ఓ లక్ష్మి, జిపిఓ ఆనంద్, బీఎల్ఏ లు, తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని పర్యటన

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు కలెక్టర్, ఎస్పీ ఘన స్వాగతం




నాగర్ కర్నూల్ జిల్లా (విజన్ ఆంధ్ర) జూలై 01 బుధవారం : తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్న ఆమెకు జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ జిల్లా కలెక్టర్, ఎస్పీతో సమావేశమయ్యారు. జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటేన్సివ్ రివిజన్ సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న వివిధ కార్యక్రమాలు, పరిపాలనా అంశాలపై జిల్లా కలెక్టర్, ఎస్పీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు. ఓటరు జాబితాల నవీకరణ, కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించే దిశగా చేపడుతున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహిస్తూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించినట్లు తెలిసింది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ అమలు తీరు, బూత్ స్థాయి అధికారుల పనితీరు, ప్రజల నుంచి అందుతున్న దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ప్రక్రియల గురించి రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు. అలాగే ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లాలో తీసుకుంటున్న పరిపాలనా చర్యలను కూడా కలెక్టర్ వివరించారు.

## విజన్ ఆంధ్ర కథనానికి స్పందన



రాజోలి,జులై01 (విజన్ ఆంధ్ర) : రాజోలి మండల పరిధిలోని పెద్ద ధన్వాడ గ్రామంలో అక్రమ ఇసుక డంపుల పై ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక దందా అనే కథనానికి రాజోలి మండల తహశీల్దార్ స్పందించి అక్రమ ఇసుక డంపులను సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను విస్మరించి అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుపుతున్న వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విజన్ ఆంధ్ర పత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందిస్తూ రాజోలి మండల పరిధిలోని పెద్ద ధన్వాడ గ్రామంలోని డంపులను పరిశీలించి 24 ట్రాక్టర్ ల ఇసుకను సీజ్ చేయడం జరిగిందని అన్నారు.

## వనపర్తి జిల్లా కేంద్ర అభివృద్ధికి మరో కీలక అడుగు

### ఐటీ టవర్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తి జిల్లా బ్యూరో జులై 01 (విజన్ ఆంధ్ర ):వనపర్తి జిల్లా కేంద్రంలో రూ. 22 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆధునిక ఇంటిగ్రేటెడ్ టవర్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి పట్టణాన్ని ఆధునిక నగరంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. వనపర్తి జిల్లాను సాంకేతిక రంగంలో ముందంజలో నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందన్నారు. ఐటి టవర్ నిర్మాణం తో జిల్లా యువతకు స్థానికంగానే ఐటీ రంగంలో ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గి, యువత తమ స్వస్థలంలోనే ఉద్యోగాలు పొందే అవకాశం కలుగుతుందన్నారు. సాఫ్ట్‌వేర్ కంపెనీలు, స్టార్టప్ సంస్థలు వనపర్తికి రావడానికి ఈ టవర్ కీలక వేదికగా మారనుందని పేర్కొన్నారు. అత్యాధునిక సదుపాయాలతో నిర్మించబడనున్న ఈ ఐటి టవర్ ద్వారా డిజిటల్ సేవలు మరింత విస్తరించడంతో పాటు కొత్త పెట్టుబడులు జిల్లాకు ఆకర్షితమవుతాయని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని వనపర్తిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు. ఐటి టవర్ నిర్మాణానికి 22 కోట్ల మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఐటీ శాఖ మాత్యులు శ్రీధర్ బాబు కి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కదిరే రాములు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బ్రహ్మచారి, బి కృష్ణ, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, డైరెక్టర్లు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లాఠీచార్జ్‌కు నిరసనగా ఏబీవీపీ ఆందోళన..

### స్కాలర్‌షిప్‌ల విడుదలకు డిమాండ్

రాజన్న సిరిసిల్ల, జూలై 1 (విజన్ ఆంధ్ర):పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సిరిసిల్లలోని చేనేత విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా హాస్టల్స్ కన్వీనర్ పూజ్యం కార్తీక్ మాట్లాడుతూ, రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. స్కాలర్‌షిప్‌ల విడుదల కోసం శాంతియుతంగా ఆందోళన చేపట్టిన ఏబీవీపీ కార్యకర్తలపై లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు. ప్రభుత్వ హాస్టళ్లు, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కొరత ఉందని, విద్యార్థులకు పడకలు, పుస్తకాలు, నాణ్యమైన ఆహారం వంటి కనీస సౌకర్యాలు అందడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే ఈ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మంద వంశీకృష్ణ, సిరిసిల్ల టౌన్ సెక్రటరీ రుద్రవీణ ధనుష్, ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణానికి రైతులు సహకరించాలి

### తనగల గ్రామ రైతులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల జూలై 1 (విజన్ ఆంధ్ర బ్యూరో)పంటలు సమృద్ధిగా పండేందుకు సాగునీరు అవసరమని, అందుకే ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తుందని, ఈ విషయంలో రైతులు సహకరించాల్సిందిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణానికి భూసేకరణ కోసం వడ్డేపల్లి మండలం తనగల గ్రామస్తులతో జిల్లా స్థాయి చర్చల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులు, ప్రాజెక్టులు, తదితర అభివృద్ధి జరిగేందుకు భూసేకరణ తప్పదని ఈ విషయాన్ని రైతులు అర్థం చేసుకుని తమ భూములను ఇచ్చేందుకు ముందుకు రావాలన్నారు. మొదట తనగల గ్రామంలోని భవనాలు, చెట్లు, తదితర బౌండరీ సర్వే చేసేందుకు గ్రామస్తులు సహకరించాలన్నారు. ఆర్డీఎస్ పరిధిలోని తుంగభద్ర నది నీటిని అలంపూర్ నియోజకవర్గ ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవడానికి తుమ్మిళ్ల ఫేజ్ 1 ఎత్తిపోతల పథకంలో భాగంగా మలమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకు కావలసిన 567 ఎకరాల భూసేకరణకు ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చినందున ఇప్పటికే గ్రామసభలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా రైతులు భూ సేకరణ విషయంలో తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం పలువురు రైతులు మాట్లాడుతూ తాము వ్యవసాయం చేస్తూ జీవనోపాధి సాగిస్తున్నామని భూములు కోల్పోతే బ్రతుకుతెరువు కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లమ్మ కుంట రిజర్వాయర్ కు భూములు ఇస్తే తమకు ప్రభుత్వ ఉద్యోగాలు, కోల్పోయిన భూమికి సమానంగా భూములను ఇవ్వాలని పలువురు రైతులు కోరారు. మరికొందరు రైతులు ప్రస్తుతం ఆ భూమి విలువ ఆధారంగా ప్రభుత్వం పరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. రైతుల అభిప్రాయాలను తెలుసుకున్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల విజ్ఞప్తులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. మరికొన్ని సమావేశాలు కూడా రైతులతో నిర్వహిస్తామని రైతులెవ్వరు అధైర్య పడకుండా సానుకూలంగా స్పందించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, వడ్డేపల్లి తహసిల్దార్ శివకుమార్, తనగల గ్రామ సర్పంచ్ వెంకటేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన

### –జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు



గద్వాల జూలై 01 (విజన్ ఆంధ్ర బ్యూరో)విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని మౌలిక వసతులు కల్పించి,వారి సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులను ఆదేశించారు. బుధవారం గద్వాల పట్టణంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న విద్యా సదుపాయాలు,తరగతి గదులు, వసతి గృహాలు,తాగునీటి సౌకర్యం,మరుగుదొడ్లు,పరిశుభ్రత, భద్రతా ఏర్పాట్లు, ఇతర మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందుబాటులో ఉండేలా నిరంతరం చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం పాఠశాల వంటశాలను సందర్శించి,ఆహార తయారీ విధానం,పరిశుభ్రత ప్రమాణాలు,నిల్వ చేసిన ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన,పోషకాహారం అందించాలని, వంటశాలలో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, విద్యా ప్రమాణాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాఠశాల సిబ్బందికి ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. ఈ తనిఖీలో పాఠశాల ప్రిన్సిపాల్ భవాని,అధ్యాపకులు,వార్డెన్లు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ విజయవంతం

### –జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్, జూలై 01 (విజన్ ఆంధ్ర): ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను జిల్లాలో అత్యంత పారదర్శకంగా, విజయవంతంగా పూర్తి చేయడానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి స్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదయ్యేలా చూడాలని, అలాగే జాబితాలో తప్పుల సవరణ, మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి అంశాల్లో రాజకీయ పార్టీలు క్రియాశీలక పాత్ర పోషించాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, వైస్ చైర్మన్ రోహిత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలంద ప్రియ, పట్టణ తహసిల్దార్ శ్రీనివాస్ లతో పాటు వివిధ రాజకీయ పార్టీల ముఖ్య ప్రతినిధులు, ఎన్నికల విభాగపు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలుజిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్, జూలై 01 (విజన్ ఆంధ్ర): శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా, జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా, జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణం భంగం కాకుండా, సవ్యంగా కొనసాగించడానికి జూలై 1 నుంచి 31 వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ అక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేస్తూ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ అక్ట్ – 1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డీఎస్పీ లేదా ఆ పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమి గుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించరాదని, సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డు కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, దురుద్దేశంతో నేరాలను ఉసిగొలిపేటువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది దారి తీసే ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి పూర్తిగా నిషేధించబడ్డాయని తెలిపారు. అధిక శబ్దం వచ్చే స్పీకర్లు, డీజేలు వంటివి వాటికి అనుమతులు లేవని తెలిపారు. ప్రచార రథాలు, మైకులు, తదితర అధిక శబ్దం పరికరాలు నిషేధించబడ్డాయని సూచించారు. చట్ట ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ అక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులను పొందాలని సూచించారు. నిబంధనలను అతిక్రమించి ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## రాజీ చెయ్యదగ్గ కేసులలో కక్షిదారులు స్పెషల్ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

### న్యాయవాదులతో సమీక్ష సమావేశం నిర్వహించిన న్యాయమూర్తి.. ఎం. హేమలత

మెదక్ నర్సాపూర్, జులై 01,(విజన్ ఆంధ్రన్యూస్):జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో స్పెషల్ లోక్ అదాలత్ ను ఏర్పాటు చేయడం కోసం న్యాయవాదులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి న్యాయమూర్తి ఎం. హేమలత, జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ వీరు పాల్గొని న్యాయవాదులతో మాట్లాడుతూ.. రాజీ చెయ్య తగ్గ కేసులలో కక్షిదారులకు సంపూర్ణ సహకరణ అందించి రాజీ కుదుర్చుకోవడానికి సంపూర్ణ సహకారాన్నిఅందించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు క్షణికావేశంలో ఆవేశంలో చిన్న చిన్న తగాదాలు పడి, ఇరువురి మధ్యల కేసులు నమోదై కోర్టు తిరుగుతూ వారి మధ్యల ఉన్నటువంటి స్నేహభావం దెబ్బతిని పంతాలకు పోయి ఇబ్బందులు పడే కంటే, ఇరువురు క్షమించే గుణంతో రాజీ కుదుర్చుకొని కలిసిమెలిసి ఉండడం కోసం సత్వరంగా లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకోవచ్చు అన్నారు. అదేవిధంగా ఎన్ ఐ యాక్ట్ కేసులను కూడా ఇరువర్గాలు రాజీ కుదుర్చుకొని సత్వరంగా కేసును పరిష్కరించుకోవచ్చు అన్నారు. జూలై 18 వ తారీకు వరకు నిర్వహించే స్పెషల్ లోక్ అదాలకును కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఏ. ఆనంద్ కుమార్, ఏపీపీ ఆర్. రాఘవేందర్, ఏ.జి.పి. డి.శ్రీధర్ రెడ్డి, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్ శాస్త్రుల మధు శ్రీ శర్మ, లీగల్ సర్వీస్ న్యాయవాది కత్రోత్ రాజు నాయక్,




సీనియర్ న్యాయవాదులు ఎం.డి.కాజా మైనది, ఏ.శ్రీనివాస్, కే.ప్రకాష్, వి.ప్రభు, న్యాయవాదులు కె.నాగరాజు, జాత్రోత్ రవి నాయక్, ఎం.ఏ.బేగ్, లీగల్ సర్వీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండాలి

### –జిల్లా అదనపు కలెక్టర్ బి. నర్సింగ్ రావు



గద్వాల జులై 01(విజన్ ఆంధ్ర బ్యూరో)రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ బి. నర్సింగ్ రావు అధికారులను ఆదేశించారు. బుధవారం గద్వాల పట్టణంలోని న్యూ గంజ్ రోడ్‌లో ఉన్న తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ (ఆగ్రోస్) రైతు సేవా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు అందుబాటులో ఉన్న ఎరువులు, విత్తనాలు,ఇతర వ్యవసాయ ఉత్పత్తుల నిల్వలను పరిశీలించిన అదనపు కలెక్టర్,ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు ఎలాంటి కొరత లేకుండా సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కేంద్రంలోని స్టాక్ రిజిస్టర్లు,నిల్వల వివరాలు, పంపిణీ విధానాన్ని పరిశీలించి ,ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకతతో సేవలు అందించాలని సూచించారు. నిల్వలు,పంపిణీ వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వీరప్ప, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శేరిలింగంపల్లి టీయూడబ్ల్యూజే హెచ్- 143 ప్రెసిడెంట్ ఉప్పరి రమేష్ సాగర్ జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి. జూలై 1 : (విజన్ ఆంధ్ర) తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఉప్పరి రమేష్ సాగర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరూ రమేష్ సాగర్ అన్నను శాలువాలతో, పూల బొకేలతో సన్మానించారు.. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆ దేవుడి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ప్రెసిడెంట్ రమేష్ సాగర్ పైన ఉండాలని మీడియా మిత్రులందరూ కోరారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ రమేష్ సాగర్ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు... ఎల్లవేళలా శేరిలింగంపల్లి లో మీడియా మిత్రులందరికీ ఏ సమయంలోనైనా అందరికీ అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. ఈ జన్మదిన వేడుకల్లో శేరిలింగంపల్లి ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, జూలై 1,(విజన్ ఆంధ్ర): మల్కాజిగిరిలో పలు ప్రాంతాల్లో బుధవారం నిర్వహించిన వివిధ కార్యక్రమాలలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిపాల్గొన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లచే కేక్ కట్ చేయించి సన్మానించారు. అనంతరం ఓల్డ్ మల్కాజిగిరిలో ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. సర్ కార్యక్రమం అమలు గురించి పూర్తి వివరాలను ఆయనకుబిఎల్ ఓ, బిఎల్ ఏ లను వివరించారు. ఓల్డ్ మల్కాజిగిరిలోని శ్రీ విష్ణు దేవాలయం ప్రస్తుతము దేవాదాయ శాఖ వారి ఆధీనంలో ఉన్నందున, ఈ దేవాలయాన్ని పరిరక్షిం చాలని, దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న ఈ దేవాలయాన్ని మల్కాజిగిరి మున్నూరు కాపు సంఘానికి అప్పగించాలని వారు, ఎమ్మెల్యేను కోరారు. అనంతరం బాలసరస్వతి నగర్ లో శ్రీధర్ ఎంక్లేవ్ అష్ట భుజిదేవి ఆలయం వద్ద యుజీడి పైప్ లైన్ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పరశురాంరెడ్డి, వెంకన్న, శ్రీనివాస్ గౌడ్, సతీష్, రాములు,చిన్నయాదవ్,ఉపేందర్,శ్రీనివాస్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్, ఇస్మాయి ల్, రామకృష్ణ,సుధాకర్, కోటేష్,సంకురి సాయి, శ్రీకాంత్, బాలసరస్వతి నగర్ కాలనీవాసులు, మున్నూరు కాపు సంఘం సభ్యులు, శ్రీధర ఎంక్లావ్ వాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓరుగల్లు పీఠానికి నాలుగవ కాపరిగా దుగ్గింపుడి విజయపాల్ రెడ్డి..

### జులై 3న ఫాతిమా మాత బృహద్దేవాలయం ప్రాంగణంలో ఘనంగా పట్టాభిషేకం..
### హాజరుకానున్న పలువురు మత పెద్దలు..




హన్మకొండ జిల్లా ప్రతినిధి జూన్ 01 (విజన్ ఆంధ్ర) ఫాతిమా నగర్ లోని చర్చి కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో బిషప్ విజయపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ 1952లో నిర్మించబడిన ఎంతో విశిష్టత కలిగిన ఫాతిమా కేతిడ్రల్ చర్చికి నాలుగవ పీఠ కాపరిగా తాను ఎన్నికవ్వడం సంతోషంగా ఉందన్నారు, హైదరాబాద్ తర్వాత వరంగల్ మేత్రాసనం ప్రఖ్యాతిగాంచిందన్నారు, నేటి నుండి నాటివరకు వైభవంగా విరాజిల్లుతుందని తెలిపారు, వరంగల్ పీఠం తెలంగాణ ఆంధ్రాలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది అన్నారు, మరొక ఆకర్షణగా ఫాతిమా ఆవరణలో నిర్మించిన బిషబ్ హౌస్ కానుంది అన్నారు, తాను వరంగల్ పీఠ కాపరిగా ఎన్నికైనందుకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని డయాసిస్ లను కలుపుకొని ముందుకు వెళ్తామని, గత 14 నెలలుగా పాలన కాపరిగా వ్యవహరించి, నేడు బిషప్ గా ప్రజల ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు, ప్రజలందరికీ సేవ, విద్య వైద్య సదుపాయాలు

## హరీష్ రావుకు ఘన స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 01,(విజన్ ఆంధ్ర)మంచిర్యాల జిల్లా క్యాతన పల్లి లో జరిగే సింగరేణి పరిరక్షణ సదస్సు కు వెళ్తున్న మాజీ మంత్రి,సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, రాష్ట్ర నాయకులు విజిత్ కుమార్ శాలువాతో సత్కరించి, పూల మొక్కను అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం తినేటి విందులో పాల్గొన్నారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్, మాజీ విప్ కొప్పుల ఈశ్వర్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తదితరులు ఉన్నారు.

## జలమండలి అధికారులతో సమీక్ష సమావేశం జరిపిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి. జూలై 1: (విజన్ ఆంధ్ర) శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జలమండలి ఈడి సంతోష్ రెడ్డి ,జీ యమ్. కృష్ణ , జిఎం హరిశంకర్ మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ నార్నె శ్రీనివాస రావు ఉప్పలపాటి శ్రీకాంత్ మరియు జలమండలి అధికారులతో సమీక్షా సమావేశం జరిపిన పిఏసి చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచి నీటి వ్యవస్థ, డ్రైనేజీ వ్యవస్థ నిర్వహణ, పనితీరు పై అధికారులతో చర్చించి. ప్రజలకు మెరుగైన వసతులు కల్పించే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీల వాసుల నుండి వచ్చిన వినతి పత్రాలను పరిగణలోకి తీసుకొని అత్యవసర పనుల పై తక్షణమే స్పందించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రతి ఫిర్యాదు పై స్పందించాలని, ప్రజలకు జవాబుదారీతనంగా ఉండలని , ప్రజల నుండి వచ్చే ప్రతి అర్జీ పరిష్కారానికి కృషి చేయాలని,ప్రజలకు ఎల్లవేళలో అందుబాటులో అధికారులు ఉండలని తెలిపారు వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా నీటి సరఫరా లో అంతరాయం లేకుండా చూడలని, ప్రజలకు స్వచ్ఛమైన మంచి నీరు అందించాలని, కలుషితం కలుగకుండా చూడలని, స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సమగ్ర , సంతులిత అభివృద్ధి లో భాగంగా ప్రతి డివిజన్ల లో మౌళికవసతుల కల్పన కొరకై ప్రతి డివిజన్ లో అవసరమైన ప్రతిపాదనలు తీసుకోవడం జరిగినది అని,పనులు త్వరిత గతిన చేపట్టాలని, అత్యవసర పనుల ను గుర్తించి,ప్రథమ ప్రాధాన్యత గా పనులు గుర్తించి త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అదేవిధంగా అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, ప్రస్తుతం జరుగుతున్న పనుల పురోగతి పై సమీక్షా జరపడం జరిగినది. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మురుగు నీరు పొంగకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని, డ్రైనేజి వ్యవస్థ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని , ఎక్కడ పొంగి పొర్లకుండా చూడలని,పైప్ లు మిగిలిపోయిన చోట మార్చాలని అవసరమున్న చోట కొత్త ప్రతిపాదనలు తీసుకోవాలని, పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, కొత్తగా చేపట్టాల్సిన యు జి డి పైప్ లైన్ మరియు మంచి నీటి పైప్ లైన్ కొరకు ప్రతిపాదనలు తీసుకోవాలని, పనులు ప్రథమ ప్రాధాన్యత గుర్తిచి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని , విధులలో అలసత్వం ప్రదర్శించకూడదు అని , ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలని పిఏసి చైర్మన్ గాంధీ అధికారులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డీజీ ఎం. నారాయణ, డీజీఎం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ భద్రత పరిశోధనలకు కొత్త వేదిక..!

### – సీఎన్ఎల్యూగిగా ఇన్నోవేషన్ సంయుక్తంగా పరిశోధన కేంద్రం ఏర్పాటు..!



కాప్రా/ జూలై 1 (విజన్ ఆంధ్ర ప్రతినిధి):సైబర్ భద్రత, డేటా పరిరక్షణ, గోప్యత, కృత్రిమ మేధస్సు (ఏఐ) తదితర అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో పరిశోధనలు, విధానాల రూపకల్పన, నైపుణ్యాభివృద్ధికి తోడ్పడే లక్ష్యంతో చాణక్య నేషనల్ లా యూనివర్సిటీ (సీఎన్ఎల్యూ), హైదరాబాద్‌కు చెందిన గిగా ఇన్నోవేషన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ అండ్ డేటా ప్రొటెక్షన్ కంప్లయన్స్ రీసెర్చ్ యూనిట్ను మంగళవారం ప్రారంభించారు. భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అహ్సనుద్దీన్ అమానుల్లా పరిశోధన కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, సీఎన్ఎల్యూ ఛాన్సలర్ జస్టిస్ మీనాక్షి మదన్ రాయ్, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ నాని టాగియా, జస్టిస్ రాజేష్ కుమార్ వర్మ, బీహార్ అడ్వకేట్ జనరల్ సత్య దర్శి సంజయ్, సీఎన్ఎల్యూ వైస్ ఛాన్సలర్ డాక్టర్. ఫైజాన్ ముస్తఫా, గిగా ఇన్నోవేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తొగరు అభిషేక్ రెడ్డి, డైరెక్టర్ రావుల రామకాంత్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.పీ. సింగ్ తదితరులు పాల్గొన్నారు. దేశంలో పెరుగుతున్న సైబర్ ముప్పులను సమర్థంగా ఎదుర్కోవాలంటే న్యాయ, సాంకేతిక, పాలనా వ్యవస్థలు మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం ▪2023 అమలు, జాతీయ సైబర్ భద్రతా కార్యక్రమాలు, ఏఐ గవర్నెన్స్, డిజిటల్ పరిపాలనకు సంబంధించిన అంశాలపై కేంద్రం పరిశోధనలు చేపట్టనుంది. అలాగే డేటా పరిరక్షణ, సైబర్ చట్టాలు, కంప్లయన్స్, ప్రజా విధానాలపై ప్రత్యేక అధ్యయనాలు, ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలు, అంతర్జాతీయ భాగస్వాములతో సంయుక్త పరిశోధనలు, శిక్షణ కార్యక్రమాలు, సర్టిఫికెట్ కోర్సులు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సైబర్ భద్రత, డేటా పరిరక్షణ రంగాల్లో పరిశోధనలకు ప్రోత్సాహం అందించడంతో పాటు విధాన సూచనలు, నైపుణ్యాభివృద్ధికి ఈ కేంద్రం జాతీయ స్థాయిలో కీలక వేదికగా నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## చేనేత సహకార సంఘాల ఎన్నికలకు సర్వం సిద్ధం

### జిల్లాలోని 16 చేనేత సహకార సంఘాలకు 4,116 మంది ఓటర్లు




గద్వాల జూలై 01 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లాలోని 16 చేనేత సహకార సంఘాల ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లా చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ప్రతి సంఘ సభ్యుడు స్వేచ్ఛగా ఓటు వేయగల వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్నారు . చేనేత కార్మికుల సంక్షేమం సహకార సంఘాల బలోపేతం దృష్ట్యా ఈ ఎన్నికలు అత్యంత ప్రాధాన్యత కలిగినదిగా భావిస్తున్నారు. ఎన్నికల ప్రక్రియలో అభ్యర్థులు, సభ్యులు, కార్మికులు, సంబంధిత వర్గాలు ఎన్నికల అధికారులకు పూర్తిగా సహకరించాలని ఏడి కోరారు . జూలై 2 నుండి 4వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 5వ తేదీన పరిశీలన, 6వ తేదీన అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు జరగనుంది. జూలై 10న పోలింగ్ నిర్వహించి, అదే రోజు ఓట్ల లెక్కింపు పూర్తి చేసి ఫలితాలను ప్రకటించనున్నారు. జిల్లాలోని సంఘాల వారీగా ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి. హెచ్‌డబ్ల్యూసీఎస్ అల్లంపూర్ 107 మంది, హెచ్‌డబ్ల్యూసీఎస్ గద్వాల 671 మంది, ప్రియదర్శిని మహిళా చేనేత సహకార సంఘం, గద్వాల 251 మంది,రాజరాజేశ్వరి మిక్స్ ఫ్యాబ్రిక్స్ చేనేత సహకార సంఘం గద్వాల 226 మంది,మిక్స్ ఫ్యాబ్రిక్స్ చేనేత సహకార సంఘం, గొర్లఖాన్దొడ్డి 119 మంది,మిక్స్‌డ్ ఫ్యాబ్రిక్స్ చేనేత సహకార సంఘం, గట్టు 261 మంది,చేనేత సహకార సంఘం, మాచర్ల ▪ 441 మంది,చేనేత సహకార సంఘం, ఐజ 353 మంది,చేనేత సహకార సంఘం, రాజోలి 500 మంది,శ్రీ రాఘవేంద్ర సిల్క్ వీవర్స్ ఉత్పత్తి, సేల్స్ సంఘం, గద్వాల 158 మంది,దివ్య హ్యాండ్‌లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ, బూడిదిపాడు 132 మంది,చేనేత వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ, అరగిద్ద 328 మంది,రాఘవేంద్ర హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ, ఎక్లాస్‌పూర్ 385 మంది,సిల్క్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ, రాజోలి 61 మంది,హిమవర్ధిని చేనేత సహకార సంఘం, ఐజ 93 మంది,అనంతపూర్ పవర్‌లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ, అనంతపూర్ 30 మంది,మొత్తం 4,116 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల నిర్వహణలో చేనేత శాఖ అధికారులు తీసుకుంటున్న చర్యలను చేనేత కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు అభినందించారు. ఎన్నికల ప్రక్రియలో అన్ని వర్గాలు ఎన్నికల అధికారులకు సహకరించి, ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు విజయవంతం కావాలని చేనేత కార్మికులు కోరుతున్నారు. ప్రతి సభ్యుడు తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని సంఘాల అభివృద్ధికి తోడ్పడాలని ఆయా సంఘ సభ్యులు పిలుపునిచ్చారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి

### బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు
### జిల్లా ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్(IPS)నాగర్




కర్నూల్ జిల్లా (విజన్ ఆంధ్ర) జూన్ 01 బుధవారం : ఆపరేషన్ ముస్కాన్–౹××× వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ,కలెక్టర్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఆపరేషన్ ముస్కాన్–౹××× నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో జూలై 1 నుండి 31 వరకు నిర్వహించనున్న ఆపరేషన్ ముస్కాన్ –౹××× పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కోర్ట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమాకాంత్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ మాట్లాడుతూ 18 సంవత్సరపు పిల్లలను ఏ విధమైన పనిలో బాల కార్మికులుగా పనిచేయడం చట్ట విరుద్ధమని పిల్లలతో బలవంతంగా వెట్టిచాకిరి చేపిస్తున్న యజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, తల్లిదండ్రుల తాత్కాలిక ఆర్థిక ప్రయోజనాల కోసం బాలలను చదువు మాన్పించి పనులకు పంపిస్తే వారి భవిష్యత్తు నాశనం చేయవద్దని, పిల్లలకు చదువును దూరం చేసి బలవంతంగా పనికి పంపించే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నెలరోజుల పాటు ఆపరేషన్ ముస్కాన్ కొనసాగుతుందని ముఖ్యంగా ఇటుక బట్టీలు, రైస్ మిల్లులో, పరిశ్రమలు, వ్యవసాయ క్షేత్రాలు, హోటల్లో పనిచేస్తున్న బాల కార్మికులను వారి యజమాన్యాల నుంచి రక్షించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని. జిల్లాలో ఎవరైనా బాల కార్మికులుగా పనిచేస్తున్నట్టు కనిపిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 లేదా డయల్ 112 కు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ వెంకటేశ్వర్లు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ(జఔజ) సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు(చీ+ూ), జిల్లా ముస్కాన్ టీం సభ్యులు, విద్యాశాఖ అధికారులు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి, జిల్లా లేబర్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన

### జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు

గద్వాల జూలై 01 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి గౌరవ కె. కళ్యాణ్ చక్రవర్తి ని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ న్యాయమూర్తి కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, జోగులాంబ గద్వాల జిల్లాలో న్యాయ వ్యవస్థ, పోలీస్ శాఖల మధ్య సమన్వయంతో ప్రజలకు

సమర్థవంతమైన సేవలు అందించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ మర్యాదపూర్వక భేటీ ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

## ఆహార భద్రతా ప్రమాణాలను విధిగా అమలు చేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్, జూలై 01 (విజన్ ఆంధ్ర): ప్రతి ఆహార వ్యాపార సంస్థ విధిగా పరిశుభ్రత ప్రమాణాలను పాటించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశించారు. బుధవారం పట్టణంలోని స్థానిక రెస్టారెంట్ లో ఆహార వ్యాపారులకు అవగాహన కల్పించేందుకు సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో పరిశుభ్రత, నిబంధనలు, ఆహార భద్రతా, ధృవీకరణ (ఫాస్టక్) శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఆహార వ్యాపార సంస్థ నిర్వాహకులు విధిగా పరిశుభ్రత ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. ప్రజలందరికీ సురక్షితమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించడమే ధ్యేయంగా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న ఆహార భద్రత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ప్రతి వ్యాపారి తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే ఎఫ్.ఎస్.ఎస్.ఐ.ఐ. లైసెన్స్ కలిగి ఉండాలని, దాంతో పాటు ఫోస్టాక్ శిక్షణ ధృవీకరణ పత్రాన్ని సైతం పొంది ఉండాలని ఆయన సూచించారు. జిల్లాను సురక్షిత ఆహార కేంద్రంగా మార్చేందుకు వ్యాపారులందరూ యంత్రాంగానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఆహార భద్రతా అధికారి సునీత మాట్లాడుతూ, నిబంధనల అమలుపై వ్యాపారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర స్థాయిలో ఎఫ్.ఎస్.ఎస్.ఐ.ఐ పర్యవేక్షణ ఉంటుండగా, కేంద్ర ప్రభుత్వం ఈ ఫోస్టాక్ శిక్షణా కార్యక్రమాన్ని అమలు చేస్తోందని వివరించారు. వినియోగదారుల నమ్మకం, భద్రత దృష్ట్యా ప్రతి వ్యాపారి తమ కౌంటర్ల వద్ద ఎఫ్.ఎస్.ఎస్.ఐ.ఐ లైసెన్స్, ఫోస్టాక్ సర్టిఫికేట్లను అందరికీ స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించడం చట్టరీత్యా తప్పనిసరని ఆమె పేర్కొన్నారు. అనంతరం శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న స్థానిక వ్యాపారులకు సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. సంస్థ ప్రతినిధులు కో-ఆర్డినేటర్ టి.సింధు, స్టేట్ ఇంచార్జి ఎస్. బాలకిరణ్, జి.ఎం. కె.దీపు కుమార్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్‌లు అమరేందర్, సోహెల్, వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కడపలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



కడప,జూలై 01: (విజన్ ఆంధ్ర) ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి బుధవారం కడప నగర పరిధిలోని మరియాపురం1, మరియాపురం ▪2, ఏపీహెచ్‌బీ కాలనీ ▪1, ఏపీహెచ్‌బీ కాలనీ ▪2 స్వర్ణ వార్డు సచివాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్వోలు నిర్వహిస్తున్న కుటుంబ సభ్యుల ఓటరు వివరాల నమోదు, దరఖాస్తు ఫారాల పూరణ, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు ఎస్ఐఆర్ ప్రక్రియనువేగవంతంగా,పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నగర కమిషనర్ హెచ్.ఎస్.భావన, కడప ఆర్డీఓ మురళి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యమే ఉజ్వల భవిష్యత్తుకు పునాది

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్, జూలై 01 (విజన్ ఆంధ్ర): విద్యార్థులు నాణ్యమైన విద్యతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారానే ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోగలరని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం స్థానిక రెవెన్యూ గార్డెన్‌లో నిర్వహించిన 'ఆరోగ్య పాఠశాల' మూడో విడత జిల్లా స్థాయి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆరోగ్య పాఠశాల బుక్‌లెట్‌తో పాటు పోక్సో చట్టం ▪2012పై అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఆరోగ్యం మూలాధారమని పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఆరోగ్య పాఠశాల కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, సమతుల్య ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత, శారీరక వ్యాయామం, యోగా, క్రీడలు, జీవన నైపుణ్యాలపై నిరంతర అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో న్యూట్రీ గార్డెన్లు ఏర్పాటు చేసి తాజా ఆకుకూరలు, కూరగాయల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, ఎంపీడీఓలు, ఏపీఓలు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో అందుబాటులో ఉన్న నిధులను వినియోగించాలని ఆదేశించారు. అలాగే పాఠశాలల్లో కాంపౌండ్ వాల్స్, బోర్‌వెల్ రీఛార్జ్ వ్యవస్థలు, రూఫ్‌టాప్ రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేయాలని, మధ్యాహ్న భోజన పథకంలో పూర్తిస్థాయిలో ఎల్పీజీ వినియోగం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. యుక్తవయస్సులో విద్యార్థులకు ఎదురయ్యే శారీరక, మానసిక మార్పులపై శాస్త్రీయ అవగాహన కల్పించాలని, ముఖ్యంగా బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, రుతుక్రమ నిర్వహణ, పోషకాహారం, రక్తహీనత నివారణపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని తెలిపారు. విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిరక్షణ కోసం కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య, కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు యోగా, ఫిట్‌నెస్ కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతి పాఠశాలలో కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చేసి పోక్సో చట్టంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో నిర్దేశించిన లక్ష్యాలను 100 శాతం సాధించిన పాఠశాలలకు ప్రత్యేక అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డీఈఓ మాధవి, డీఐఈఓ గణేష్ జాదవ్, జడ్పీ సీఈఓ రవి, డిఆర్డీఓ రవీందర్, డిపిఓ రమేష్, డి ఎం అండ్ ఎచ్ఓ డా.సాధన, డబ్ల్యూఓ మిల్కా, ఆర్టీసీ డిఎం సాయన్న, ఆరోగ్య పాఠశాల కోఆర్డినేటర్ అజయ్, ఎంపీడిఓ లు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### ఆగివున్న ట్రక్కును ఢీకొన్న బస్సు

### మంటలు చెలరేగడంతో ఏడుగురు సజీవ దహనం

దౌసా,జూలై1: రాజస్థాన్‌లో బుధవారం తెల్లవారుజామున ఘోర రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. దౌసా జిల్లాలో ప్రయాణికులతో వెళు_న్న ఓ బస్సు, నిలిపి ఉంచిన ట్రక్కును బలంగా ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే వాహనాల్లో మంటలు చెలరేగడంతో ఘటనా స్థలంలోనే ఏడుగురు ప్రయాణికులు సజీవదహనమయ్యారు. స్థానిక సమాచారం ప్రకారం.. బస్సు వేగంగా వెళ్తూ రోడ్డు పక్కన ఉన్న ట్రక్కును వెనుక వైపు నుంచి వేగంగా ఢీకొట్టింది. ఢీకొట్టిన తీవ్రతకు క్షణాల వ్యవధిలోనే బస్సులో భారీగా మంటలు వ్యాపించాయి. ప్రయాణికులు నిద్రమత్తులో ఉండటంతో ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే మంటలు బస్సు మొత్తాన్ని చుట్టుముట్టాయి. ఏడుగురు ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. 22 మంది ప్రయాణికులు స్వల్ప గాయాలతో ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ÷ర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రమాదానికి అతివేగమే కారణమా లేక డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడం వల్ల జరిగిందా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఓటర్లకు సహకరించేందుకు వీలుగా హెల్ప్ డెస్క్ లు

### సద్వినియోగం చేసుకోవాలని కోరిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

### హెల్ప్ డెస్క్ కేంద్రం ఆకస్మిక తనిఖీ




నిజామాబాద్, జూలై 01 :( విజన్ ఆంధ్ర ) ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (ఎస్.ఐ.ఆర్)కు సంబంధించి ఓటర్లకు సహకరించేందుకు వీలుగా హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోని ఒక్కో సర్కిల్ వారీగా ఈ హెల్ప్ డెస్క్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయని, ఓటర్లు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటేశ్వర్ జోన్-4 కార్యాలయంలో కొనసాగుతున్న హెల్ప్ డెస్క్ కేంద్రాన్ని బుధవారం సాయంత్రం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్, వివరాల నమోదు విషయంలో ఓటర్లకు ఈ కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను స్వయంగా పరిశీలించారు. ఓటర్ల వివరాలను ఎలా చెక్ చేస్తున్నారు, ఏయే అంశాలను పరిశీలిస్తున్నారు తదితర వివరాలను హెల్ప్ డెస్క్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పారదర్శక ఓటరు జాబితా రూపకల్పనకై భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియకు ప్రతి ఓటరు సహకరించాలని సూచించారు. ఓటర్లు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం నింపి, నిర్ణీత గడువులోపు బూత్ లెవెల్ అధికారులకు అందించాలని సూచించారు. గడువు పొడిగింపు అంశం జిల్లా యంత్రాంగం పరిధిలో లేనందున, ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువు లోపు తప్పకుండా ఎన్యూమరేషన్ ఫారంను నింపి బీ.ఎల్.ఓలకు అందించాలని హితవు పలికారు. లేనిపక్షంలో ఆగస్టు 5వ తేదీన ప్రచురించబడే ముసాయిదా ఓటరు జాబితాలో పేరు కోల్పోతారని అన్నారు. ఓటర్ల వివరాల పరిశీలనలో ఇబ్బందులు ఉంటే హెల్ప్ డెస్క్ కేంద్రాలను సందర్శించాలని సూచించారు. బీ.ఎల్.ఓలతో పాటు ఏఈఆర్ఓ లు, ఈ.ఆర్.ఓలను కూడా సంప్రదించవచ్చని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 95శాతం ఎన్యూమరేషన్ ఫారంల పంపిణీ పూర్తయ్యిందని, నిజామాబాద్ నగరంలో 65 శాతం పూర్తయ్యిందని కలెక్టర్ తెలిపారు. జూలై 24వ తేదీ వరకు ఇంటింటి సర్వే ప్రక్రియ కొనసాగుతుందని, ప్రతి ఓటరు గడువులోపు ఫారంలు పూరించి బీ.ఎల్.ఓలకు అందించాలని అన్నారు. మ్యాపింగ్ చేసుకోని వారితో పాటు ఇంతకుముందే మ్యాపింగ్ అయిన వారు కూడా తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారంలో వివరాలను నింపి బీ.ఎల్.ఓకు అందించాలని సూచించారు. ఆన్లైన్ లో ఎన్నికల సంఘం వెబ్ సైట్ ద్వారా కూడా ఓటర్లు తమ వివరాలను పరిశీలించుకోవచ్చని అన్నారు. కాగా, ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు సంబంధించి ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని, ఎన్యూమరేషన్ ఫారంలో వివరాలు సరిగా లేని వారికి సైతం ఈ నెల 24వ తేదీ అనంతరం ఈ.ఆర్.ఓలు నోటీసులు అందించి హియరింగ్ నిర్వహిస్తారని, సంబంధిత ధృవీకరణ పత్రాలు పరిశీలించి అర్హత కలిగిన వారి పేర్లను ఓటరు జాబితాలో చేర్చడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కాగా, ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు ఆయా రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లు తమవంతు సహకారం అందించాలని కలెక్టర్ సూచించారు. ఓటర్ల నుండి బీ.ఎల్.ఏలు ప్రతి రోజు 50 వరకు ఎన్యూమరేషన్ ఫారంలు సేకరించి బీ.ఎల్.ఓలకు అందించవచ్చని అన్నారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇతర అధికారులు ఉన్నారు.

# అర్హులైన పేద లందరికీ ఇందిరమ్మ ఇండ్లు, స్థలం లేని వారికి స్థలం కేటాయించాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల నరసింహ



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): జులై 01 జిల్లాలో రాష్ట్రంలో ఉన్న లక్షలాదిమంది నిరుపేదలకు భూదాన భూమి మరియు ఇతర ప్రభుత్వ భూముల్లో ఇంటి స్థలాలు కేటాయించాలని అర్హులైన పేద ప్రజల కు ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ మరియు సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో స్థానిక నాగర్ కర్నూలు కలెక్టరేట్ ముందు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ అధ్యక్షతన ధర్నా ఆందోళన నిర్వహించారు ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో జిల్లాలో అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు వేల ఎకరాలు డబ్బున్న బడాబాబులు కబ్జా చేస్తున్న వాటిపై పల్లెతో మాట కూడా మాట్లాడని ప్రభుత్వాలు పేద ప్రజలు వేసుకున్న గుడిసెలను కూలగొడుతూ వాళ్ళని తీవ్రంగా హింసిస్తున్నారన్నారు 80 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఇప్పటికీ దేశ పౌరులు ఇంటి స్థలాల కోసం పోరాడుతుండడం దేశంలో ఉన్న పరిస్థితి నీ వివరిస్తుందన్నారు రాష్ట్రంలోని అనేక జిల్లాలో భూదాన భూములు వేల ఎకరాల్లో ఉన్న వాటిని కబ్జా నుంచి విడిపించి పేదలకు పంచమంటే ఆ వైపుకు ప్రభుత్వాలు ముందు కదలడం లేదు అని బాల నరసింహ విమర్శించారు ఇద్దరమ్మా ఇల్లు కేటాయింపులు తీవ్రంగా రాజకీయాలు సౌఖ్యం జరుగుతుందని ఆయన మండిపడ్డారు తమకు నచ్చిన వారికి మాత్రమే ఇల్లు కేటాయిస్తున్నారని ఆయన విమర్శించారు ప్రజా సమస్యలపై కమ్యూనిస్టు పార్టీల ఐక్య పోరాటాలకు ఇది నాంది అని ఇకపై ప్రజాక్షేత్రంలో ప్రభుత్వాలని కచ్చితంగా ప్రశ్నిస్తూనే ఉంటామని ఆయన వివరించారు సిపిఎం జిల్లా కార్యదర్శి గత ప్రభుత్వం జిల్లాలోని అనేక గ్రామాలలో ఇల్లు స్థలాలు లేని పేదలకు ఇంటిజాగాలుకేటాయించడానికి కొనుగోలు చేసిన భూములను ప్రభుత్వం పేద ప్రజలకు పంచకుండా ఇతర కార్యక్రమాలకు వాడుకుంటుందని ఆయన విమర్శించారు ప్రజా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జిల్లాలో అనేకమంది వందల కొద్ది గ్రామాల్లో ఇంటి జాగా లేని నిరుపేద కుటుంబాలు ఉన్నాయని ఆయన వివరించారు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ జిల్లాలో అనేక అడవి అడవి అసైన్మెంట్ భూములను కార్పొరేట్ కంపెనీలు కన్నేసి అక్రమంగా కబ్జా చేస్తుంటే వాటిని నివారించలేని ప్రభుత్వాలు పేద ప్రజలు ఎక్కడైనా జానెడు గుడి చేసుకుంటే ఇల్లు కట్టుకుంటే దాని కూల్చేందుకు నడుము గడిచేయడం అనేది ప్రజాస్వామ్యస్ఫూర్తికి విరుద్ధమన్నారు ఎప్పుడు కూడా ప్రజా పోరాటాలను అని చేయాలని చూస్తే ఆ ప్రభుత్వాలు కాలగర్భంలో కలుస్తాయని చేదు నిజం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ పెద్దలు గమనించాలని భయాజ్ వివరించారు ఈ నెల 6వ తేదీన ఇదే అంశాలపై హైదరాబాద్లోని ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించి అర్హులందరికీ ఇండ్లు ఇంటి జాగాలో కేటాయించాలని పేద ప్రజలు కట్టుకున్న ఇండ్లపై పోలీసులను అడ్డం పెట్టుకొని సాగించే దౌర్జన్యకాండను స్వస్తి పలకాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవ గౌడ్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శీను దేశా నాయక్ కందికొండ గీత సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈ నరసింహ ఈ చంద్రమౌళి ఆర్ ఇందిరా శంకర్ గౌడ్ బొల్లెద్దుల శ్రీనివాసులు బండి లక్ష్మీపతి శివశంకర్ సిపిఎం శ్రీనివాసులు నరసింహ ఆంజనేయులు రామయ్య ఆంజనేయులు ఆంజనేయులు బాలస్వామి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు టి మల్లయ్య ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి శ్రీనివాసులు ఏఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్ కిరణ్ కుమార్ వి రవీందర్ కృష్ణాజి మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు అంతకుముందు కొల్లాపూర్ చౌరస్తా నుండి కలెక్టరేట్ వరకు ప్రదర్శన ఇరు పార్టీల నాయకులు నిర్వహించారు.

## ప్రజల పన్నులతో నిర్మించిన 'మహాప్రస్థానం'పై ట్రస్ట్ పెత్తనం ఎందుకు

## దహన సంస్కారాలకు రూ.1 మాత్రమే ఫీజు వసూలు చేయాలి

### బీజేపీ కార్పొరేటర్ల డిమాండ్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 01,(విజన్ ఆంధ్ర)ప్రజల పన్నులు, మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ నిధులు, కేంద్ర • రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక పథకాల నిధులతో సుమారు రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించిన మంచిర్యాల మహాప్రస్థానం నిర్వహణను ట్రస్ట్ ఆధీనంలో కొనసాగించడం చట్టవిరుద్ధమని బీజేపీ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ గాజుల గాజుల ముఖేష్ గౌడ్, కస్తూరి నాగరాజు, బోట్ల అనిత సత్యనారాయణ ఆరోపించారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే అధ్యక్షతన ఏర్పాటు చేసిన ట్రస్ట్ మహాప్రస్థానం నిర్వహణ బాధ్యతలు చేపట్టడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. వైకుంఠధామం, నీటి సరఫరా, విద్యుత్ వంటి అన్ని వసతులు మున్సిపాలిటీ నిధులతో నిర్వహించబడుతున్నప్పటికీ, ట్రస్ట్ పేరుతో వేల రూపాయల ఫీజులు వసూలు చేయడం ఎమ్మెల్యే ప్రభుత్వ ఆస్తిని వ్యాపార కేంద్రంగా మార్చడమేనని విమర్శించారు. అంతేకాకుండా, మహాప్రస్థానం అధికార పార్టీ నాయకుల సమావేశాలకు వేదికగా మారిందని ఆరోపిస్తూ, దానిని పూర్తిగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ప్రముఖులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, ప్రజల పన్నులతో నిర్మించిన మహాప్రస్థానంలో సాధారణ ప్రజలకు కూడా గౌరవప్రదంగా దహన సంస్కారాలు నిర్వహించే అవకాశం కల్పించాలని, అందుకోసం దహన సంస్కారాల ఫీజును కేవలం రూ.1గా నిర్ణయించాలని బీజేపీ కార్పొరేటర్లు కోరారు

## జిల్లాలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని పర్యటన,రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు కలెక్టర్, ఎస్పీ ఘన స్వాగతం,



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): జులై 01 తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యటించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్న ఆమెకు జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ జిల్లా కలెక్టర్, ఎస్పీతో సమావేశమయ్యారు. జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న వివిధ కార్యక్రమాలు, పరిపాలనా అంశాలపై జిల్లా కలెక్టర్, ఎస్పీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు. ఓటరు జాబితాల నవీకరణ, కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించే దిశగా చేపడుతున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహిస్తూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ అమలు తీరు, బూత్ స్థాయి అధికారుల పనితీరు, ప్రజల నుంచి అందుతున్న దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ప్రక్రియల గురించి రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వివరించారు. అలాగే ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లాలో తీసుకుంటున్న పరిపాలనా చర్యలను కూడా కలెక్టర్ వివరించారు.

## డాక్టర్స్ డే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి బ్యూరో, జూలై :01(విజన్ ఆంధ్ర)డాక్టర్స్ డే సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని గోకుల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో డాక్టర్ శ్రీహరి ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై వైద్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్లకు మెమెంటోలు అందజేసి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజానికి వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వారి పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. అనారోగ్య సమయంలో ప్రాణాలను కాపాడేందుకు అహర్నిశలు శ్రమించే ప్రతి వైద్యుడు సమాజానికిస్ఫూర్తిదాయకుడని పేర్కొన్నారు. అనంతరం వైద్యులు, ఆసుపత్రి సిబ్బందితో కలిసి డాక్టర్స్ డే కేక్ కట్ చేసి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రెజింతల్ శ్రీనివాస్ రెడ్డి శ్రీకాంత్, మధుసూదన్ రెడ్డి శ్రీధర్ రెడ్డి మసూద్, శ్రవణ్ రెడ్డి, వాజిత్, విష్ణు, జలేందర్, దిలీప్, సంగమేష్, అఖిల్, హరివర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ డే సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్లకు సన్మానం




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై .1.. (విజన్ ఆంధ్ర)కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లోని డిఎంహెచ్వో కార్యాలయంలోవాసవి క్లబ్ ఆసిఫాబాద్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ సీతారాం డిఎంహెచ్వో కొమరం భీం ఆసిఫాబాద్ మరియు డాక్టర్ తోట అశ్విత ఎండి (రేడియాలజీ)ని సన్మానించిన వాసవి క్లబ్ అధ్యక్షుడు మరియు సభ్యులు . ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు మర్యాల ఉదయ బాబు మాట్లాడుతూ సమాజంలో వైద్యుల పాత్ర అతి పవిత్రమైనది. సమాజంలో డాక్టర్స్ చేస్తున్న సేవలు అమూల్యమైనవి అని తెలియజేయడం జరిగినది. డిఎంహెచ్ఓ మాట్లాడుతూ కొమరం భీం జిల్లాలో అమలవుతున్న ఆరోగ్య సేవ కార్యక్రమాలను వివరించడం జరిగినదిసన్మాన కార్యక్రమము నందు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ సెక్రెటరీ శ్రీ ఎకరాల శ్రీనివాస్ ,చిలువేరు వెంకన్న మున్సిపాలిటీ వార్డ్ కౌన్సిలర్ ,వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు పాత శ్రీనివాస్ ,గౌరవ ఆర్యవైశ్యులు కల్లూరి దిలీప్ కుమార్ విశ్రాంత ఇంజనీర్ , ఇతరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతము చేసినారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే మున్సిపల్ కార్పొరేషన్ లో అభివృద్ధి

### కార్పొరేషన్ లో జరుగుతున్న అవినీతి పై విచారణ చేపట్టాలి


### రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 01,(విజన్ ఆంధ్ర మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో కార్పొరేషన్ లో జరుగుతున్న అవినీతి, పలు సమస్యల పై ప్రశ్నించిన బీజేపీ కార్పొరేటర్ల ను సస్పెండ్ చేయడంతో శాంతియుత నిరసన చేసిన బీజేపీ కార్పొరేటర్ల మరియు బీజేపీ నాయకుల పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీ చేపట్టి, డీసీపీ కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్,మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్,కార్పొరేటర్లు కస్తూరి నాగరాజు, బోట్ల అనిత డీసీపీ భాస్కర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ జరుగుతున్న అవినీతి మరియు నిధులు దుర్వినియోగం పై వెంటనే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మంచిర్యాల కార్పొరేషన్ లో పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చెందుతుందని, రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని అన్నారు. మంచిర్యాల లో నిర్మించిన మహా ప్రస్థానానికి 4 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నిధులు ఉన్న ఎమ్మెల్యే మాత్రం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్టుగా చెప్పుకుంటున్నారని అన్నారు. అదే విధంగా మంచిర్యాల జిల్లాలో ఏడు మున్సిపాలిటీలకు కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం కింద మంచి నీటి సరఫరా కోసం మరియు చెరువుల అభివృద్ధికి 320 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. మంచిర్యాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులు తప్ప రాష్ట్ర ప్రభుత్వ నిధులు ఏమీ లేవని అన్నారు. కార్పొరేషన్ లో జరుగుతున్న అవినీతి పై తక్షణమే విచారణ చేపట్టాలని అదే విధంగా బీజేపీ కార్పొరేటర్లు మరియు నాయకుల పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యకరమంలో బీజేపీ నాయకులు వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల కృష్ణ మూర్తి, పట్టి వెంకట కృష్ణ, అక్కల రమేష్, వైద్య శ్రీధర్, రాచర్ల సంతోష్, అమిరిశెట్టి రాజ్ కుమార్, సత్రం రమేష్, గోపతి రాజయ్య, ఆకుల అశోక్ వర్ధన్, పచ్చ స్వప్న రాణి, ఆదే ప్రేమ్ సింగ్, బేర సత్యనారాయణ, దేగ బాపు, మోతె సుజాత, బైరం లక్ష్మి, స్వరూప రాణి, బొద్దున మల్లేష్, నల్ల రవి, బందెల రవి గౌడ్, బొప్పు కిషన్, బల్లపల్లి తిరుపతి మరియు తతిదరులు పాల్గొన్నారు.

## సేకరించిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజ్ ప్రక్రియను వేగవంతం చేయాలి...జిల్లా కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 1,విజన్ ఆంధ్ర. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు అందించి, పూరించిన తర్వాత సేకరించిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అన్ని మండలాల తహసిల్దార్లు, సూపర్వైజర్లతో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా సంబంధిత ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారం పంపిణీ చేయడం జరిగిందని, పూర్తి వివరాలతో ఫారం పూరించిన తర్వాత ఓటరు సంతకంతో కూడిన ఎన్యుమరేషన్ ఫారాలను బూత్ స్థాయి అధికారులు సేకరించి బి ఎల్ ఓ యాప్ లో డిజిటలైజ్ చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారం నింపడం, సేకరించడంలో బూత్ స్థాయి ఏజెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, వి ఓ ఎ ల సహకారం తీసుకోవాలని తెలిపారు. సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ఇంకా 23 రోజుల గడువు మిగిలి ఉందని తెలిపారు. ఓటరు తీసుకున్న ఎన్యుమరేషన్ ఫారం తిరిగి బూత్ స్థాయి అధికారులకు ఇవ్వకపోతే ఓటు గల్లంతయ్యే అవకాశం ఉందని, ఫారం తీసుకున్న ఓటరు తప్పనిసరిగా నింపి బూత్ స్థాయి అధికారులకు ఇచ్చే విధంగా గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.

## పోతారం లో సీసీ కెమెరాలు ప్రారంభించిన పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్




దుబ్బాక విజన్ ఆంధ్ర రిపోర్టర్ లిసిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పోతారం గ్రామంలో సర్పంచ్ సల్కం రేణుక మల్లేశం యాదవ్‌లి లిగ్రామ ప్రజల భద్రత కోసం తన సొంత డబ్బులతో గ్రామంలో 40 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారుఈ సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ముఖ్య అతిథిగా విచ్చేసి కెమెరాల్ని ప్రారంభించారుఈ సందర్భంగా సీపీ రష్మీ మేడం ను సర్పంచ్ రేణుక మల్లేష్ యాదవ్ పుష్పగుచ్ఛం అందించారులిసర్పంచ్ సేవ భావాన్ని సీపీ రష్మీ మేడం అభినందించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి , దుబ్బాక ఇన్చార్జి సిఐ వాసుదేవరావు , దుబ్బాక ఎస్సై కీర్తి రాజు , పోతారం మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి గారు, ప్రస్తుత గ్రామ ఉప సర్పంచ్ నిమ్మల కృష్ణాగౌడ్ వార్డు సభ్యులు, నాయకులు సుద్దాల రాజు, పలువురు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. లిఈ కార్యక్రమానికి సహకరించిన విచ్చేసిన, నాయకులు గ్రామస్తులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపిన పోతారం గ్రామ సర్పంచ్ రేణుక.

## డా.బి.రవీందర్ నాయక్‌కు వైద్య శిరోమణి అవార్డు-26 ప్రదానం




హైదరాబాద్, జూలై 01 (విజన్ ఆంధ్ర) : జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కోఠి డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కార్యాలయంలో తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డా.బి.రవీందర్ నాయక్‌కు వైద్య శిరోమణి అవార్డు-26 ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా.బి.రవీందర్ నాయక్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.సి.రాయ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని రోగరహిత సమాజ నిర్మాణానికి వైద్యులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. డా.రాజ్ నారాయణ ముదిరాజ్, ఓయూ జియోగ్రఫీ విభాగాధిపతి ప్రొ.డా.మహమ్మద్ అక్తర్ అలీ, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పన్ డైరెక్టర్ లయన్ ప్రేమ్ చంద్ జైన్ వైద్యుల సేవల ప్రాముఖ్యతను వివరించారు. గత 35 ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, శిబిరాలు నిర్వహిస్తూ ప్రజారోగ్యానికి విశేష సేవలు అందించినందుకు డాక్టర్ రవీందర్ నాయక్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.పద్మజ, డా.శివ బాలాజీ, శశిశ్రీ, డా.సూపర్ నా, కె.రవీందర్, బిచ్చుకారి సూర్య, జి.వేణుగోపాల్, విద్యాసాగర్ పాల్గొని అభినందనలు తెలిపారు.

# ఆపరేషన్ ముస్కాన్XIIలో బాల కార్మికురాలు గుర్తింపు

**- కాంట్రాక్టర్‌పై కేసు నమోదు కోరిన కార్మిక శాఖ**



కొత్తగూడెం బ్యూరో, జూలై 02 (విజన్ ఆంధ్ర) : ఆపరేషన్ ముస్కాన్XIIలో భాగంగా నిర్వహించిన సంయుక్త తనిఖీల్లో నిర్మాణ పనుల్లో 15 ఏళ్ల బాలిక పనిచేస్తున్నట్లు కార్మిక శాఖ అధికారులు గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి పనిలో నియమించిన కాంట్రాక్టర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ బండి నాగరాజు కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆపరేషన్ ముస్కాన్ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్‌చార్జ్ టూ టౌన్ ఎస్ఐ వెంకన్న ఆధ్వర్యంలో జూలై 1న సింగరేణి క్వార్టర్స్ సమీపంలోని ప్రియదర్శిని డిగ్రీ కాలేజ్ వెనుక రైటర్ బస్తీ ప్రాంతంలో జరుగుతున్న భవన నిర్మాణ పనులను అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేష్మ కవాసి (15) అనే బాలిక హెల్పర్‌గా పనిచేస్తున్నట్లు గుర్తించారు. కేపీసీ లిమిటెడ్ సంస్థకు చెందిన సూపర్వైజర్–కమ్–కాంట్రాక్టర్ పాలకి రవిబాబు బాలికను పనిలో నియమించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాల కార్మికులు మరియు కౌమార యువకులు (నిషేధం మరియు నియంత్రణ) చట్టం, 1986 ప్రకారం 14 నుంచి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల కౌమార యువకులను ప్రమాదకరమైన పనుల్లో నియమించడం నిషేధమని కార్మిక శాఖ అధికారులు తెలిపారు. నిర్మాణ పనుల్లో సెంట్రింగ్ షీట్లు మోయించడం వంటి పనులు నిషేధిత ప్రక్రియల జాబితాలో ఉన్నాయని వివరించారు. ఈ నేపథ్యంలో సంబంధిత కాంట్రాక్టర్‌పై చట్టంలోని నిబంధనల మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పోలీసులను కోరారు. ఫిర్యాదుతో పాటు సంయుక్త తనిఖీ నివేదికను కూడా సమర్పించారు.

## గోధుమవాగు వంతెనపై మరమ్మత్తుల పనులు

**- భద్రత కోసం బారికేడ్లు ఏర్పాటు చేసిన ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్**




కొత్తగూడెం బ్యూరో జూలై 02(విజన్ ఆంధ్ర) : గోధుమవాగు వంతెనపై మరమ్మత్తుల పనులు ప్రారంభమైన నేపథ్యంలో వాహనదారుల భద్రత దృష్ట్యా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వంతెనపై బారికేడ్లు ఏర్పాటు చేసి, వాహనాల రాకపోకలను నియంత్రిస్తున్నారు. మరమ్మత్తుల పనులు జరుగుతున్న ప్రాంతంలో ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. వాహనదారులు నెమ్మదిగా ప్రయాణించడంతో పాటు ట్రాఫిక్ సిబ్బంది సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. భారీ వాహనాల డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, మరమ్మత్తుల పనులకు సహకరించాలని కోరారు. పనులు పూర్తయ్యే వరకు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు కొనసాగుతాయని తెలిపారు. వంతెనపై మరమ్మత్తులు పూర్తయ్యే వరకు ప్రజలు సహనం పాటించి, ప్రత్యామ్నాయ మార్గాలు అందుబాటులో ఉంటే వాటిని వినియోగించాలని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ఎస్ఐఆర్ ఫారాల నమోదు కచ్చితంగా పూర్తి చేయాలి..

***ఓటర్లకు బీఎల్ఓలు సహకరించాలి - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్***



రాజన్న సిరిసిల్ల, జూలై 1 (విజన్ ఆంధ్ర బ్యూరో): ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి వివరాలతో నింపించి, వాటిని సకాలంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలోని 33వ వార్డు పరిధిలోని 163, 164, 166 పోలింగ్ కేంద్రాల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఓటర్లకు ఇప్పటికే పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలతో పాటు తాజా పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోను కూడా సేకరించాలని బీఎల్ఓలకు సూచించారు. ఫారంలోని ప్రతి అంశాన్ని పూర్తిగా, ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని, అనంతరం అన్ని వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఓటర్లకు అవసరమైన సహాయం అందిస్తూ, ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ శ్రీధర్ బాబు, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

**- -కేర్ హాస్పిటల్స్‌లో వైద్యులకు ఘన సత్కారం**



హైదరాబాద్, జూలై 01 (విజన్ ఆంధ్ర) : జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కేర్ హాస్పిటల్స్ తమ ఆస్పత్రులన్నింటిలో వైద్యులను ఘనంగా సత్కరించింది. రోగుల ప్రాణాలను కాపాడుతూ నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న వైద్యుల అంకితభావం, నిబద్ధత, కరుణకు గుర్తింపుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా కేర్ హాస్పిటల్స్ సీఈవో డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విజయవంతమైన చికిత్స వెనుక వైద్యుల అనుభవం, అంకితభావం, సరైన నిర్ణయాలే ఉంటాయని అన్నారు. కృత్రిమ మేధస్సు, రోబోటిక్స్, ప్రెసిషన్ మెడిసిన్ వంటి సాంకేతికతలు అభివృద్ధి చెందినప్పటికీ వైద్యుడి అనుభవం, క్లినికల్ నిర్ణయం, మానవీయతకు ప్రత్యామ్నాయం లేదని పేర్కొన్నారు. ఈ ఏడాది జాతీయ వైద్యుల దినోత్సవం థీమ్ 'మాస్క్ వెనుక వైద్యులకు అండగా నిలిచేది ఎవరు? వైద్యుల శారీరక, మానసిక, భావోద్వేగ ఆరోగ్యంపై దృష్టి సారిస్తోందని తెలిపారు. వైద్యుల సంక్షేమం, శిక్షణ, పరిశోధన, వృత్తిపరమైన అభివృద్ధికి కేర్ హాస్పిటల్స్ కట్టుబడి ఉందని వెల్లడించారు.

# సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ఘనంగా జాతీయ డాక్టర్స్ డే వేడుకలు

**- 'వైద్యో నారాయణో హరి'.. సేవాభావమే వైద్యుల గొప్పతనం**
**- సీఎంఓ ఆర్. కిరణ్ రాజ్ కుమార్**




కొత్తగూడెం బ్యూరో, జూలై 02 (విజన్ ఆంధ్ర) : సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో బుధవారం జాతీయ డాక్టర్స్ డే2026 వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్. కిరణ్ రాజ్ కుమార్ హాజరై వైద్యుల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ వైద్యుడు, స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జయంతి, వర్ధంతిని పురస్కరించుకుని ప్రతి ఏడాది జూలై 1న జాతీయ డాక్టర్స్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది "దీవప్త్రఅలఅన్ ప్త్రవ మీుంఎ: ఔప్త్రశీ ఎముశ్రీర్ ప్త్రవ ఎముశ్రీవతీం" అనే నినాదంతో వేడుకలు నిర్వహించడం వైద్యుల అంకితభావం, త్యాగం, నిరంతర సేవలను గౌరవించడానికేనని పేర్కొన్నారు. "వైద్యో నారాయణో హరి" అన్న భారతీయ సంస్కృతి వైద్యుల గొప్పతనాన్ని చాటుతుందని, ప్రాణాలను కాపాడి రోగులకు పునర్జన్మనిచ్చే వైద్యులు సమాజానికి అమూల్యమైన సేవలు అందిస్తున్నారని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సైతం సమయానికి ఆసుపత్రికి చేరుకుని సేవలందిస్తున్న సింగరేణి వైద్యులను ప్రత్యేకంగా అభినందించారు. సింగరేణి యాజమాన్యం కార్మికులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. అత్యాధునిక వైద్య సేవలు, పౌష్టికాహారం, మెరుగైన వైద్య సదుపాయాల కల్పనలో ఎలాంటి రాజీ పడడం లేదన్నారు. చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి, ఐఏఎస్, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు ఆదేశాల మేరకు అన్ని ఆసుపత్రుల్లో సౌకర్యాలను విస్తరించి, స్పెషలిస్ట్ వైద్యులను నియమించినట్లు వెల్లడించారు. డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులందరూ సేవా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఉత్తమ సేవలందించిన డాక్టర్ ఎం. ఉష, డాక్టర్ కె. నాగరాజు, డాక్టర్ సీహెచ్. రాజశేఖర్, డాక్టర్ ఎస్. శ్రీనివాస రెడ్డిలను ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. తదుపరి సింగరేణి ప్రధాన ఆసుపత్రి వైద్యులు చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్. కిరణ్ రాజ్ కుమార్‌ను సన్మానించారు. జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ఆయన స్వయంగా పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓలు ఎం. ఉష, జి. సునీల, గైనకాలజిస్ట్ డాక్టర్ మాలతి, డాక్టర్ పి. శేషగిరిరావు, డీజీఎం వై.వి.ఎల్. వరప్రసాద్, ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో దీర్ఘకాలిక ఆదాయం.. రైతులు ముందుకు రావాలి

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



ఎల్లారెడ్డిపేట రాజన్న సిరిసిల్ల,జూలై 1 (విజన్ ఆంధ్ర బ్యూరో): రైతులు దీర్ఘకాలిక ఆదాయం అందించే ఆయిల్ పామ్ సాగు వైపు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలో 18 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కల నాటే కార్యక్రమంలో బుధవారం పాల్గొన్న ఆమె స్వయంగా మొక్కలు నాటి రైతులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించేందుకు రైతు వేదికలు, పీఏసీఎస్‌లలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం లభిస్తుందని పేర్కొన్న కలెక్టర్, జిల్లాకు సమీపంలోని సిద్దిపేట జిల్లా నర్మెట్టలో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ అందుబాటులో ఉండటం రైతులకు ప్రయోజనకరమని వివరించారు. జిల్లాలో వెయ్యికి పైగా ఎకరాల్లో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ లక్ష్యంగా వ్యవసాయ, ఉద్యానవన, సహకార శాఖలు, డ్రిప్ సిస్టమ్ మరియు మొక్కల సరఫరా సంస్థలు సమన్వయంతో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బుధవారం ఒక్కరోజే ఎల్లారెడ్డిపేట, బోయినపల్లి, తంగళ్లపల్లి, ఇల్లంతకుంట మండలాల్లో మొత్తం 34 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటినట్లు వెల్లడించారు. ఇందులో గొల్లపల్లి గ్రామానికి చెందిన రైతు రాజేందర్ రెడ్డి 18 ఎకరాల్లో సాగు ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటలు సాగు చేయాలని రైతులకు సూచించిన కలెక్టర్, జిల్లాలో ఎరువుల కొరత లేదని స్పష్టం చేశారు. యూరియా అవసరమున్న రైతులు ఫెర్టిలైజర్ యాప్‌లో నమోదు చేసుకుని కొనుగోలు చేసుకోవాలని సూచించారు. రైతు వేదికలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద సహాయక సిబ్బంది అందుబాటులో ఉంటారని, ఎలాంటి ఆందోళన అవసరం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సబేరా బేగం, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటకు ఆర్టీసీ బస్సు సౌకర్యం.. నూతన సర్వీసును ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**- కొత్తపేట ప్రజల చిరకాల కోరిక నెరవేరింది..**
**- ఆర్టీసీ బస్సు సర్వీస్ ప్రారంభం**




చందుర్తి రాజన్న సిరిసిల్ల, జూలై 1(విజన్ ఆంధ్ర బ్యూరో): చందుర్తి మండలం కొత్తపేట గ్రామ ప్రజల ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. వేములవాడ డిపో నుంచి కొత్తపేట గ్రామానికి నూతన ఆర్టీసీ బస్సు సర్వీసును రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమానికే అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యాన్ని విస్తరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. గ్రామం ఏర్పడినప్పటి నుంచి బస్సు సౌకర్యం లేక ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో ఈ నూతన బస్సు సర్వీసును అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. కొత్తపేట నుంచి రుద్రంగి మీదుగా వేములవాడ వరకు ప్రజలు కోరుకున్న సమయాల్లో బస్సు నడిచేలా షెడ్యూల్ రూపొందించినట్లు తెలిపారు. ఈ సర్వీసు ప్రారంభంతో విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, సాధారణ ప్రయాణికులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. వేములవాడ నుంచి ఇప్పటికే ముంబై, భద్రాచలం, కాళేశ్వరం, యాదగిరిగుట్ట వంటి పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సు సర్వీసులు అందుబాటులో ఉన్నాయని గుర్తు చేసిన ఆయన, త్వరలోనే వేములవాడ నుంచి బాసరకు కూడా కొత్త బస్సు సర్వీసును ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కొత్తపేట గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, త్వరలోనే నూతన రోడ్డు, వంతెన నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. మహిళా సమాఖ్య సంఘానికి రూ.10 లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. అలాగే ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం అమలుకు కొత్తపేటను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, ఇల్లు లేని అర్హులందరికీ ఇళ్ల మంజూరు ప్రక్రియ చేపట్టామని చెప్పారు. రానున్న రోజుల్లో కొత్తపేట గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్ -XII విజయవంతం

**- ఐదేళ్ల క్రితం తప్పిపోయిన మహిళ బాలుడు సురక్షింతంగా రక్షణ**
**- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 01 ( విజన్ ఆంధ్ర ) : ఆపరేషన్ ముస్కాన్ -XIi విజయవంతం అయిందని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదేళ్ల క్రితం తప్పిపోయిన మహిళ బాలుడిని పోలీసులు సురక్షితంగా రక్షించారని అన్నారు. అధికారులను సిబ్బందిని ప్రత్యేకంగా జిల్లా ఎస్పీ అభినందించారు. బాలల సంరక్షణ, హక్కుల రక్షణే ధ్యేయంగా జూలై 1 నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా "ఆపరేషన్ ముస్కాన్XII" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. ఈ ఆపరేషన్ ప్రారంభం రోజే వికారాబాద్ పోలీసులు పట్టుదలతో శ్రమించి, సరిహద్దులు దాటి మరీ ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఒక క్లిష్టమైన 'మహిళ, బాలుడి మిస్సింగ్' కేసును ఛేదించి ముస్కాన్ కార్యక్రమానికి అత్యుత్తమ ఆరంభాన్ని ఇచ్చారు. గత 2020 సంవత్సరంలో నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ, చిన్నారి బాలుడు అదృశ్యమయ్యారు. ఎలాంటి ఆనవాళ్లు లభించకపోవడంతో ఇది "లాంగ్ పెండింగ్" కేసుగా మిగిలిపోయింది. ఇటీవల ఎస్పీ ఆదేశాలతో నవాబ్‌పేట్ పోలీసులు అత్యాధునిక సాంకేతిక ఆధారాలను (కాల్ డేటా, ఆధార్ లింక్‌లు) క్షుణ్ణంగా విశ్లేషించారు. లభించిన ఆధారాలతో వికారాబాద్ డిఎస్‌పి అంజయ్య పర్యవేక్షణలో మోమిన్‌పేట్ సిఐ, జి. వెంకట్, నవాబ్‌పేట్ ఎస్ఐ గిరి ల యొక్క సూచనల మేరకు సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందం ఆంధ్రప్రదేశ్‌లోని మునగపాక పోలీస్ స్టేషన్ పరిధికి చేరుకుని, సుదీర్ఘ గాలింపు చర్యల అనంతరం ఆ మహిళను, బాలుడిని సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు. టెక్నాలజీని వాడుకుని చాకచక్యంగా ఈ కేసును ఛేదించిన మోమిన్‌పేట్ సిఐ జి. వెంకట్, నవాబ్‌పేట్ ఎస్ఐ గిరి, సిబ్బంది సాయి కుమార్, మహేందర్ గౌడ్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఇట్టి సంధార్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ "మహిళలు, పిల్లల భద్రత విషయంలో వికారాబాద్ పోలీస్ శాఖ ఎప్పుడూ రాజీ పడదు. ఈ రోజు నుండి ప్రారంభమైన 'ఆపరేషన్ ముస్కాన్–ఞ××' లో భాగంగా తప్పిపోయిన, భిక్షాటన చేస్తున్న బాల కార్మికులుగా మారిన పిల్లలను రక్షించి వారి కుటుంబాలకు అప్పగించడమే మా ప్రాధాన్యత. దీనికోసం సబ్ డివిజన్ల వారీగా పోలీస్ అధికారులు సంబంధిత అధికారులతో కలసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి వికారాబాద్ జిల్లాను "బాల కార్మిక రహిత" జిల్లాగా మార్చాలి" అని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా పిలుపునిచ్చారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు వేగవంతం చేయండి - కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) జూలై 01.పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. తిమ్మాపూర్ మండలం యాదవులపల్లి గ్రామంలో నిర్మించే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను బుధవారం.. అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పనులను చిన్న చిన్న భాగాలుగా విభజించి సకాలంలో పూర్తి చేయిస్తూ నివేదిక సమర్పించాలన్నారు. నాణ్యత పాటిస్తూ గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్మాణ పరిసరాలను కలియ తిరుగుతూ సంబంధిత శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో షర్మిల, టీజీ ఈడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు ఘన సన్మానం..



సూర్యాపేట జూలై 01:(విజన్ ఆంధ్ర) : ప్రాణాలను నిలబెట్టే మహోన్నత సేవ అందిస్తున్న వైద్యులు సమాజానికి నిజమైన ఆదర్శమని లయన్స్ క్లబ్ హాస్పిటల్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, లయన్స్ క్లబ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు యాద కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ లయన్స్ కంటి ఆసుపత్రి లో డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ ఊర రామ్మూర్తి, డాక్టర్ విద్యాసాగర్,డాక్టర్ తోట కిరణ్, డాక్టర్ పెద్దిరెడ్డి మహేష్, డాక్టర్ అలేఖ్య, డాక్టర్ సుమ,డాక్టర్ యశ్వంత్ లను శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాదవ్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, వైద్యులు తమ కుటుంబాలను సైతం పక్కనపెట్టి ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం సేవలందిస్తున్నారని కొనియాడారు. వారి నిస్వార్థ సేవలను సమాజం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ చికురి కృష్ణ, ట్రెజరర్ మిర్యాల వెంకటేశ్వర్లు, వి.డి.జి.2 గుడిపూడి వెంకటేశ్వరరావు, ఆర్‌సి తోట శ్యామ్, జెడ్‌సి మిర్యాల సుధాకర్,జిల్లా జాయింట్ సెక్రటరీ బండార్ రాజా, సర్వీస్ చైర్‌పర్సన్ కుమ్మరికుంట్ల లింగయ్య, బీఓపీ సభ్యుడు బైరు వెంకన్న గౌడ్, ఫస్ట్ ఆర్‌సి కొండ సంతోష్, లయన్ సభ్యుడు హరి, జాయింట్ సెక్రటరీ ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ స్వీట్ హౌస్‌పై అధికారుల చర్యలు..

**- దుకాణం, తయారీ కేంద్రం సీజ్.. రూ. లక్ష జరిమానా**
**- వైరల్ వీడియోతో కదిలిన యంత్రాంగం..**



రాజన్న సిరిసిల్ల, జూలై 1 (విజన్ ఆంధ్ర బ్యూరో): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బాలాజీ స్వీట్ హౌస్‌లో విక్రయించిన ఖారా (మిక్చర్) ప్యాకెట్‌లో బల్లి కనిపించిన ఘటనపై ఆహార భద్రతా శాఖ, మున్సిపల్ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. దుకాణంతో పాటు స్వీట్ తయారీ కేంద్రాన్ని సీజ్ చేయడంతో పాటు రూ.1 లక్ష జరిమానా విధించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి అనూష ఆధ్వర్యంలో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో తయారీ కేంద్రంలో ఆహార పదార్థాలు పరిశుభ్రత ప్రమాణాలకు విరుద్ధంగా తయారు చేస్తున్నట్లు గుర్తించిన అధికారులు, అక్కడ నిల్వ ఉంచిన నాణ్యత లేని, కాలం చెల్లిన ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం స్వాధీనం చేసుకున్న ఆహార పదార్థాలను మున్సిపల్ చెత్త వాహనం ద్వారా తరలించి ధ్వంసం చేశారు. ఆహార భద్రతా నిబంధనలను ఉల్లంఘించినందుకు మున్సిపల్ అధికారులు యాజమాన్యంపై రూ.1 లక్ష జరిమానా విధించగా, ఫుడ్ సేఫ్టీ శాఖ నిబంధనల మేరకు స్వీట్ తయారీ కేంద్రంతో పాటు విక్రయ దుకాణాన్ని సీజ్ చేశారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా ఆహార పదార్థాల తయారీ, విక్రయాలను ఏమాత్రం సహించబోమని అధికారులు హెచ్చరించారు. హోటళ్లు, స్వీట్ హౌస్‌లు, ఆహార విక్రయ కేంద్రాల నిర్వాహకులు పరిశుభ్రత ప్రమాణాలు, ఆహార భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. జిల్లాలో ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో ఆహార భద్రతా శాఖ, మున్సిపల్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్యులు సమాజానికి నిజమైన ప్రాణదాతలు..

***వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి***



సూర్యాపేట జూలై 01:(విజన్ ఆంధ్ర) : ప్రజల ఆరోగ్య పరిరక్షణను తమ జీవిత ధ్యేయంగా చేసుకుని నిరంతరం సేవలందిస్తున్న వైద్యులు సమాజానికి నిజమైన ప్రాణదాతలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.బుధవారం జిల్లా కేంద్రం సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డాక్టర్స్ డే సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పగలు,రాత్రి అనే తేడా లేకుండా ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అంకితభావంతో పనిచేస్తున్న వైద్యుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. అత్యవసర పరిస్థితులు,విపత్కర సమయాల్లోనూ తమ కుటుంబాలకు దూరంగా ఉండి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు శ్రమిస్తున్న ప్రతి వైద్యుడికి సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. వైద్య వృత్తి కేవలం ఉద్యోగం కాదని, అది మానవ సేవకు ప్రతీక అని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ వైద్యులు ఇదే సేవా స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు ఆయురారోగ్యాలతో ఉండి మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎలుగూరి వీరయ్య, పందిరి మల్లేష్, కరీం, రహీం, మహేష్, డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.



భూపాలపల్లి జిల్లా: 1 జూలై ( విజన్ ఆంధ్ర ) భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ జిల్లాలో పోలీసు సేవలను మరింత మెరుగుపర్చే దిశగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ బుధవారం భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు ప్రజల ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా వ్యవహరించి, నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించేలా పనిచేయాలని సిబ్బందికి ఆదేశించారు.

## మిరుదొడ్డి గ్రంథాలయాన్ని అకస్మాత్తుగా తనిఖీ గ్రంథాలయ చైర్మన్ దరిపల్లి చంద్రం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి జులై 1 : సిద్దిపేట జిల్లాలోని మిరుదొడ్డి మండలంలో ఉన్న గ్రంథాలయాన్ని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్,శ్రీ దరిపల్లి చంద్రం, గారు తనిఖీ చేశారు. అక్కడ ఉన్నటువంటి పుస్తకాల గురించి అడిగి తెలుసుకున్నారు, ప్రతిరోజు ఎంతమంది విద్యార్థులు చదువుకోవడానికి వస్తున్నారని వచ్చేవారి సంతకాలు చేసే వివరాల బుక్ చూసి వివరాలు తెలుసుకున్నారు. వారికి ఇంకా ఏమైనా బుక్స్ ఏమైనా పుస్తకాలు అవసరంఅయితేచెప్పాలని అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే అవసరమైన బుక్స్ కూడా తెప్పిస్తా అని గ్రంథాలయ సిబ్బంది కి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రాజు, హరి ప్రసాద్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనర్‌గా ఎన్. శ్వేతారెడ్డి బాధ్యతల స్వీకరణ



హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 01 ( విజన్ ఆంధ్ర ) : ఎన్. శ్వేతారెడ్డి వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు కమిషనర్‌గా విధులు నిర్వహించిన సన్ ప్రీత్ సింగ్ నుంచి ఆమె అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ అధికారులు నూతన కమిషనర్‌కు స్వాగతం పలికారు. బాధ్యతల స్వీకరణ అనంతరం కమిషనరేట్ పరిధిలోని శాంతిభద్రతలు, ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించడంపై ఆమె దృష్టి సారించనున్నట్లు తెలుస్తోంది.

## 71 వ ఎస్ బి ఐ దినోత్సవం సందర్భంగా ఖాతాదారులు వంగాల జయసాగర్ కు సన్మానం



జనగామ, జూలై01(విజన్ ఆంధ్ర): భారతదేశపు అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) జూలై 1న తన 71వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపు కుంటుంది. ఈ సందర్భం గా తన కస్టమర్లకు, ఉద్యోగులకు మరియు వాటాదారులకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ దేశవ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో జనగామ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారులు అయినటువంటి వంగాల జయసాగర్, గుగ్గిళ్ళ వాణిశ్రీ మరియు పి వెంకట నరసయ్యలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మున్సిపల్ శాఖ జనగామ మేనేజర్ ఆధ్వర్యంలో ఖాతాదారులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా తమ ఖాతాలను ఎస్బిఐ నందు నిర్వహించడం సంతోషంగా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ బి. రమేష్, బ్యాంక్ సిబ్బంది సతీష్, రామ్ కుమార్ ,ఇంద్ర కుమార్, ప్రవీణ్, దీప్తి ,మేరుగోజు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు అందాల్సిన డైట్ ఎక్కడ? ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిపై ఆరోపణలు

**- కలెక్టర్ సందర్శించినా తీరుమారని ప్రభుత్వ ఆసుపత్రి..!**






ఆసిఫాబాద్ జులై 1 (విజన్ ఆంధ్ర) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వం ఆమోదించిన అధికారిక డైట్ మెనూను అమలు చేయడం లేదని రోగులు, వారి సహాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దఆసుపత్రి అధికారిక డైట్ మెనూ ప్రకారం గర్భిణీలు, చిన్నారులు, సాధారణ రోగులకు పాలు, బ్రెడ్, గుడ్లు, అరటిపండ్లు, పెరుగు/మజ్జిగ, కూరలు, సాంబారు, నిర్ణీత పరిమాణంలో అన్నం వంటి పోషకాహారం అందించాల్సి ఉంది. అయితే మెనూలో పేర్కొన్న ఆహార పదార్థాలు, నిర్ణయించిన పరిమాణంలో భోజనం అందించడం లేదని రోగులు ఆరోపిస్తున్నారు. కొన్ని రోజుల క్రితమే జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రోగులకు మెరుగైన వైద్య సేవలు, నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అయినప్పటికీ, ప్రభుత్వం నిర్దేశించిన డైట్ మెనూ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని రోగులు, వారి సహాయకులు ఆరోపిస్తున్నారు. రోగుల ఆరోగ్యానికి అత్యంత కీలకమైన డైట్ మెనూ అమలులో నిర్లక్ష్యం ప్రదర్శించడం వల్ల చికిత్స పొందుతున్న రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే విచారణ జరిపి, డైట్ మెనూను అమలు చేయని వారిపై చర్యలు తీసుకోవాలని, రోగులకు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా నాణ్యమైన, పరిశుభ్రమైన, సరిపడా ఆహారం అందేలా కఠిన చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## హెచ్‌జెడ్ఎల్ 60వ వార్షిక సమావేశంలో 'విజన్ 2.0' ప్రకటన

హైదరాబాద్, జూలై 01 (విజన్ ఆంధ్ర) : హిందుస్థాన్ జింక్ లిమిటెడ్(హెచ్‌జెడ్ఎల్) 60వ వార్షిక సాధారణ సమావేశంలో 'హెచ్‌జెడ్ఎల్ విజన్ 2.0'ను మరోసారి ప్రకటించినట్లు సంస్థ చైర్‌పర్సన్ ప్రియా అగర్వాల్ హెబ్బర్ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ వచ్చే ఐదేళ్లలో ఉత్పత్తి సామర్థ్యాన్ని 1.1 మిలియన్ టన్నుల నుంచి 2 మిలియన్ టన్నులకు పెంచేందుకు రూ.40-50 వేల కోట్ల క్యాపెక్స్ ప్రణాళికను సంస్థ రూపొందించిందని తెలిపారు. అనుబంధ సంస్థ హింద్ మెటల్ ఎక్స్‌ప్లరేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా టంగ్‌స్టన్, పొటాష్, అరుదైన భూ మూలకాల ఖనిజ బ్లాక్‌లను సొంతం చేసుకుని కీలక ఖనిజాల రంగంలో విస్తరిస్తోందని చెప్పారు. అలాగే త్రిపుర గ్రూప్, సీఎంఆర్ గ్రీన్ టెక్నాలజీస్ భాగస్వామ్యంతో జింక్ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తోందన్నారు. 2027-28 నాటికి విద్యుత్ అవసరాల్లో 70 శాతం పునరుత్పాదక ఇంధన వనరుల నుంచి సమకూర్చుకోవడమే లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.

## 12వ,ఆపరేషన్ ముస్కాన్‌ను విజయవంతం చేయడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి,

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమాకాంత్.**



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): జులై 01 : జిల్లాలో ఒక్క బాల కార్మికుడు కూడా ఉండకూడదు.. ప్రతి చిన్నారి బడిలోనే ఉండాలి, ఆపరేషన్ ముస్కాన్ సమన్వయ సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రమాకాంత్, అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతో పాటు ప్రతి చిన్నారికి విద్య హక్కు కల్పించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో కృషి చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రమాకాంత్ అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కోర్టు భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతన నిర్వహించిన 12వ ఆపరేషన్ ముస్కాన్2026 సమన్వయ సమావేశానికి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ, సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి శ్రీదేవి, కార్మిక, విద్య, మహిళా మరియు శిశు సంక్షేమ, పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రమాకాంత్ మాట్లాడుతూ., నేటి నుంచి జులై 31వ తేదీ వరకు నిర్వహించే 12వ ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసి, పాఠశాల వయస్సు గల ప్రతి బాలబాలిక తప్పనిసరిగా పాఠశాలలోనే ఉండేలా అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని జిల్లా జడ్జి అధికారులకు సూచించారు. ఆర్థిక, కుటుంబ లేదా ఇతర కారణాల వల్ల పిల్లలు చదువుకు దూరమై పనుల్లో చేరకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. విద్యకు దూరమైన ప్రతి చిన్నారిని గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు సంబంధిత శాఖలు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. జిల్లాలోని హోటళ్లు, టీ దుకాణాలు, గ్యారేజీలు, పరిశ్రమలు, నిర్మాణ పనులు, ఇటుక బట్టీలు, వ్యవసాయ క్షేత్రాలు తదితర ప్రాంతాల్లో బాల కార్మికులు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే ఆపరేషన్ ముస్కాన్ ద్వారా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వారిని వెంటనే రక్షించాలని బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై బాల కార్మిక నిషేధ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రక్షించిన బాలబాలికలను రిహాబిలిటేషన్ కేంద్రాలకు తరలించి వారికి అవసరమైన వైద్య సేవలు, కౌన్సెలింగ్, విద్యా అవకాశాలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించి తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావాలని సూచించారు. ప్రతి చిన్నారి సురక్షిత బాల్యం, నాణ్యమైన విద్యను పొందేలా అధికారులు మానవతా దృక్పథంతో పనిచేయాలని డి రమాకాంత్ అన్నారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ. జిల్లాలో బాల కార్మిక నిర్మూలనకు జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యాశాఖ, కార్మికశాఖ, మహిళా మరియు శిశు సంక్షేమశాఖ, రెవెన్యూ, పోలీసు శాఖల సమన్వయంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. బడికి వెళ్లకుండా పనుల్లో ఉన్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని, ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని, నెల రోజులపాటు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో బాల కార్మికులు లేని వ్యవస్థగా మార్చేందుకు జిల్లా యంత్రాంగం పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ మాట్లాడుతూ, బాలల హక్కుల పరిరక్షణ పోలీసు శాఖ ప్రధాన బాధ్యతల్లో ఒకటని తెలిపారు. బాల కార్మికులను పనిలో పెట్టుకునే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాలలపై వేధింపులు వంటి అంశాలపై కూడా ప్రత్యేక నిఘా కొనసాగిస్తామని చెప్పారు. ఆపరేషన్ ముస్కాన్ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి బాల కార్మికులను గుర్తించి రక్షిస్తామని తెలిపారు. ప్రతి పోలీసు అధికారి బాలల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు ,జిల్లా న్యాయ సేవా సంస్థ అధికారులు ఆపరేషన్ ముస్కాన్ లక్ష్యాలు, అమలు విధానం, బాలల హక్కుల పరిరక్షణకు సంబంధించిన చట్టాలపై అధికారులకు అవగాహన కల్పించారు. అనంతరం అధికారులు తమ శాఖల ద్వారా చేపడుతున్న చర్యలను వివరించగా, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సమావేశంలో న్యాయశాఖ అధికారులు, కార్మికశాఖ అధికారి , విద్యాశాఖ, మహిళా మరియు శిశు సంక్షేమశాఖ ఇన్చార్జి అధికారిని దమయంతి, పోలీసు, రెవెన్యూ, వైద్యారోగ్య శాఖల అధికారులు, బాలల సంక్షేమ కమిటీ సభ్యులు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులు శ్రీశైలం, ఎన్జీవోలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**- ప్రతి అర్హ ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందించాలి**

**- భూముల సర్వేను పారదర్శకంగా,గడువులోగా పూర్తి చేయాలి**

**- కలెక్టర్ కోయ శ్రీహర్ష**



పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి జూలై-01(విజన్ ఆంధ్ర : ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియను, అనంతరం సుల్తానాబాద్ మున్సిపాలిటీ 2వ వార్డులో కొనసాగుతున్న ఓటరు నమోదు కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. తర్వాత సుల్తానాబాద్ మండలం రెబ్బల్ దేవ్‌పల్లి గ్రామంలో జరుగుతున్న భూముల సర్వేను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, ఆన్‌లైన్ నమోదు పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి అర్హ ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందేలా బీఎల్‌వోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఫారాలు సక్రమంగా నింపేందుకు ఓటర్లకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. పూర్తి చేసిన ఫారాలను ఎప్పటికప్పుడు సేకరించి, వాటి వివరాలను ఆలస్యం చేయకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షణకు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయింపుకు గురికాకుండా క్షేత్రస్థాయిలో సమగ్ర చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం రెబ్బల్ దేవ్‌పల్లి గ్రామంలో కొనసాగుతున్న భూముల సర్వేను పరిశీలించిన కలెక్టర్, సర్వేను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ లు యాకన్న, బషీరొద్దీన్, మున్సిపల్ కమిషనర్ రమేష్,సంబంధిత బీఎల్‌వోలు ,తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజాసేవలో ముందుకు

**- ఏనుగు మనోహర్ రెడ్డి"**



వేములవాడ రాజన్న సిరిసిల్ల, జూలై 1 (విజన్ ఆంధ్ర): వేములవాడ పట్టణంలోని బద్ది పోచమ్మ వీధిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పెద్దమ్మ దుర్గమ్మ తల్లి బోనాల మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏనుగు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజాసేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు. అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు, ఉత్సవ నిర్వాహకులు ఏనుగు మనోహర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బాధారవేణి రాజయ్య, పండగ రాజు, లాల శ్రీకాంత్, మామిండ్ల రాములు, కే. హన్మాండ్లు, సత్తయ్య, గికూరి శ్రీనివాస్, కిసారి శ్రీనివాస్, రాంస్వామి, కనకయ్య, గుడిసె దేవరాజ్, మారం సతీష్, విజయ్‌తో పాటు ముదిరాజ్ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రెండవసారి మండలాధ్యక్షునిగా నియామకం

**- అధినాయకత్వం అప్పగించిన బాధ్యతలకు పూర్తి న్యాయం**

**- వికారాబాద్ మండలంలోనే కాంగ్రెస్ పట్టు పెంచిన సమర్థ నాయకుడు**

**- ఎవరైనా పని చెబితే పరిష్కారమయ్యే వరకు పట్టువదలని సమర్థుడు**

**- రెండవసారి పదవి బాధ్యతలు చేపట్టిన బిల్లపాటి రాజశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు**

**- బురాన్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు స్పీకర్ అభిమాని పటేల్ మనోహర్ గౌడ్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 01 ( విజన్ ఆంధ్ర ) : అధినాయకత్వం అప్పగించిన పనులకు పూర్తి న్యాయం చేయగల సమర్థ నాయకుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి అని బురాన్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు స్పీకర్ అభిమాని పటేల్ మనోహర్ గౌడ్ కొనియాడారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారాసింగ్ సూచన మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి మహేష్ కుమార్ గౌడ్ వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా బిల్లపాటి రాజశేఖర్ రెడ్డిని నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పటేల్ మనోహర్ గౌడ్ మాట్లాడుతూ అధినాయకత్వం ఏ పని అప్పగించిన ఆ పని పూర్తయ్యే వరకు పట్టువదలని విక్రమార్కునిలా పనిచేస్తాడని ప్రశంసించారు. వికారాబాద్ మండల పరిధిలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త త పాటు ప్రతిపక్షాల నాయకులతో కూడా సామరస్యంగా ఉంటాడని ఆయన స్పష్టం చేశారు. మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి అని తెలిపారు. అందరిలో తాను ఒకరిగా మసులుకుంటూ అందరి పనులను చక్కబెట్టే సమర్థుడని ఆయన స్పష్టం చేశారు. రెండవసారి వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా అధినాయకత్వం నియమించింది అంటే అతనిపై ఉన్న నమ్మకమే అని ఆయన అన్నారు. అధినాయకత్వం మాటను ఏనాడు కూడా వ్యతిరేకించకుండా సానుకూల దృక్పథంతో వ్యవహరించి నడుచుకునే వాడని ఆయన అన్నారు. రెండవసారి పదవి బాధ్యతలు చేపట్టిన బిల్లపాటి రాజశేఖర్ రెడ్డిని శాలువా కప్పి పూలమాల అంకృతము చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ పిలారం మల్లేశం, కామారెడ్డి గూడ సామల కరుణాకర్ రెడ్డి, నారాయణపూర్ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఉద్యోగ విరమణ సన్మానం..

సూర్యాపేట జూలై 01:(విజన్ ఆంధ్ర) : విధి నిర్వహణలో నిబద్ధత, నిజాయితీతో సేవలందించిన అధికారులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని ఏఐసీసీ



సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మన్నెం సదాశివారెడ్డి ఫంక్షన్ హాల్లో పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాడిపల్లి మనోహర్ ఉద్యోగ విరమణ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ, దడిపల్లి మనోహర్ తన ఉద్యోగ జీవితమంతా అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ శాఖ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. ఉద్యోగ విరమణ అనేది ఉద్యోగ బాధ్యతలకే పరిమితమని, సమాజ సేవకు మాత్రం అంతం కాదన్నారు. అనంతరం దడిపల్లి మనోహర్ ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చకిలం రాజేశ్వరరావు, షఫీ ఉల్లా, గట్టు శ్రీనివాస్, అరుణ్,పలువురు అధికారులు ,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పంట వైవిధ్యీకరణతో అధిక దిగుబడులే లక్ష్యం..

**- ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తం**

**- రైతులకు కేవీకే కీలక సూచనలు**



కొత్తగూడెం బ్యూరో, జూలై 02 (విజన్ ఆంధ్ర) : కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో బుధవారం కేవీకే ప్రాంగణంలో "మిషన్ ఫర్ ఆత్మనిర్భరత ఇన్ పల్సెస్ 2026-27" కార్యక్రమం కింద పప్పుధాన్యాల్లో క్లస్టర్ ఫ్రంట్ లైన్ డెమోన్స్ట్రేషన్స్ అమలులో భాగంగా కంది విత్తనాల పంపిణీతో పాటు రైతులకు అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని ఆరు మండలాలకు చెందిన 130 మంది రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ కొత్తగూడెం సభ్యుడు లాల్‌సింగ్ నాయక్ మాట్లాడుతూ, రైతులు కేవీకే అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నాణ్యమైన విత్తనాలు, శాస్త్రీయ సాగు పద్ధతులు, సాంకేతిక సలహాలను అనుసరించి జిల్లాలో కంది సాగును విస్తరించాలని పిలుపునిచ్చారు. కేవీకే సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డా. టి. భరత్ మాట్లాడుతూ, పంట వైవిధ్యీకరణ అవసరాన్ని వివరించారు. కంది సాగులో సమగ్ర పంట నిర్వహణ విధానాలను రైతులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం, పంటలపై ఏర్పడే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎ ఎమ్ సి డైరెక్టర్లు అమ్రు, అశోక్ బాబు, సర్పంచ్ వెంకన్నతో పాటు వ్యవసాయ శాస్త్రవేత్తలు, సిబ్బంది మరియు జిల్లాలోని ఆరు మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో మిషన్ ఫర్ ఆత్మనిర్భరత ఇన్ పల్సెస్ కింద ఎంపికైన రైతులకు కంది టి డి ఆర్ జి-59 విత్తనాలను పంపిణీ చేశారు. అలాగే గిరిజన ఉప ప్రణాళిక కింద అర్హులైన లబ్ధిదారులకు కోళ్ల పిల్లలను అందజేసి వారి జీవనోపాధి అభివృద్ధికి చేయూతనిచ్చారు.

## జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఐఎంఏ జనగామ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



జనగామ, జులై 1(విజన్ ఆంధ్ర): జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ వైద్యుల సంఘం (ఐఎంఏ) జనగామ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. సమాజ సేవా దృక్పథంతో, అవసరమైన రోగులకు రక్తం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఐఎంఏ జనగామ శాఖ అధ్యక్షుడు డాక్టర్ జె. బాలాజీ, కార్యదర్శి డాక్టర్ ఎ. శ్రీకాంత్ నాయకత్వంలో నిర్వహించిన ఈ శిబిరంలో సేకరించిన రక్తాన్ని జనగామ ప్రభుత్వ ఆసుపత్రి రక్తనిధికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ సీనియర్ వైద్యులు డాక్టర్ డి. లవకుమార్ రెడ్డి, డాక్టర్ సిహెచ్ రాజమౌళి, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, డాక్టర్ కరుణాకర్ రాజు డియర్. దివ్య పాల్గొని తమ మద్దతు తెలిపారు. రక్తదాన శిబిరంలో డాక్టర్ జె. బాలాజీ, డాక్టర్ ఎ. శ్రీకాంత్, డాక్టర్ రంజిత్, డాక్టర్ స్వప్న రాథోడ్, డాక్టర్ రాజిని, డాక్టర్ విష్ణుశ్రీ, డాక్టర్ దివ్య, డాక్టర్ గోపిచంద్, డాక్టర్ సృజన్‌తో పాటు పలువురు ఐఎంఏ సభ్య వైద్యులు రక్తదానం చేశారు. అదేవిధంగా ప్రముఖ సామాజిక సేవకులు కన్న పరశురాములు, కృష్ణజీవన్ బజాజ్ పాల్గొని కార్యక్రమాన్ని అభినందించారు. లయన్స్ క్లబ్ సూర్య సభ్యులు కూడా శిబిరంలో పాల్గొని సహకారం అందించారు. ఈ రక్తదాన శిబిరంలో 25 యూనిట్ల రక్తం సేకరించగా, వాటిని జనగామ ప్రభుత్వ ఆసుపత్రి రక్తనిధికి వితరణ చేశారు. ఈ సందర్భంగా ఐఎంఏ జనగామ శాఖ అధ్యక్షుడు డాక్టర్ జె. బాలాజీ మాట్లాడుతూ, వైద్య సేవలతో పాటు సామాజిక బాధ్యతను నిర్వర్తించడం ప్రతి వైద్యుని కర్తవ్యమని పేర్కొన్నారు. సమాజానికి అవసరమైన సందర్భాల్లో ఐఎంఏ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన వైద్యులు, స్వచ్ఛంద రక్తదాతలు, లయన్స్ క్లబ్ సభ్యులు మరియు ఇతర భాగస్వాము లందరికీ ఐఎంఏ జనగామ అధ్యక్షుడు డా. బాలాజీ కృతజ్ఞతలు తెలిపారు.

# వామపక్షాల పికెటింగ్‌తో దద్దరిల్లిన వరంగల్ కలెక్టరేట్

- ఏకశిలా పార్కు నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ
- పేదల ఇళ్ళ స్థలాల పట్టాలు సాధించే వరకు పోరాటం
- పికెటింగ్ లో వామపక్ష నాయకుల హెచ్చరిక



వరంగల్ జులై 01 ( విజన్ ఆంధ్ర ) : పేదల ఇళ్ళ స్థలాలకు పట్టాల సాధన కోసం వామపక్షాలు చేపట్టిన పికెటింగ్ తో వరంగల్ కలెక్టరేట్ దద్దరిల్లింది. వామపక్షాల రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు బుధవారం వరంగల్ కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ఎత్తున పికెటింగ్ నిర్వహించారు. తొలుత సిపిఐ, సిపిఎం, ఎంసిపిఐ(యూ), సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీల ఆధ్వర్యంలో హనుమకొండ ఏకశిలా పార్కు నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట బైటాయించిన వామపక్షాల నాయకులు, కార్యకర్తలు కలెక్టర్ బయటికి రావాలని, పేదలకు పట్టాలు ఇవ్వాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా, సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య, ఎం సిపిఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, న్యూడెమక్రసి జిల్లా నాయకులు గంగుల దయాకర్, లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ పేదల ఇళ్ళ స్థలాలకు పట్టాలు సాధించే వరకు విశ్రమించేది లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నిరుపేదలందరికీ ఇళ్ళ పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రభుత్వ భూములలో పేదలు భూ పోరాటాలను నిర్వహించి ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్నారని అన్నారు. ప్రభుత్వ భూములను భూ కబ్జాదారుల నుండి, రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి కాపాడుతున్నది వామపక్షాలేనని అన్నారు. ప్రభుత్వ అధికారులు భూ కబ్జాదారులకు వంతపాడుతూ పేదలపై ప్రతాపం చూపుతున్నారని అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పేదల కోసం నిలబడుతామని, భూ పోరాటాలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ నెల 6న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ పికెటింగ్ లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండు లక్ష్మణ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రి, నాయకులు బుస్సా రవీందర్, సంగి ఎలేందర్,గుండె బద్రి, కందిక చెన్నకేశవులు,ల్యాదెళ్ల శరత్,చింతకింది కుమారస్వామి, సిపిఎం జిల్లా నాయకులు సింగారపు బాబు, నలిగంటి రత్నమాల, ఆరూరి కుమార్, ఎంసిపిఐ(యూ) నాయకులు మాలోతు సాగర్, నర్రా ప్రతాప్,ముక్కెర రామస్వామి, కన్నం వెంకన్న, సంధ్య, వనపాక ఓదెలు, న్యూడెమక్రసి నాయకులు రాచర్ల బాలరాజు, సిపిఐ నాయకులు ఎండి.అక్బర్, ఓర్సు రాజు, తాళ్లపల్లి జాన్ పాల్, సాంబమూర్తి, యాకాంబ్రాచారి, సుధీర్, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని కలిసిన వరంగల్ క్లబ్ నూతన కమిటీ సభ్యులు



హనుమకొండ జిల్లా ప్రతినిధి జూలై 1 ( విజన్ ఆంధ్ర ) : ఇటీవల జరిగిన వరంగల్ క్లబ్ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కమిటీ సభ్యులు ఈరోజు ఉదయం బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వరంగల్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ పి. ప్రవీణ్, జాయింట్ సెక్రటరీ బి. కన్నా రెడ్డి, ట్రెజరర్ పి. సుధీర్ కుమార్, అలాగే ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు గట్టు రాజు, చంద్రప్రకాశ్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి, సునీల్ రెడ్డి, పల్లం రవి, శ్రీధర్ రెడ్డి, డాక్టర్ ప్రవీణ్ కుమార్, అజ్మీర రాజేష్, గోనె చెన్నారెడ్డి తదితరులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నూతన కమిటీ సభ్యులందరినీ శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. వరంగల్ క్లబ్ మరింత అభివృద్ధి చెందుతూ సామాజిక, క్రీడా, సాంస్కృతిక రంగాల్లో విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, క్లబ్ సభ్యులు, ప్రజాప్రతినిధులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# వి బి జి రాంజీ చట్టం అమలు చేయకూడదు

- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి.
- CITU,AIKS,AIAWU ఆధ్వర్యంలో నిరసన చేస్తున్న నాయకులు.



దుబ్బాక విజన్ ఆంధ్ర రిపోర్టర్ : సిద్ధిపేట జిల్లా దుబ్బాకలో ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న జ×ుఖ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అనంతరం జ×ుఖ జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లాడుతూ జులై 1 నుండి విబిజి రాం జి చట్టాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా పోరాడి వామపక్షాలు మద్దతుతో సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి వి బీ జి రామ్ జి చట్టంగా పేరు మార్చడాన్ని వ్యతిరేకించారు. 125 రోజులు పని దినాలనీ ప్రచారం చేస్తున్నారు. కానీ నిధులు కేటాయింపు బాధ్యతనుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకున్నదనీ గతంలో 90 శాతం నిధులు కేంద్రం ఇచ్చేది దానిలో 40% కోత పెట్టి కేంద్రం 60 శాతం నిధులు 40% నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని నిబంధనలు చేయడం ఉపాధి హామీని దెబ్బతీయడమే అన్నారు. వ్యవసాయ పనుల సీజన్ లో 60 రోజులు పని బంద్ చేయాలని కొత్త చట్టంలో చేర్చారని కనీస వేతనాలు గురించి కొత్త చట్టంలో ఎక్కడా పేర్కొనలేదనీ విమర్శించారు. ఉదయం సాయంత్రం పని ప్రదేశంలో ఫోటోలు అప్లోడ్ చేయడంలో అనేక సాంకేతిక సమస్యలు వస్తున్నాయని తెలిపారు. గతంలో గ్రామపంచాయతీ ఎంపిక చేసే అవకాశం ఉండేది దీనినీ తొలగించి కేంద్ర ప్రభుత్వమే ఎప్పుడు ఎవరికి ఎక్కడ పని పెట్టాలి అనేది నిర్ణయించారని వీటి వలన ఉపాధి మెట్లు అసిస్టెంట్లు కొత్త చట్టం అమలు అయితే కొనసాగే అవకాశం ఉండదనీ వారి ఉద్యోగాలు కూడా పోయే ప్రమాదం ఉందనీ అన్నారు. కూలీల పని హక్కును హరించే కొత్త చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. MNREGA పునరుద్ధరించి 200 రోజులు పని కల్పించి, రోజుకు 600 రూపాయల కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో AIKS రైతు సంఘం మండల కార్యదర్శి చెల్లాపురం శ్రీనివాస్, NPRD జిల్లా అధ్యక్షుడు వీణ.సాజిద్, CITU నాయకులు. బుల్లెట్ రాజు, మెరుగురాజు, స్వరూప, బాబాయి, పద్మ, సంతోషి, లత, పోశవ్వ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువలో ప్రజా పంపిణీ సేవలు..

- మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్
- బోడుప్పల్ లో నూతన రేషన్ షాపులను ప్రారంభించిన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ మేయర్,నాయకులు



బోడుప్పల్,జూలై 01(విజన్ ఆంధ్ర) : బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని అంబేద్కర్ నగర్ కాలనీ, బాలాజీ హిల్స్ కాలనీలలో నూతన రేషన్ షాపులను మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మాజీ కార్పోరేటర్లు,నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో నూతన రేషన్ షాపులను ప్రారంభించినట్లు తెలిపారు. అంబేద్కర్ నగర్, బాలాజీ హిల్స్ కాలనీల ప్రజలు ఇకపై దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ కాలనీల్లోనే రేషన్ బియ్యం, ఇతర నిత్యావసర సరుకులను సులభంగా పొందే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రతి అర్హ కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బీ-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు బొమ్మక్ కళ్యాణ్ కుమార్,రాసాల వెంకటేష్ యాదవ్,భూక్య సుమన్ నాయక్, నాయకులు దేవరకొండ వీరాచారి, హరినాథ్ రెడ్డి,పోగుల దిలీప్ రెడ్డి, బీజేపీ మేడ్చల్ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి జనిగె వెంకటేష్ యాదవ్, పొన్నం సాయి(బబ్లూ)గౌడ్,ఆసర్ల బీరప్ప,వెంకట్ గుప్తా, తాల్క శత్రజ్ఞ, జానీ యాదవ్, రాజీవ్ నగర్ కాలనీ అధ్యక్షుడు నరేష్, రాహుల్,అంబేద్కర్ నగర్ కాలనీ అధ్యక్షుడు ఊరటి మహేష్, ప్రధాన కార్యదర్శి రహీం,అర్జున్ రెడ్డి,యాకయ్య,తోటకూర జగదీశ్ యాదవ్,సురేష్, నిర్వాహకులు చంద్రశేఖర్,జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల కోసం భూ పోరాటాలను తీవ్రతరం చేస్తాం

- ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వెనక్కి తగ్గేది లేదు
- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు
- హనుమకొండ కలెక్టరేట్ ఎదుట వామపక్షాల పికెటింగ్
- అధికారులను అడ్డుకున్న శ్రేణులు, నాయకుల అరెస్టు



హనుమకొండ జిల్లా ప్రతినిధి జులై 01 ( విజన్ ఆంధ్ర ) : పేదల కోసం భూ పోరాటాలను తీవ్రతరం చేస్తామని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సిపిఐ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట వామపక్షాలు భారీ పికెటింగ్ నిర్వహించారు. ఉదయం 9 గంటలకే కలెక్టరేట్ కు చేరుకున్న వామపక్షాల నాయకులు, కార్యకర్తలు అధికారులను, సిబ్బందిని కలెక్టరేట్ లోనికి వెళ్లకుండా అడ్డుకున్నారు. ఉదయం నుంచే పికెటింగ్ నిర్వహించడం ప్రధాన రోడ్డు పైనే వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదల ఇళ్ళ స్థలాల సాధన కోసం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని అన్నారు. ఇళ్ళ స్థలాలకు పట్టాలు సాధించే వరకు ప్రభుత్వం, అధికారులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదని అన్నారు. ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ మాఫియా, కబ్జాదారుల నుండి కాపాడి, ఆ భూములను పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను పరిరక్షించేది రాష్ట్రంలో వామపక్షాలేనని అన్నారు. భూకబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా భూ పోరాటాలను నిర్వహిస్తున్నామని అన్నారు. అలాంటి భూములలో ప్రభుత్వం పేదలకు నివాస స్థలాలుగా కేటాయించి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలనే తాము డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం పేదలకు న్యాయం చేసే వరకు, వారి సమస్యలు పరిష్కారమయ్యే వరకు ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ మాఫియా, కబ్జాదారుల నుండి కాపాడి, ఆ భూములను పేదలకు పంపిణీ చేయాలని వారు కోరారు. పేదలను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని, నిరుపేదలపై దాడులకు పాల్పడుతున్నదని, పేదలపై ఆపాలని వారు తీవ్రంగా హెచ్చరించారు. అనంతరం పికెటింగ్ నిర్వహిస్తున్న వామపక్షాల నాయకులను సుబేదారి పోలీసులు అరెస్టు చేశారు. నాయకుల అరెస్టును అడ్డుకునేందుకు ప్రయత్నించగా వామపక్ష పార్టీల కార్యకర్తలకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట, ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావుతో సహా వామపక్షాల నాయకులను అరెస్టు చేసి సుబేదారి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, ఎంసిపిఐ జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, జి. ప్రభాకర్ రెడ్డి, ఎన్ రెడ్డి హంసారెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి,మద్దెల ఎల్లేష్,నాయకులు కర్రె లక్ష్మణ్, ఎన్. అశోక్ స్టాలిన్, ఏదునూరి వెంకట్రాజం, కొట్టెపాక రవి, వేల్పుల సారంగపాణి, బత్తిని సదానందం, జక్కు రాజు గౌడ్, ఏశబోయిన శ్రీనివాస్, ఎన్. రాజమౌళి, సిపిఎం జిల్లా నాయకులు రాగుల రమేష్, బొట్ల చక్రపాణి, వీరన్న, టి. ఉప్పలయ్య, మంద సంపత్,గుమ్మడి రాములు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన మెనూ తప్పనిసరిగా అమలు చేయాలి

- విద్యార్థుల హాజరు, అభ్యసన నైపుణ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ఆకస్మిక తనిఖీల్లో జిల్లా విద్యాధికారి డి. వాసంతి సూచనలు




కొత్తగూడెం బ్యూరో జూలై 02(విజన్ ఆంధ్ర) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు జిల్లా విద్యాధికారి డి. వాసంతి బుధవారం కొత్తగూడెం, చుంచుపల్లి మండలాల్లో పలు పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ పర్యటనలో ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్ పాల్గొన్నారు. మొదట కొత్తగూడెం రైటర్ బస్తీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి విద్యార్థుల హాజరును పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండడాన్ని గమనించి, ప్రత్యేక చర్యలు చేపట్టి ఎన్రోల్మెంట్ పెంచేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతున్న విషయాన్ని తల్లిదండ్రులకు వివరించి మరిన్ని విద్యార్థులను చేర్పించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి స్వయంగా తరగతి గదిలోకి వెళ్లి ఉపాధ్యాయురాలిగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. చిన్నారులకు సంయుక్త అక్షరాల బోధన చేసి వారి అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మమేకమై ప్రశ్నలు అడిగి వారి ప్రతిభను ప్రోత్సహించారు. అనంతరం కొత్తగూడెంలోని భవిత కేంద్రాన్ని సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులు చూపిన ప్రతిభ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఆమె, ఇలాంటి ప్రత్యేక కేంద్రాల ద్వారా వెనుకబడిన విద్యార్థుల్లో మరింత నేర్చుకునే సామర్థ్యాన్ని పెంపొందించాలని సూచించారు. తదుపరి చుంచుపల్లి భవిత కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా విద్యాధికారి అక్కడ విద్యార్థుల హాజరు ఆశించిన స్థాయిలో లేకపోవడాన్ని గమనించారు. కేంద్రంలో నమోదు అయిన ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులకు అందజేసిన టీచింగ్ అండ్ లెర్నింగ్ మెటీరియల్ సామగ్రిని తప్పనిసరిగా వినియోగించి బోధనను మరింత ప్రభావవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం బాబు క్యాంపు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి తరగతి గదులను పరిశీలించి ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న బోధనను గమనించారు. బోధనా పద్ధతులపై పలు సూచనలు చేస్తూ విద్యార్థుల అభ్యసన ఫలితాలను మరింత మెరుగుపరిచేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. తర్వాత బాబు క్యాంపు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, వంటశాల పరిశుభ్రత, మెనూ అమలు తీరును పరిశీలించి, ప్రభుత్వం నిర్దేశించిన మధ్యాహ్న భోజన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు పోషకాహారం అందించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ, వారానికి మూడు గుడ్లు తప్పనిసరిగా అందించాలని, మెనూలో పేర్కొన్న అన్ని ఆహార పదార్థాలను నిర్ణీత రోజుల్లోనే అందించాలన్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యతకు ఎలాంటి రాజీ పడొద్దని, పరిశుభ్రత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. విద్యార్థుల హాజరు పెంపు, నాణ్యమైన బోధన, అభ్యసన సామర్థ్యాల మెరుగుదల, పోషకాహారం అందజేత వంటి అంశాలపై ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా విద్యాధికారి డి. వాసంతి ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా విద్యా ప్రమాణాలతో పాటు ఆరోగ్యపరమైన అంశాలకూ సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

# పే అప్‌గ్రేడేషన్ అమలయ్యే వరకు పోరాటం ఆగదు..!

- మూడో రోజుకు చేరిన సింగరేణి అధికారుల ఉద్యమం మరింత ఉధృతం
- న్యాయమైన డిమాండ్ల సాధనే లక్ష్యంగా ఐక్యంగా ముందుకు సాగుతున్న అధికారులు




కొత్తగూడెం బ్యూరో, జూలై 02 (విజన్ ఆంధ్ర) : సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కార్పొరేట్ ఏరియా అధికారుల సంఘం చేపట్టిన నిరసన కార్యక్రమం రోజురోజుకూ మరింత బలోపేతమవుతోంది. పే అప్‌గ్రేడేషన్‌ను తక్షణమే అమలు చేయాలని, గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఆందోళన బుధవారం మూడో రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన హక్కులు సాధించే వరకు ఉద్యమం విరమించేది లేదని కార్పొరేట్ ఏరియా అధికారుల సంఘం స్పష్టం చేసింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, అధికారులు ఎన్నో ఏళ్లుగా సంస్థ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నప్పటికీ, వారికి రావాల్సిన పే అప్‌గ్రేడేషన్, పీఆర్‌పీ వంటి ప్రయోజనాలు ఆలస్యమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం ఈ అంశాలపై సానుకూలంగా స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. మూడో రోజు ఆందోళనకు అధికారుల నుంచి మరింత విశేష స్పందన లభించింది. గత రెండు రోజులుగా పలువురు ఉన్నతాధికారులు ఉద్యమానికి సంఘీభావం ప్రకటించగా, కొందరు స్వచ్ఛందంగా నిరసన కార్యక్రమంలో పాల్గొని ఉద్యమానికి పూర్తి మద్దతు ప్రకటించారు. దీంతో అధికారుల్లో మరింత ఉత్సాహం, ఆత్మవిశ్వాసం పెరిగిందని సంఘం నాయకులు తెలిపారు. ఈ ఐక్యతే తమ ఉద్యమ విజయానికి బలమని పేర్కొన్నారు. ఉద్యమాన్ని పూర్తిగా శాంతియుతంగా, క్రమశిక్షణతో కొనసాగిస్తూ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు వెనక్కి తగ్గబోమని అధికారులు స్పష్టం చేశారు. యాజమాన్యం వెంటనే చర్చలు ప్రారంభించి పే అప్‌గ్రేడేషన్ అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న రెండు సంవత్సరాల పీఆర్‌పీని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ ఏరియాలోని అధికారులందరూ ఇదే ఐక్యతను కొనసాగిస్తూ ఉద్యమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని సీఎంఓఏఐ కార్పొరేట్ ఏరియా శాఖ పిలుపునిచ్చింది. మూడో రోజు (01-07-2026) నిరాహార దీక్షలో పి. విజయ ప్రసాద్ డిప్యూటీ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఈ & ఎం), సోలార్ ఎనర్జీ విభాగం కె. సునీల్ కుమార్ డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్, వెల్ఫేర్ విభాగం,బి. విజయ్ చందర్ సర్వే ఆఫీసర్, ప్రాజెక్ట్ ప్లానింగ్ , . భువనేశ్వరి జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ కోట శ్రీనివాసరావు జూనియర్ ఇంజనీర్ (ఈ & ఎం), 132 సబ్‌స్టేషన్, సీఎడబ్ల్యూఎస్, పి. భావన జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్, ఐ & పీఎం అర్షద్ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పాల్గొన్నారు. అలాగే పలువురు జనరల్ మేనేజర్లు, వివిధ విభాగాల అధికారులు దీక్షా శిబిరాన్ని సందర్శించి ఉద్యమానికి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. అధికారుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు పూర్తి మద్దతుగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

# వైద్య సేవలకు వందనం...

## డాక్టర్స్ డే సందర్భంగా పలు పీహెచ్‌సీల్లో వైద్యులకు లయన్స్ క్లబ్ ఘన సన్మానం






కొత్తగూడెం బ్యూరో, జూలై 02 (విజన్ ఆంధ్ర) : ప్రజారోగ్య పరిరక్షణలో పగలురాత్రి తేడా లేకుండా సేవలందిస్తూ సమాజానికి అండగా నిలుస్తున్న వైద్యుల సేవలను గుర్తిస్తూ జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మిల్లినియం ఆధ్వర్యంలో పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులను ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి, జ్ఞాపికలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. డాక్టర్స్ డే వేడుకలలో భాగంగా ముందుగా చంద్రుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన క్లబ్ సభ్యులు అక్కడ విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రామును ఘనంగా సన్మానించారు. అనంతరం పెనుగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హరీష్, సులానగర్ పీహెచ్‌సీలో డాక్టర్ వెంకటేష్, రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ స్వప్నలను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ నాయకులు మాట్లాడుతూ, వైద్య వృత్తి కేవలం ఉద్యోగం కాదని, అది మానవ సేవకు ప్రతీక అని అన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు నిరంతరం అంకితభావంతో పనిచేస్తూ సమాజానికి ఎనలేని సేవ చేస్తున్నారని కొనియాడారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలందించిన వైద్యుల సేవలు ఎన్నటికీ మరువలేనివని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాంటి వైద్యులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వైద్యుల పట్ల సమాజంలో మరింత గౌరవ భావన పెరగాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది డాక్టర్స్ డే సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సన్మానం పొందిన వైద్యులు లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు మరింత బాధ్యతతో సేవలందిస్తామని తెలిపారు. వైద్యులకు అందించిన ఈ గౌరవం తమ సేవలకు మరింత ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మిల్లినియం అధ్యక్షుడు లయన్ దోతి బాబురావు, కార్యదర్శి లయన్ పగడాల నాగేష్, ట్రెజరర్ లయన్ బిట్టు గోవర్ధన్, లయన్ మండల రాజేశ్వరరావు, లయన్ రాయల శాంతయ్య, లయన్ జేబీ మోహన్, డీసీ లయన్ డబ్బేటా రాజయ్య, మాజీ అధ్యక్షుడు లయన్ బొక్క శ్రీనివాస్ తో పాటు ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బంది, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న రైటర్ బజార్ కి ఘన సన్మానం..



సూర్యాపేట జూలై 01:(విజన్ ఆంధ్ర) : సూర్యాపేట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించి బుధవారం బదిలీపై చివ్వేంల పోలీస్ స్టేషన్ కు వెళ్తున్న రైటర్ బజార్ కి తోటి సిబ్బంది ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. సహోద్యోగులు మాట్లాడుతూ, బదిలీపై వెళ్తున్న సిబ్బంది తమ సేవాకాలంలో క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసి స్టేషన్‌కు మంచి పేరు తీసుకొచ్చారని కొనియాడారు. వారు కొత్త విధి స్థానంలో కూడా ఇదే సేవా తత్వంతో ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.బదిలీపై వెళ్తున్న బజార్ తమతో కలిసి పనిచేసిన అధికారులకు, సహచర సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ స్టేషన్‌లో పనిచేసిన రోజులు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ లు,రైటర్ లు వీరయ్య, శ్రీను,ఐడి పార్టీ శ్రీరాములు,మహిళ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

**- ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్**



రాజన్న సిరిసిల్ల, జూలై 1 (విజన్ ఆంధ్ర బ్యూరో): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి, ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ లబ్ధిదారులకు సూచించారు. బుధవారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 33వ వార్డులో లబ్ధిదారులు నాగుల లక్ష్మి, నాగుల మనోహర్ నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడి పనుల స్థితిగతులను తెలుసుకున్నారు. అనంతరం హౌసింగ్ శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పథకం ద్వారా అందుతున్న ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. అవసరమైన కూలీలు, నిర్మాణ సామగ్రిని ముందుగానే సమకూర్చుకుని పనులను వేగవంతం చేయాలని సూచించారు. హౌసింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో నిర్మాణాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు, డీఈ సాజిద్, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## శివరాజ్ యాదవ్ ను సత్కరించిన భాజపా జిల్లా నాయకులు



జనగామ, జూలై01(విజన్ ఆంధ్ర): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన జనగామ పట్టణానికి చెందిన శివరాజ్ యాదవ్ ని జనగామ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ కార్యవర్గంలో బీసీలకు ప్రముఖ స్థానం కల్పిస్తూ జనగామ ప్రాంతం నుండి గత 30 సంవత్సరాలుగా పార్టీకి బూతు స్థాయి నుండి జిల్లా ప్రధాన కార్యదర్శి వరకు వివిధ బాధ్యతలో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషికి గాను వారి సేవలను గుర్తించి పార్టీ పట్ల శివరాజ్ యాదవ్ చూపుతున్న అంకితభావం, కృషిని గుర్తించి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ సామాన్య కార్యకర్త నుండి ఈ స్థాయి వరకు అవకాశం కల్పించడం రాష్ట్ర పార్టీకి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరుట్ల దశమంత రెడ్డి, కె వి ఎల్ ఎన్ రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, కొంతం శ్రీనివాస్ మరియు భాజాపా ప్రతి ఒక్కరి కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ సీనియర్ నాయకులు కొంతం శ్రీనివాస్, జిల్లా నాయకులు వారణాసి పవన్ శర్మ, పట్టణ అధ్యక్షులు బొమ్మకంటి అనిల్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శులు తోకల హరీష్, పెద్దోజు జగదీష్, సంపత్, బింగి రమేష్ ,గోధుమల అశోక్, మరపాక అనిల్, దుసరి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంది

**- జిల్లా కలెక్టర్ కె.హరిత**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 1, విజన్ ఆంధ్ర : విద్యార్థులను సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లాలోని కెరమెరి మండలం అగర్వాడ గ్రామంలో గ్రామ సర్పంచ్ రోజా సోనాజీ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులను సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని అన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు అల్పాహారం, పోషకాలతో కూడిన రుచికరమైన మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను ఉచితంగా అందిస్తుందని తెలిపారు. ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి అయిన తర్వాత పై చదువులకు గురుకుల పాఠశాలలకు పంపించాలని, ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని తెలిపారు. ప్రతిరోజు విద్యార్థులు పాఠశాలకు హాజరై 100 శాతం హాజరు నమోదు చేసేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. గ్రామ సర్పంచ్ విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి గ్రామానికి వెళ్లే రహదారి, గ్రామంలోని అంతర్గత రహదారులు, మురుగు కాలువల వ్యవస్థ నిర్మాణానికి, గ్రామంలో రేషన్ షాప్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆడే ప్రకాష్, సర్పంచ్ రోజా సోనాజీ, ఉపాధ్యాయులు, పంచాయితీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి డాక్టర్లు చెప్పే సూచనలు సలహాలు పాటించాలి

**- డాక్టర్ మధుసూదన్ రెడ్డి**



నారాయణపేట, జూలై 1 ( విజన్ ఆంధ్ర) : నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో జాతీయ వైద్య దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి హాజరై విద్యార్థులకు ప్రతినిత్యం తీసుకునే జాగ్రత్తల గురించి వివరించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఆరోగ్య సూత్రాలను పాటించి వైద్యులు మందుల అవసరం లేకుండా జీవించవచ్చని అన్నారు. విద్యార్థులకు అమూల్యమైన ఆరోగ్య సూత్రా లు అలాగే సలహాలు సూచనలు చేశారు. ప్రతిరోజు భోజనంతో పాటు నీటిని కూడా సక్రమంగా తీసుకుంటే కచ్చితంగా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ను పాఠశాల ఉపాధ్యాయ బృందం వారిని సన్మానించి మిఠాయి తినిపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రావు, విజయ, భాను ప్రకాష్, మంగళ,లక్ష్మణ్,నిర్మల, శ్రీదేవి, ప్రతాప్,నర్సింహ నర్సింలు రఘురామేశ్వర్ సంగీత తదితరులు పాల్గొన్నారు.

# వర్షం కోసం తపిస్తున్న అన్నదాత..

# కార్తెలు దాటినా కరువు మబ్బులే..

### రోహిణి నుంచి ఆరుద్ర దాకా నిరాశే..

### మొలకెత్తని విత్తనాలు, మూగబోయిన పొలాలు





ఉమ్మడి పాలమూరు జిల్లా,ప్రతినిధి: 01 (విజన్ ఆంధ్ర) "ఆరుద్ర వస్తే ఆరుబయలు పచ్చబడుతుంది" అనేది రైతు నమ్మకం. కానీ ఈ ఏడాది ఆ నమ్మకం సన్నగిల్లుతోంది. లిఎండాకాలం ముగిసి రోహిణి, మృగశిర, ఆరుద్ర కార్తెలు పూర్తయినాలి జిల్లా వ్యాప్తంగా ఆశించిన వర్షం కురవకపోవడంతో రైతాంగం గుండెలు పిండేస్తోంది.కొన్ని చోట్ల సరైన వర్షాలు లేక రైతులు స్పింకర్లతో పత్తి, మక్క జొన్న పంటలను కాపాడుకుంటూ వస్తున్న పరిస్థితి నెలకొంది. పొలాల్లో బోర్లు లేని రైతులు వాన కోసం ఎదురు చూడటం అలవాటుగా మారింది.కొన్ని పొలాల్లో తేమ శాతం లేక విత్తనాలు మొలకలు కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..



చినుకు లేక సన్నగిల్లుతున్న పత్తి మొలక...



వర్షాల కోసం రైతుల ఎదురుచూపు జూలై నెల కావస్తున్న కరుణించను వర్షం..

**1. కార్తెలు గడిచాయి.. కరువు మిగిలింది**

వ్యవసాయ పనులకు మార్గదర్శకంగా ఉండే తెలుగు కార్తెలు ఒక్కొక్కటిగా దాటిపోయాయి.

- రోహిణి కార్తి: నేలను దున్ని విత్తనం వేయడానికి అనువైన సమయం.
- మృగశిర కార్తి: విత్తనం మొలకెత్తి పైరు పచ్చబడే సమయం.
- ఆరుద్ర కార్తి: వర్షం పడి పంటకు ప్రాణం పోసే కీలక దశ.

కానీ ఈ మూడు కార్తెల్లోనూ ఆశించిన స్థాయిలో వర్షం పడలేదు. చినుకులు పడ్డా పొలం తడవడానికి సరిపోలేదు. ఫలితంగా ఎకరాల కొద్దీ పొలాల్లో నాటిన విత్తనాలు మొలకెత్తకుండానే నేలలోనే మాడిపోయాయి. మొలకెత్తిన చోట కూడా తేమ లేక ఎండుతున్నాయి.

**2. లక్షలు పోసిడ లెక్కలేని ఆందోళన**

"ఈసారి వర్షాలు బాగా కురుస్తాయి" అనే వాతావరణ అంచనాలను నమ్మి రైతులు ముందుగానే సిద్ధమయ్యారు.

వేసిన పంటలు: పత్తి, కంది, మొక్కజొన్న, సజ్జలు.

పెట్టిన పెట్టుబడి: విత్తనాలు, యూరియా, డీఏపీ బస్తాలు, కూలీలు, ట్రాక్టర్ అద్దెలు. సగటున ఎకరాకు 8 వేల నుంచి 12 వేల రూపాయల వరకు ఖర్చు చేశారు.

ఇప్పుడు పైరు లేకపోవడంతో లిఆ పెట్టుబడి మొత్తం బూడిదలో పోసిన పన్నీరులాలి మారిందని రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. "అప్పు చేసి మరీ విత్తనం కొన్నాం. ఇప్పుడు చేతిలో పంట కూడా లేదు" అనేది చాలా మంది రైతుల మాట.

**3. పుషాల్లా కార్తీలు వస్తున్నా.. ఆశలు ఆవిరవుతున్నాయి**

వ్యవసాయంలో మరో కీలక ఘట్టం రాబోతోంది. లిసోమవారం నుంచి చిన్న పుషాల్లా కార్తీ ప్రారంభం కానుంది. 15 రోజుల తర్వాత పెద్ద పుషాల్లా కార్తీ మొదలవుతుంది.

సాధారణంగా ఈ రెండు కార్తెల్లో కురిసే వర్షాలు పంటలకు అమృతంలా పనిచేస్తాయి. కానీ ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే పుషాల్లా వచ్చినా పంటలు పండే అవకాశం కనిపించడం లేదనిలి అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. "కార్తీ పేరు చెప్పడానికి తప్ప, పొలంలో నీరు లేదు" అంటున్నారు.

**4. ప్రభుత్వం స్పందించాలి: రైతుల డిమాండ్**

వరుసగా వర్షాలు ఆలస్యమవడంతో రైతులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు.

రైతులు కోరుతున్నవి:

1. తక్షణ సహాయంలి: నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ప్రకటించాలి.
2. ప్రత్యామ్నాయం: తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ విత్తనాలను అందుబాటులోకి తేవాలి.
3. రుణాలు: వడ్డీ లేని రుణాలు లేదా రుణ మాఫీపై స్పష్టత ఇవ్వాలి.

ఆకాశం వైపు చూస్తూ, పొలంలో పగుళ్లు బారిన నేలను చూసుకుంటూ రైతు ఈసారి కూడా ప్రకృతి కరుణ కోసం ఎదురుచూస్తున్నాడు. లివర్షం లేనిదే రైతుకు బతుకు లేదులి అనే మాట ఈ ఏడాది మరోసారి నిజమవుతోంది. ప్రభుత్వాలు, అధికారులు ఇప్పటికైనా క్షేత్రస్థాయికి వెళ్లి రైతు కష్టాన్ని చూసి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట ప్రణాళిక..

**- సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ..**



సూర్యాపేట జూలై 01:(విజన్ ఆంధ్ర) : సూర్యాపేట జిల్లా కేంద్రంలో అనునిత్యం పెరుగుతున్న ప్రజల, వాహనాల రద్దీదృష్ట పోలీస్ శాఖ అత్యంత ప్రణాళికతో జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ చౌరస్తా, ఖమ్మం ఎక్స్ రోడ్ చౌరస్తాల వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ను ప్రారంభించారు. బుధవారం జిల్లా ఎస్పీ నరసింహ ట్రాఫిక్ సిగ్నల్స్ ల పనితీరు, పోలీస్ సిబ్బంది పనితీరును సంబంధిత అధికారులు సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఆర్టీసీ డివిజనల్ మేనేజర్, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం లతో కలిసి పరిశీలించారు. జిల్లా కేంద్రంలో వాహనాల రద్దీని పునరుద్ధరించి సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించడంలో భాగంగా ఆధునిక పద్ధతుల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ప్రారంభించామని తెలిపారు, ప్రజలు వాహనదారులు మరింత అవగాహన కలిగి ఉండి సిగ్నల్స్ ను అనుసరించాలని కోరారు. వాహనదారులు పాదాచారుల ప్రయాణానికి అనుకూల వాతావరణం కల్పించడంలో భాగంగా రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని సర్దుబాటు చేయడానికి ఆపరేషన్ రోప్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. నియమ నిబంధనలు పాటిస్తూ ప్రణాళిక మేరకు సిగ్నల్స్ ఏర్పాటు చేశామని వాహనదారులు, ప్రజలు మరింత అవగాహన కలిగి ఉండి సిగ్నల్స్ ను అనుసరిస్తూ ప్రయాణం చేయాలని ఇతర వాహనాలకు ఇబ్బందులు కలగకుండా ప్రయాణించాలని సూచించారు. స్థానిక వ్యాపారులు రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించవద్దని కోరారు.ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను వాహనదారులు వినియోగించుకుంటున్నారని అన్నారు. పోలీసు సిబ్బంది సామర్థ్యంతో పనిచేస్తూ పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా ఎప్పటికప్పుడు పునరుద్ధరిస్తున్నారని అన్నారు. వాహనదారులు ప్రయాణ సమయంలో ముందు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. ట్రాన్స్పోర్ట్ వాహనాలైన ఆటోలు ఇతర పెద్ద వాహనాలు సిగ్నల్స్ వద్ద అప్రమత్తంగా నడుచుకోవాలని కోరారు.ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని జరిమానాలు చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు.

## స్వయం సహాయక సంఘాల రుణాల రికవరీలో పురోగతి సాధించాలి

**- జిల్లా కలెక్టర్ కె.హరిత**



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 1, విజన్ ఆంధ్ర : జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు అందించిన రుణాలను తిరిగి వసూలు చేయడంలో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు తో కలిసి సెర్ప్ ఏ పి ఎం లు, డిపిఎం లతో బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి రుణాల రికవరీ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు స్త్రీ నిధి పథకం కింద 18 కోట్ల రూపాయలు రుణం అందించడం జరిగిందని, ఈ రుణాలను నిబంధనల ప్రకారం తిరిగి వసూలు చేయాలని తెలిపారు. బకాయి ఉన్న గ్రూపులను గుర్తించి వారితో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో 443 గ్రామ సమాఖ్య సంఘాలు ఉన్నాయని, సుమారు 10 వేల 392 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయని తెలిపారు. దీర్ఘకాలంగా బకాయిలు చెల్లించని సంఘాల నుండి రికవరీ చేపట్టాలని, బకాయిలను ఒకేసారి కాకుండా నెలవారీగా వసూలు చేయాలని తెలిపారు. అర్హత కలిగిన స్వయం సహాయక సంఘాలకు రుణ సదుపాయం కల్పించాలని సూచించారు. ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా విత్తనాలు, ఎరువులకు రుణాల డబ్బులు ఉపయోగపడతాయని, నెల వారి వసూలు కొరకు ఎపిఎం లకు లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా చింతలమానేపల్లి మండలం కర్జవల్లి గ్రామానికి చెందిన గ్రామ సమాఖ్య భవన నిర్మాణానికి స్థలాన్ని దానంగా ఇచ్చిన బింకరి పోచక్క నారాయణను శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి సాంబశివరావు, మెప్మా పి డి మోతిరామ్, డి పి ఎం లు, ఎ పి ఎం లు పాల్గొన్నారు.

## చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

**- 32 లక్షల విలువ చేసే 32 తులాల బంగారు ఆభరణాలు రికవరీ**



ఖమ్మం జిల్లా బ్యూరో, జులై 1(విజన్ ఆంధ్ర): గత కొన్ని నెలలుగా రాత్రి పూట తాళం వేసిన ఇళ్ళను లక్ష్యంగా చేసుకొని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. మంగళవారం సాయంత్రం నగరంలోని కిన్నెర హోటల్ ఎదురుగా వున్న పెట్రోల్ బంక్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న ఖమ్మం టూ టౌన్, సిసిఎస్ పోలీసులకు అనుమానస్పదంగా కనిపించిన ఆత్కూరు గ్రామం, మధిర మండలం, ఖమ్మం జిల్లా సెట్రింగ్ వర్కర్ అయిన నిందితుడు కంబంపాటి ఏసోబు , కందుల సురేష్ రెడ్డి, 45సం ను అదుపులోకి తీసుకొని విచారించగా గత కొంతకాలంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్టాల్లో తాళాలు వేసి ఉన్న ఇళ్ళల్లో దొంగతనాలు చేసి, పలుసార్లు జైలు శిక్షలు అనుభవించాడని ,ఇతనిపై గతంలో 22 దొంగతనాల కేసులలో నిందితుడు గా ఉన్నట్లు తెలిపారు.నిందితుడు నుండి 32 లక్షల విలువ చేసే 32 తులాల బంగారు ఆభరణాలు, 40 వేల రూపాయల విలువ చేసే వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకునట్లు తెలిపారు. గత సంవత్సరం నుండి వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలో చేసిన దొంగతనాల వివరాల ప్రకారం...1) ఖమ్మం 2వ టౌన్-4 2)ఖానాపురం హవేలీ -3 3) వేంసూరు-1,4) బంజర -1, 5)చిల్లకల్లు -1, 6)తిరువూరు -1 ల్లో దొంగతనాలు చేసాడని ఏసీపీ తెలిపారు. సమావేశంలో ఇన్స్పెక్టర్లు, కరుణాకర్, బాలకృష్ణ, భానుప్రకాష్, ఎస్సై రమేష్ పాల్గొన్నారు.

## సమాజ ఆరోగ్య ప్రధాతలు వైద్యులు



నారాయణపేట, జూలై 1 (విజన్ ఆంధ్ర) : సమాజ ఆరోగ్య ప్రధాతలు వైద్యులని అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ నిస్తారని అవిశ్రాంత కృషి త్యాగం అంకితభావంతో నిరంతర వైద్య సేవాలు అందించే ప్రాణారక్షకులు వైద్యలని డిసిసి డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ గీత విశ్వనాథ్ అన్నారు బుధవారం గీత మల్టి స్పెషాలిటి హాస్పిటల్ లొ మెడికల్ రిప్రజెంట్స్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కేక్ ను కట్ చేసి అనంతరం మిఠాయిలను పంపిణి చేసి వైద్యులను సత్కరించారు ఈ కార్యక్రమంలొ డాక్టర్ మల్లేష్ థౌసిప్ మెడికల్ రిప్ర జెంట్స్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బోడుప్పల్ వాసి చికిత్సకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.2.50 లక్షల ఎల్ఓసి

**- స్వప్న కుమారికి అందజేసిన డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్**



బోడుప్పల్, జూలై 1 (విజన్ ఆంధ్ర):మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బొల్లిగూడ వెస్ట్ బాలాజీ నగర్‌కు చెందిన ఎన్. రెడ్డి స్వప్న కుమారి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ. 2.50 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ మంజూరైంది. అనారోగ్యంతో నిమ్స్ హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆమె భర్త రాకేష్ రెడ్డి వైద్య ఖర్చుల నిమిత్తం ఈ ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించింది. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి జారీ చేసిన ఎల్ఓసి పత్రాన్ని మేడ్చల్ డీసీసీ అధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పడతం లోకేష్ సమక్షంలో ఎన్. రెడ్డి స్వప్న కుమారికి అందజేశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్స భారంగా మారకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్య సహాయం అందించిన ముఖ్యమంత్రికి,ఇంచార్జ్ మంత్రి,వజ్రేష్ యాదవ్, ప్రజాప్రతినిధులు, నాయకులకు స్వప్న కుమారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.